


891.21
కాళి.. ఋతు
4036

తెలుగుసేత:
'ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న'
జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ ఎం.ఎ.

ప్రకాశకులు : ఆర్.సి. శాస్త్రి
5-54/1, స్టోనీకార్టర్, 8/22, హబ్సిగూడ, హైదరాబాద్-7.



గ్రంథ అనువాదకర్త : 'ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న'

**జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ ఎం.ఏ.**

శ్రీ కాళిదాసవిరచితమ్

# ఋతుసంహారమ్


తెలుగుసేత :

"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"

**గోళ్లమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్యశర్మ,** ఎం.ఏ.

వైస్ ప్రిన్సిపాల్, రీడరు, సంస్కృతశాఖాధ్యక్షుడు (రిటైర్డ్)

మిసెస్. ఏ వి యన్. కళాశాల

డోర్ నెం.31 8 62, రవిభవనం, బంగారమ్మమెట్ట,

విశాఖపట్టణము 530 004.



ప్రకాశకులు :

**ఆర్.సి. శాస్త్రి**

5-54/1, స్టోనీకార్టర్, 8/22, హబ్సిగూడా,

హైదరాబాద్ - 500 027.

శ్రీ కాళిదాసవిరచితమ్

# ఋతుసంహారమ్

ఆంధ్రానువాదము

**జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ**, ఎం ఏ

ఫోను నం. 2748809 (రెసి)

ప్రతులు : 500

ముద్రణ : 10 మే, 2003

ముఖచిత్రం ప్రశాంతి ఫిల్కానా

891.21

Acc. No. 6783

A C. No. 4036

C-2785

© సర్వహక్కులు ప్రకాశకులవి

ప్రతులకు :

1) ప్రకాశకులు
   ఫోన్ (ఇ) 040 27170256, (ఆ) 27151947, 27172301

2) శ్రీ గోపాల్ పబ్లికేషన్సు
   3-3 860, ఆర్యసమాజ్ ఎదురుసందులో
   కాచిగూడ, హైదరాబాదు-27.
   ఫోన్ : 24658101

అక్షరకూర్పు, టైటిల్ డిజైన్ & ముద్రణ

**అపర్ణా గ్రాఫిక్స్**

కాచిగూడ, హైదరాబాద్-27.

ఫోన్ : 040 55631389



శ్లో॥ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే।

జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥



శ్రీ ఆర్. చంద్రశేఖర శాస్త్రి, శ్రీమతి ఆర్. కమలాదేవి

# విషయసూచిక

| | | | పుట |
|---|---|---|---|
| 1. | ఆకాంక్ష | ... | i |
| 2. | ముందుమాట | ... | iii |
| 3. | మంగళాశాసనము | ... | xii |
| 4. | ఋతుసంహారము (కావ్యము + అనువాదుమ) | ... | 1-54 |
| 5. | అకారాదిశ్లోకానుక్రమణిక | ... | 55-58 |

o0o-

**ఆర్.సి. శాస్త్రి**
ఛైర్మన్, స్టోనీ కార్టర్
డైరెక్టర్, డివైన్ ఇండియా లిమిటెడ్

8/22, హబ్సిగూడా,
హైదరాబాద్ 500 007

# ఆకాంక్ష

సృష్టికార్యక్రమంలోనే పరివర్తనశీలం ఇమిడియున్నది. సమాజాలు కూడా పరివర్తన చెందుతూనే ఉంటాయి. ఏదో ఒక చైతన్యశక్తి మనుష్యులను, వారు ఏర్పరచుకున్న సమాజాలను మార్పులకు గురిచేస్తుంది. మార్పు అనివార్యం అయితే సనాతనమైన, మానవజీవితాన్ని ఉత్తేజపరిచే స్ఫూర్తి నివ్వగలిగిన శక్తులు ఈ మార్పులవల్ల నశించిపోయే పరిస్థితి ఏర్పడితే మాత్రం అది బాధాకరం అవుతుంది కాని నేడు మన భారతీయత, మన సాంప్రదాయం, జాతిమనుగడ కూడా దెబ్బతినే పరిస్థితిలో మనమున్నాం. మన ముందుతరం మన కందించిన అమూల్యసంపదలను సత్యం, ధర్మం, కర్మఫలత్యాగం అనే సద్గుణాలనే కాక కాళిదాసు, భాసుడు, బాణుడు, హర్షుడు మరెందరో మహానుభావులు, కవులు మనం అభివృద్ధి చెందాలనే తపనతో మనకోసం వదలివెళ్లిన అమూల్య సదుపదేశరత్నాలను మనము పోగొట్టుకుంటున్నాము. దేశ సంస్కృతిని చాటిచెప్పుతూ మన సంస్కృతికే అలంకారమైన గుళ్లు, గోపురాలు, కట్టడాలు నేడు విచ్ఛిన్నమై కనిపిస్తున్నాయి అవికూడా ఇకముందు మిగిలి ఉంటాయన్న నమ్మకం ఏది నేటి కుహనాప్రపంచంలో? ఆశ్చర్యమేమంటే మనం మంచి చేయలేకపోయినా, మరిఒకరు చేసినా, లేక చేయుటకు ప్రయత్నించినా అటువంటి వారికి స్ఫూర్తినివ్వటం కూడా అతికష్టం అవుతున్నది. నేటి కాలంలో ఒక్క ధనసంపాదన విషయం మినహాయించి మరేదీ నచ్చటం లేదు నేటి సామాజికులకు.

ఇటువంటి వాతావరనంలో, చిన్ననాటి నుండి సంస్కృతభాషమీద, ఆ భాషలో ఉన్న గ్రంథాలు, కావ్యాలమీద ప్రత్యేకాభిమానమున్న నాకు, ఏదో ఒకరోజు మహాకవి కాళిదాసు రచించిన నాటకాలను, కావ్యాలను తెలుగు లిపిలో, సరళమైన తెలుగు అనువాదంతో వెలుగులోకి తేవాలని ఆకాంక్ష కలిగింది.

"పునరపి జననం, పునరపి మరణం ." అని ఆదశంకరులు చెప్పిన యదార్ధం తెలుసుకుని కూడా చాలామంది తమకు మాత్రం అది అన్వయించదని

అనుకుంటున్నట్లుగ ప్రవర్తిస్తారు. కొద్ది జన్మకాలంలో ఏదో ఒకటి మంచి కార్యాన్ని చేద్దామన్న సంకల్పం ప్రదర్శించగ బోగా, ఇతరుల ప్రయత్నానికి ఒక చేయి ఇవ్వటం కూడా నిర్లక్ష్యం చేస్తారు అధిక వ్యయప్రయాసలతో కాళిదాస కావ్యాలను తెలుగులో తీసుకువచ్చే ప్రయత్నంలో చరమాంకంకు చేరిన ఈ ప్రయత్నంలో, పై అభిప్రాయం కలగటం ఒకచేదు అనుభవం.

అయితే స్ఫూర్తి కలిగించిన కొద్దిమంది పాఠకులు, ప్రశంసించిన పండితావాక్యం ఇటువంటి లోటును భర్తీ చేశాయి.

అభిజ్ఞానశాకుంతలమ్, మేఘసన్దేశమ్, మాలవికాగ్నిమిత్రమ్, విక్రమోర్వశీయమ్ లను అభిమానంచి, ఆదరించిన రసజ్ఞులకు ఈ మే 10వ తేదీన ఋతుసంహారమ్, కుమారసమ్భవమ్ మీ ముందుంచుతున్నాము. తన కంటికి సర్జరీ చేయించుకుని ఎంతో బాధ, అసౌకర్యం ఉన్నా ఒక దృఢ నిశ్చయంతో, మిత్రుదు శ్రీ జి.వి యస్. సుబ్రహ్మణ్య శర్మ ఈ కావ్యాలను దీక్షతో మీకందించాడు. శర్మకు నా కృతజ్ఞతలు. చి॥ సౌ॥ ప్రశాంతి ఢిల్లీలో అనేక బాధ్యతలమధ్య సతమతమవుతూ నామీద ఉన్న గౌరవభావంతో శ్రమించి పంపించిన కలర్ పెయింటింగ్స్ ఈ పుస్తకాలను అధిక శోభనిస్తాయని ఆశిస్తూ, ప్రశాంతికి నా ఆశీర్వాదం తెలియజేస్తున్నాను చి॥ గణేష్‌బాబు, చి॥ రఘు ఈ కార్యక్రమంలో పూర్తిగా నాకు సహాయసహకారాలు అందించి ప్రతిక్షణం ఈ బాధ్యత తమదిగా తీసుకుని అవిరామంగా కృషిచేసినందుకు వారిరువురికి నా అభినందనలు, ఆశీర్వచనాలు.

ఎంతో కృషిచేసి, సమయం చూసుకుని, యావచ్ఛక్తిని కూడగట్టి, నాతో సహకరించి, తెలుగుసేత చేసిన ఆప్తమిత్రుడు సుబ్రహ్మణ్య శర్మకు 250 కాపీలను పూర్తి హక్కుతో అత్యానందంతో అందజేస్తున్నాను. ఉత్కృష్టమైన కవులు, పండితులు ధనసంపాదనలో నాడు, నేడు కూడా విఫలమయ్యారు. శర్మ గొప్ప పండితుడు. అలాంటి పండితుణ్ణి ఆదరించండి – ఈ పుస్తకాలను “కొని” చదవండి. కవులకు, పండితులకు, రచయితలకు స్ఫూర్తినిచ్చే సదాచారాన్ని నిలుపండి అటువంటి ఆదరణ, స్ఫూర్తి మా శర్మకు అందజేస్తారని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, అభ్యర్థిస్తూ .

విధేయుడు

హైదరాబాదు,
తేది: 07-05 2003

**ఆర్.సి. శాస్త్రి**

"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"
**జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ**, ఎం.ఏ.,
వైస్ ప్రిన్సిపాల్, రీడరు మరియు
సంస్కృతశాఖాధ్యక్షుడు (రిటైర్డ్)
మిసెస్ ఏ.వి.యన్ కళాశాల, విశాఖపట్టణం 1.
ఫోను నం. 2748809 (నివాసము)

# ముందుమాట

కాళిదాసుని కవిత్వములో ఉన్న విశిష్టగుణములను గమనించి, ఆతని వినయ విజ్ఞానాది గుణములను గుర్తుంచుకొని, ఆనందవర్ధను డను లాక్షణికుడు ఈ మహాకవి నిట్లు ప్రశంసించినాడు.

"వ్యాస వాల్మీకి కాళిదాసాద్యాః ద్విత్రాః
పంచషావా, మహాకవయ ఇతి గణ్యన్తే."

'వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు మొదలగు ఏ ఇద్దరో, ముగ్గురో, లేక ఏ అయిదుగురో, ఆర్గురో మాత్రమే మహాకవులుగా పరిగణింపబడుచున్నారు' అని దీని భావము.

## కావ్యమునుగూర్చి

కవికులతిలకుడైన శ్రీకాళిదాసమహాకవి రచించిన కావ్యములలో ఋతుసంహారము చాలా చిన్నకావ్యము. కాని రసవత్తరమై, విద్వదగ్రేసరుల ప్రశంసల నందుకొన్న కావ్యముకూడ ఇదియే. ఎవరో రచించి, కాళిదాసుపేరుతో ప్రచారమునకు తెచ్చినా రను ఒక వాదము ఋతుసంహారమును గూర్చి ఉన్నను ఆ భావన సంభావ్యము కాదు. శైలినిబట్టియు, భావగాంభీర్యమునుబట్టియు, విషయప్రతిపాదనమునందలి స్పష్టతనుబట్టియు ఇది కాళిదాసకృతమే అని ఎందరో విద్వాంసు లంగీకరించియున్నారు. మణిరామశర్మ దీనికి సంస్కృత వ్యాఖ్యానము నారంభించుచు గ్రంథాదిని

"శృంగారైకప్రధానం య దృతు సంహారనామకమ్
కావ్యం త త్కాలిదాసీయం వ్యాఖ్యాస్యే ఉహం యధామతి"

అన్నాడు కాని ఏలనో మల్లినాధసూరి దీనికి వ్యాఖ్యానమును రచింపలేదు తన నాకర్షింపదగినంతటి మహాకావ్యముకాదని ఆతని యూహా అయి ఉండవచ్చును. క్రీ.శ. 1814వ సంవత్సరములో ఈ కావ్యమునకు చంద్రిక అను సంస్కృతవ్యాఖ్యానమును సమకూర్చిన మణిరామశర్మ యను నాతడు తన సర్గాంతగద్యమునందు "కవి శ్రీకాళిదాసకవివరాగ్రణీకృతా వృతుసంహారే మహాకావ్యే ... సర్గః" అని దీనిని మహాకావ్యముగా పేర్కొనినాడు.

## కావ్యవస్తువు - మూలము

ఏ కవి కావ్యమును రచింపవలె నన్నను సాధారణముగా ఒకప్రసిద్ధమైన ఇతివృత్తమును తన కావ్యమునకు మూలవస్తువుగా ఎన్నుకొనుట సహజమే కదా! ఋతుసంహారమునందు కథాంశ మేమియును లేదు. పరస్పర భిన్న విషయములు, లక్షణములుకల ఋతువు లిందు వర్ణింపబడును కనుక ప్రసిద్ధమైన ఇతివృత్తమున కిచ్చుట తావు లేదు.

వాల్మీకియును, వ్యాసుడును కాళిదాసునకు గురుస్థానీయులు. వారిపై కాళిదాసునకుగల గౌరవాదరములు, అభిమానము ఇంతిం తనరానిది. కాళిదాసు తనకు వాల్మీకిపైగల గురుభావమును వ్యక్తీకరించుచు తన మేఘసందేశ కావ్యమునకు రామాయణమునందలి హనుమత్సందేశమునే ఇతివృత్తముగా చేసికొనినట్లు తన ఋతుసంహారకావ్యమునకుకూడ శ్రీమద్రామాయణము నందలి ఋతువర్ణనములనే మూలముగా (ఆధారముగా) చేసికొనియుండును. రామాయణ, ఋతుసంహారములయందలి ఋతువర్ణనములయందు అనేక సామ్యము లుండుటయే ఇందుకు తార్కాణము. వాల్మీకిచేసిన ఋతు వర్ణనములను చదివి, కాళిదాసు ఎంతగనో ప్రభావితుడైయుండనోపును. శ్రీమద్రామాయణము నందు వివిధఋతువులు ఈ కాండములలో సందర్భోచితములుగా వర్ణింపబడినవి.

1. అరణ్యకాండమునందు – హేమంత, శిశిర ఋతువులు వర్ణింపబడినవి
2. కిష్కింధాకాండమునందు వర్షా, శరదృతువులు వర్ణింపబడినవి.
3. సుందరకాండమునందు – వసంతఋతువు వర్ణింపబడినది.

ఈ ఋతువర్ణనములకు ముగ్ధుడై కాళిదాసు కేవల ఋతువర్ణనమునకు మాత్రమే ఒక ఖండకావ్యమును "ఋతుసంహారము" అనుపేరుతో తనదైన శైలిలో రచించినాడు. కాళిదాసు తాను రచించిన రఘువంశ, కుమార సంభవములను మహాకావ్యములలోను, మాలవికాగ్నిమిత్ర, విక్రమోర్వశీయ, అభిజ్ఞానశాంకుతలములను నాటకములలోను అచ్చటచ్చట సందర్భోచితముగా, సంగ్రహముగా ఋతువర్ణనము చేసినాడు.

## నామౌచిత్యము

ఋతుసంహారము అనగా ఇచ్చట 'సంహార' శబ్దమునకు సముచ్చయము, కలిపియుంచుట, కట్టకట్టుట, ప్రోగుచేయుట అను అర్థమునుగ్రహింపవలెను. వేణీసంహారనాటకపు నామౌచిత్యమునకు కూడా ఈ అర్థమునే గ్రహింపవలెను. ద్రౌపదియొక్క విరబోసికొనియున్న వేణిని (జుట్టును) భీముడు దుఃశ్శాసనుని రక్తమునుపూసి ఒకటిగాచేసి ముడివేయుట ఈ నాటకమునందలి కథ. అందువలననే ఋతువుల నన్నిటినికలిపి ఏకగ్రంథముగా చెప్పుటవలన దీనికి 'ఋతుసంహార'మను నామము సార్థకమైనది.

## కావ్యస్వరూపము

ఆరు ఋతువులు పూర్తిఅయినచో ఒక సంవత్సరకాలము గడిచినదని కదా అర్థము! ఇట్టి సంవత్సరములు ఒకటి తరువాత ఒకటి దొర్లుచుండుటచే అనంతకాలచక్రము పరిభ్రమించుచు సాగుచుండును. ఈ విషయమునే శ్రీమదాదిశంకరభగవత్పాదులవారు తమ భజగోవిందశ్లోకములలో "శిశిర వసంతౌ పున రాయాతౌ" అన్నారు. శిశిరఋతువుతో పాతసంవత్సరము పూర్తియై, వసంతఋతువుతో క్రొత్తసంవత్సరము ప్రారంభించును. అవి మరలమరల వచ్చును. అనగా కాలచక్రము పరిభ్రమించుచునే ఉండునని

శంకరుల భావన. అందరును సాధారణముగా సంవత్సరగణనమును వసంతముతో ప్రారంభించి, శిశిరముతో పూర్తిచేయుచుందురు. అందుకు భిన్నముగా కాళిదాసమహాకవి తన ఋతుసంహారకావ్యమును గ్రీష్మఋతువుతో ప్రారంభించి వసంతఋతువు వర్ణనముతో సమాప్తిచేసినాడు. ఇందుకాళిదాసుని దృష్టిలో ఒక ఆంతర్య మున్నదని పెద్దలు పేర్కొందురు. ఋతులక్షణములపట్ల సామరస్య భావముగల కాళిదాసు "ఏ ఋతువైనను సుఖకరమైనదే" అని ప్రతిపాదించుచు తన కావ్యమును వసంతవర్ణనముతో పరమసుఖాంతము చేయగోరి, గ్రీష్మ వర్ణనముతో కావ్యము నారంభించి యుండవచ్చును. 'నిజమునకు గ్రీష్మముకూడ సుఖప్రదమైనదే సుమా' అని ఉద్బోధించుచు మంగళాదిగానే కావ్యమును ప్రారంభించినాడు. ఈ ఋతుసామరస్యమును, సుఖప్రదానశక్తియును తరువాత వివరింపబడినవి. ఋతుసంహారకావ్యము నందు కొన్నిభావములు పునరుక్తములైనవి. ఇది కాళిదాసుని తొలికావ్య మగుటవలన పునరుక్తులను సహింపవచ్చును.

ఈ ఋతుసంహారకావ్యమునందు మొత్తము ఆరు సర్గము లున్నవి.

| సర్గము | | ... | శ్లోకసంఖ్య |
|---|---|---|---|
| 1వ సర్గము | గ్రీష్మవర్ణనము | ... | 28 |
| 2వ సర్గము | వర్షర్తువర్ణనము | ... | 28 |
| 3వ సర్గము – | శరదృతువర్ణనము | ... | 24 |
| 4వ సర్గము | హేమంతవర్ణనము | ... | 18 |
| 5వ సర్గము | శిశిరవర్ణనము | ... | 16 |
| 6వ సర్గము | వసంతవర్ణనము | ... | 28 |
| + | వసంతములో ప్రక్షిప్తశ్లోకములు | ... | 8 |
| | | మొత్తము శ్లోకసంఖ్య | 152 |

ప్రబంధకవుల ఋతువర్ణనమునకు ఈఋతుసంహారకావ్యమే మార్గదర్శకమై యుండును.

# గ్రంథప్రత్యేకత

1. ఈ ఋతుసంహారకావ్యమునందు ప్రత్యేక కథాంశ మేమియును లేకున్నను ఆయా ఋతువర్ణనములచేతనే కావ్యమును రమణీయతరముగాచేసి, పరితల మనస్సులను కవి రంజిపజేయగలిగినాడు.
2. పరస్పర విరుద్ధలక్షణములుకల ఋతువులలోకూడ "సుఖప్రదానశక్తి" అనుసామరస్యమును గుర్తించినాడు కాళిదాసమహాకవి.

"కస్యైకాంతం సుఖ ముపనతం దుఃఖ మేకాంతతో వా" అను వాక్యము ప్రకారము సర్వర్తువులలోను సుఖమును తా ననుభవించి, ఈ కావ్యముద్వారా దానినే మన కందించినాడు కాళిదాసమహాకవి.

ఈ కావ్యమునందలి ప్రతిఋతువును ఒక్కొక్క కావ్యముగనో, నాటకముగనో స్వీకరించి ప్రతిసర్గాంతమునందును ఆయాఋతువునకుగల సుఖసామరస్యభావమును ప్రదర్శించుటకై భరతవాక్యమువంటి లేక ఫలశ్రుతివంటి ఒక శ్లోకపాదమును కాళిదాసు రచించినాడు. ఈ వాక్యములను పరించినచో కాళిదాసుని సుఖసామరస్యభావ మవగత మగును.

1వ సర్గలో : వ్రజతు తవ నిదాఘః ... హర్మ్య పృష్ఠే సుఖేన. (గ్రీష్మ 28)
2వ సర్గలో : దిశతు తవ ... ప్రాయశో వాంఛితాని. (వర్ష 28)
3వ సర్గలో : ప్రదిశతు శర ద్వ శ్చేతసి ... ప్రీతి మగ్ర్యామ్. (శరత్ 26)
4వ సర్గలో : ప్రదిశతు హిమయుక్తః కాల ఏష స్సుఖం వః (హేమంత 18)
5వ సర్గలో : శిశిరసమయ ఏషః శ్రేయసే వోఽస్తు నిత్యమ్ (శిశిర-16)
6వ సర్గలో : సో ఽయం వో వతరీతురీతు వినతు ర్భద్రం వసంతాన్వితః (వసంత 28)

ప్రక్షిప్తశ్లోకములలో : 'భవతు తవ వసన్తః శ్రేష్ఠకాలః సుఖాయ (ప్రక్షిప్త 8)

గ్రీష్మర్తువు అందించు సుఖమున కుదాహరణము.

శ్లో॥ కమలవనచితాంబుః పాటలామోదరమ్యః
సుఖసలిలనిషేకః సేవ్యచంద్రాంశుహార ।

ప్రజతు తవ నిదాఘు కామినీభి స్సమేతో
నిశి ఎలలితగీతే హార్మ్యపృష్ఠే సుఖేన (1 28)
తక్కిన ఋతువు లందించు సుఖమునుగూర్చి ఎన వివరించితిని కదా!

## ఋతుసంహారమునుగూర్చి విద్వదగ్రేసరుల అమూల్యాభిప్రాయములు

కెనెడాలో ఉద్యోగముచేయుచున్న డా॥ తిరుమలకృష్ణ దేశికాచార్యులుగారు తెలుగుపద్యరూపములో నాంధ్రీకరించిన ఋతుసంహారకావ్యమునకు

1 ప్రొఫెసర్ డా॥ పులెల శ్రీరామచంద్రుడుగారును
2 ప్రొఫెసర్ డా॥ జి వి సుబ్రహ్మణ్యంగారును
3 ప్రొఫెసర్ డా॥ ఎస లక్ష్మణమూర్తిగారును

వ్రాసిన అభిప్రాయములు ఇవి

## ప్రొఫెసర్ డా॥ పులెల శ్రీరామచంద్రుడుగారి అభిప్రాయము

ఇది కాళిదాసుని ప్రథమరచన అయిఉంటుందని చాలామంది అభిప్రాయం వసంతవరనతో ప్రారంభించటం యుకమెనా ఋతురాజమూ అతిసుందరమూఅయిన వసంతవరనంతో కావ్యాన్ని ముగించటం ఔచితీ సమంచితంగా ఉంటుందనే ఉదేశ్యంతో కవి ఆవిధంగా చేసిఉంటాడు అందుచేతనే ఈ ఋతువును వరించే సరలో శోకాలసంఖ్య కొంచెం అధికంగా (28 + ప్రక్షిప్తాలు 8 36) ఉంది

ఈ కావ్యంలో నాయకుడు నాయికను సంబోధిసూ ఆయా ఋతువులో మార్పుచెందుతున్న ప్రకృతిసౌందర్యాన్ని వరించి చెపుతూ ఉంటాడు ఆయా ఋతువులో యువతీయువకులు ఎవిధంగా సౌఖ్యాలు అనుభవించటానికి వీలుగా ఉంటుందో వరిసాడు ఈవిధంగా ఇందులో ప్రకృతిని చాలావరకు ఉదీపనంగా చిత్రించడంజరిగింది ప్రకృతిని ఉన్నదున్నటుగా వరించడం దీనిలో విశేషం అత్యధికంగా అలంకార ప్రయోగంగాని మానవీకరణంగాని ఇందులో కనబడదు అందుచేతనే దీనిని కాళిదాసు ప్రథమరచనగా చెపుతారు

ఒకవిధంగా చూస్తే దీనిలోని ప్రకృతివర్ణన కొందరు పాశ్చాత్యకవుల ప్రకృతివర్ణన రీతిలో నడిచిందని చెప్పవచ్చు. ఐతే నాయికా నాయకోపభోగ్యత్వవర్ణనం ఇందులో అధికం కావచ్చును."

## ప్రొఫెసర్, డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారి అభిప్రాయం

"... ఋతుసంహారం ఎన్నో విధాలుగా గౌరవింపదగినది పరిణామ సుందరమైన ప్రకృతిశోభను ప్రజాజీవితానికి ప్రసాదించే కాలచైతన్యం ఋతువు. ఋతుచక్రం పరిపూర్ణానుభవాన్ని ప్రజకు అందించే జీవితవర్తులం. జీవితతత్త్వాన్ని షడ్రుతుచక్రం ద్వారా ఉపాసించే అవకాశాన్ని కలిగిస్తుంది ఋతుసంహారం. భౌతికంగా గోచరించే ప్రకృతిలో, ప్రతిఫలించేపురుషుడు, మానవజీవితసూత్రాన్ని వ్యాఖ్యానించే తత్త్వసూత్రం, పరిణామసుందరంగా పరిభ్రమించే ఋతుచక్రం, ఒక ఇరుసును ఆశ్రయించుకొని, తిరుగుతున్నదనీ, అది నిత్యమనీ, సత్యమనీ, అదే కాలపురుషతత్త్వమనీ, దానిని సాహిత్యంద్వారా ఉపాసించి, కవితోబాటు సహృదయలోకంకూడా ఆత్మదర్శనం చేసుకుంటుందనీ ఋతుసంహారకావ్యం ధ్వనింపజేస్తున్నది. ..."

## ప్రొఫెసర్ డా॥ ఎస్. లక్ష్మణమూర్తిగారి అభిప్రాయము

"... ఋతుసంహారం ప్రకృతి సౌందర్యాన్ని యథాతథంగా విలోకించి, తన్మయత్వంచెంది, రూపొందించిన లలితమైనకావ్యం. కావ్యశైలిని పరిశీలిస్తే ఋతుసంహారం కాళిదాసకృతమేనని నిస్సందేహంగా తెలుస్తుంది. సంస్కృత భాషాపరిచయం కలిగినవారికి ఋతుసంహారం శ్లోకాలు అమృతతుల్యంగా ఉంటాయి. కవితాసౌందర్యాన్ని నిరపేక్షంగా ఆనందించగలిగినవారికి ఋతుసంహారం, మేఘసందేశం ఆ అవకాశాన్ని కలిగిస్తాయి. ఆకారంలో చిన్నదైనను కవితావిషయములోగాని, విషయవివరణములోగాని, వర్ణన పాటవమునందుగాని మిన్నయై పిట్ట కొంచెము, కూత ఘన మనిపించునది ఈ ఋతుసంహార కావ్యము. కనుకనే సర్వవిధముల ఎందరో విద్వద్వతంసుల మన్ననల నందుకొని, సంస్కృతసరస్వతీకంఠాభరణమై ఈ ఋతుసంహారకావ్య

మలరారుచున్నది. కవికులగురువగు కాళిదాసుని, ప్రతిభావ్యుత్పత్తుల కిది యొక గీటురాయి. ..."

## గ్రంథముఖ్యాంశములు

1. మూలగ్రంథమును, అనువాదమును స్థూలాక్షరములలో ముద్రిచ బడినవి. తెలుగులిపిలో ఈ కావ్యము ప్రస్తుతము ఇతరత్ర లభించనందున దీని నిట్లు ముద్రింపదలిచితిని.
2. మూలగ్రంథపు భావము చెడిపోకుండ, భావస్పష్టతకై కొన్నిచోట్ల వివరణము ఇవ్వదలచినపుడు ఆ విషయమును కుండలీకరణములో ( ) ఉంచితిని.
3. పరితల, పరిశోధకుల, సౌకర్యార్థమై గ్రంథాంతమున అకారాది శ్లోకాను క్రమణిక చేర్చబడినది. శ్లోకము చివరనున్న సంఖ్య సర్గమును, శ్లోకమును సూచించును.
4. సర్గాంతములందు సందర్భోచితములైన కొన్ని రేఖాచిత్రములు ముద్రింపబడినవి.

## కృతజ్ఞతలు

తన సాహిత్యాభిలాషను, నాపై సౌహార్దమును ప్రకటించుచు ఈ గ్రంధమునకు ప్రకాశనబాధ్యతను స్వీకరించిన శ్రీమతి ఆర్. కమలాశాస్త్రి, శ్రీ ఆర్.సి. శాస్త్రి దంపతులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలుపుచున్నాను. ఆ దంపతులకు శ్రీ కమలా చంద్రశేఖరుల అనుగ్రహముతో భోగభాగ్యములు సదా వెన్నంటియుండుగాక!

పగలనక, రాత్రియనక, ప్రెస్‌వారితో అనుబంధము నేర్పరచుకొని గ్రంధముద్రణమునకై విశేషకృషి చేసిన శ్రీ యు. గణేష్‌బాబుకు నా హృదయపూర్వక శుభాభినందనముల నందించుచున్నాను.

గ్రంథప్రామాణ్యమును పెంచుటకై తగు సూచనల నిచ్చుటతోబాటుగా దీని పంపిణీ బాధ్యతను కూడ చేపట్టిన శ్రీ జయలక్ష్మి పబ్లికేషన్స్ అధిపతి

శ్రీమాన్ సి.వి. శేషాచార్యులుగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను.

ముద్రణ ప్రతిని సిద్ధముచేయుటలోను, ప్రూఫులను సరిచూచుటలో నాకు సహకరించిన శ్రీమతి బెన్నూరు కళ్యాణజానకిగారికిని, శ్రీమత్తి కల్లూరి ఉషా కుమారిగారికిని నా ఆశీః పూర్వకాభినందనములను తెలుపుచున్నాను.

ముఖచిత్రాన్ని అందించిన కుమారి ప్రశాంతి ఫిల్కానాగారికిని, టైప్‌సెట్టింగ్ మరియు ముద్రణగావించిన అపర్ణాగ్రాఫిక్స్ వారికిని కృతజ్ఞతలు.

ఇట్లు
సారస్వతోపాసకుడు
గోళ్ళమూడి వెంకటశ్రీహరి సుబ్రహ్మణ్యశర్మ

విశాఖపట్టణము
2 4-2003
స్వభాను సం॥, ఉగాది

"వ్యాకరణాలంకార చక్రవర్తి", "సాహిత్యవిశారద"
ఆచార్య అప్పల్ల సోమేశ్వర శర్మ
ఎం ఏ , పి ఒ ఎల్ ,
(సువర్ణ ముద్రాకంకణ విభూషితులు భారత సర్వకార
రాష్ట్రీయ సంస్కృత సంస్థాన సంమానితులు వివిధ
ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య సంస్థా సత్కృతులు)
(విశ్రాంత సంస్కృతాచార్యులు - ఆంధ్ర విశ్వవిద్యాలయం)

ఇ నెం 50 96 8/2,
టి పి.టి కాలనీ,
సీతమ్మధార,
విశాఖపట్టణం 530 013.
ఫోన్ : 0891 528410

గౌరవాధ్యక్షులు ·
1. శ్రీ గీతా ప్రచారసమితి
2. శ్రీ గీతా సత్సంగము
3 శ్రీ కావ్యకంఠపీఠము

# ఆమోదము - ఆశీస్సు

శ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్యశర్మగారు నాకు చిరపరిచుతుడు - సురుచిర పరిచితులు సంస్కృత సాహిత్య సనాతన బంధువు. కనుకనే వీరు నాకు సజాతీయులు. వీరిని గురించిన ఈ అంశాన్ని నేను చాలా సార్లు ప్రస్తరించినాను. (వీరి రచనలలో) వీరు "ప్రవచన ప్రభాకరు"లే కాక "సంస్కృతాంధ్ర రచనా దురంధరులు" కూడా. ఈ సంగతి సహృదయులకు అనుభూతమే! వీరి ప్రతి రచనకున్ను "రెండు మాటలు వ్రాయండి" అని, వీరు నన్ను విధిగా కోరడం, ఏవో ప్రశంసా వచనాలను నేను వ్రాయడమున్ను నాకు పరిపాటి. ఈ దిగువ మాటలు ఆ తీరులో వ్రాసినవే! ఈ సరళి వారి సౌజన్యానికి , వృద్ధగౌరవానికిన్ని నా సౌహార్ద ప్రవణతకున్ను నిదర్శనం. ॥భవతు॥

ప్రస్తుతం : శ్రీ శర్మగారు మహాకవి కాళిదాసుని "విక్రమోర్వశీయము" అన్న రూపకమునకు ఆంధ్రంలో అనవద్యమైన అనువాదాన్ని అందించినారు. "వీరి సుహృన్మణి శ్రీ ఆర్.సి.శాస్త్రి గారి మహా సంకల్పబలం ఫలమున్ను ఇది" అని చెప్పవచ్చును. ఈ ప్రణాళికలో ఇదివరకే కాళిదాసీయములైన ఇతర

రూపకాలు (అభిజ్ఞానశాకుంతలము, మాలవికాగ్నిమిత్రము) శ్రీ శర్మగారి అనువాదానికి నోచుకుని, సహృదయుల హస్తభూషణాలై వెలుగుతున్నాయి

ఈ అనువాదాన్ని నేను "స్థాలీపులాకన్యాయం" తో (అక్కడక్కడ) ఆస్వాదించినాను. ఇది ప్రసాదమాధుర్యగుణ సంవలితమై, అలరారుతున్నది."అన్యూన్యానతిరిక్తం" గాను (హెచ్చు తగ్గులు లేకుండా సమతూకంతో), పాఠకులకు సుబోధంగాను, హృద్యంగాను సాగింది. స్వీకరించిన భాష సరళంగా ఉండడం ప్రత్యేక గుణమని చెప్పవలసి ఉంది. "మహాన్మోదః".

ఇక్కడ - అనువాదయుత జిజ్ఞాసకు సంబంధించిన ఒకటి రెండు అంశాలను కొద్దిగా స్పృశింపవలసి ఉంది. అవి నాయికానాయకుల నామధేయాలను ఉద్దేశించినవి - నాయిక పేరు "ఉర్వశి" అనియా? "ఊర్వశి" అనియా? లోకంలో "ఊర్వశి" అని అతి ప్రసిద్ధంగా ఉంది. కాని ముద్రితమైన (ముఖ్యంగా నాగరీలిపి) ప్రతులలో "ఉర్వశి" అనీ అధికంగా కనబడుతుంది. అయినా వ్యాకరణపరంగా రెండింటినీ సమర్థించవచ్చు: "ఉరు+వశి" = "తన సౌందర్యంతోను, విలాసాలతోను అందరిని అత్యధికంగా ఆకర్షించేది" అని భావం. ('ఉరు' శబ్దంలో రేఫ మీది ఉకారానికి లోపం ఈ తీరు నిఘంటువులలోనే ఉంది.) కాగా "ఉరు" అన్నదానికి బదులుగా "ఊరు" అన్న శబ్దాన్ని చేర్చితే "ఊర్వశి" అని కూడా సిద్ధిస్తుంది. ("ఊరు" అన్న అవ్యయం కూడా ఉంది. భావంలో భేదం ఉండదు) మరొకతీరు: "ఊరు+వసీ = ఊర్వసీ" అని కూడా వ్యాఖ్యానించవచ్చు. "నారాయణర్షి తొడలనుండి పుట్టినది" అని అర్థం. ఇది వైదిక సంప్రదాయానికి, పౌరాణిక గాథకున్ను సరిపోతుంది. ఈ అంశాన్ని "ఊరూద్భవా నరసఖస్య మునేః సురస్త్రీ" అని, కాళిదాసకవియే ప్రారంభంలో ఉటంకించినాడు (విక్రమ మొదటి అంకం, 3వ శ్లోకం). ఒక విశేషం మాత్రం ఉంది. ఈ వ్యాఖ్యానంలో "వస" అన్నది ధాతువు. "ఊర్వశి" పదంలో "వశ" అన్నది ధాతువు. (వస=నివాసే, వశ-కాంతౌ) దీన్ని తప్పక గమనించాలి.

ఇక నాయకునిపేరు "పురూరవసుడు" అనియా? లేక "పురూరవుడు" అనియా? ఈ అంశంలో కూడా చిరకాలం నుండి అభిప్రాయభేదాలు ఉన్నవి.

ఈ శబ్దం "సకారాంతము" అంటే "పురూరవసుడు" అని ప్రయోగించడం మంచిది. "అకారాంతము" అంటే "పురూరవుడు" అన్నది సముచితం అవుతుంది. (మంచి తేజస్సుగలవాడు, గంభీరమైన కంఠధ్వనిగలవాడు, గొప్పబలం గలవాడు - మొదలైన అర్థాలను చెప్పవచ్చు) వ్యాకరణం రెండు శబ్దాలను కూడా సాధువులుగా చూపగలదు. ఒక రహస్యం! "నిరుక్త సమయం"లో (యాస్కాచార్యుని మార్గం) ప్రతి ఒక శబ్దానికిన్ని వ్యుత్పత్తిని చూపే అవకాశం ఉంది! ప్రపంచభాషలలో ఒక్క సంస్కృతానికి మాత్రమే ఈ సౌభాగ్యం అబ్బింది!" ॥అస్తు॥

శ్రీ ఆర్.సి. శాస్త్రిగారి సంకల్పం, ఔదార్యం, శ్రీ జి.వి.యస్.యస్. శర్మగారి ఉత్సాహం, సామర్థ్యం, "నిత్యసమన్వితాలు"గా వెలిసి, వెరశి ఇటువంటి "అనువాదరత్నాల"ను పదింబడిగా భావుకులకు అందించుగాక! అని "సదా ముదా" అని ఆశిస్తున్నాను.

ఇదే నా ఆమోదం! ఇదే నా ఆశీస్సు! "ఏవమస్తు"!

నిత్యసాహిత్యసేవి

( అప్పల్ల సోమేశ్వరశర్మ )

విశాఖపట్నం 13,
తేది : 29 10-2002
(శ్రీ చిత్రభాను, అశ్వయుజ
బహుళ అష్టమి, మంగళవారం)

# ఋతుసంహారం



# ఋతుసంహారము

## “గ్రీష్మవర్ణనము” అను
## మొదటి సర్గము

# ఋతుసంహారమ్

## "గ్రీష్మవర్ణనం"నామ ప్రథమః సర్గః

అథ తత్రభవాన్ కాళిదాసనామా కవి శ్చికీర్షితస్య గ్రన్థస్య నిర్విఘ్నపరిసమాప్త్యర్థం "ఆశీ, ర్నమస్క్రియా, వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్" ఇ త్యాశీరా ద్యన్యతమస్య మఙ్గలత్వేన తదన్యతర ద్వస్తునిర్దేశరూపం మఙ్గల మాచర, న్నాదౌ గ్రీష్మకాల వర్ణనరూపాం కథాం ప్రియాయై కశ్చి న్నాయకః ప్రస్తౌతి.

శ్లో॥ ప్రచణ్డసూర్యః స్పృహణీయచంద్రమాః
సదావగాహ[1]క్షతవారిసంచయః।
దినాన్తరమ్యో ఒ_భ్యుపశాన్తమన్మథో
నిదాఘకాలః[2] సముపాగతః ప్రియే॥ 1

1. క్షమ, 2. కాలో ఒ_య ముపాగతః

# ఋతుసంహారము

## “గ్రీష్మవర్ణనము” అను మొదటి సర్గము

మణిరాము డనువాడు ఋతుసంహారమునకు సంస్కృత భాషలో “చంద్రిక” అను వ్యాఖ్యానమును సమకూర్చుచు, గ్రంథాదిన ఇట్లు అవతారికను రచించినాడు. కాళిదాసు అను మహాకవి, తాను రచింప గోరిన గ్రంథము నిర్విఘ్నముగా పరిసమాప్తి కావలెనని “ఆశీ ర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్” అను లాక్షణికోక్తి ప్రకారము ఆశీరాది కావ్యారంభవిషయములలో నొకటియగు వస్తు నిర్దేశరూపమైన మంగళమును ప్రస్తావించుచు, ముందుగా గ్రీష్మకాలవర్ణనరూపమగు ప్రసంగమును ఒక నాయకుడు తన ప్రియురాలికి ఇట్లు చెప్ప నారంభించినాడు.” (ఈ సర్గములో ఎక్కువ శ్లోకములు వంశస్థవృత్తములో కూర్పబడినవి.)

ఓ ప్రియురాలా! ప్రచండమైన సూర్యుడు కలదియును (ఉష్ణాధిక్యము కలది), జనులచే చంద్రునిరాకను కోరుచున్నదియును, (రాత్రు లెప్పుడు వచ్చునా, చంద్రునివలన చల్లదనము కలుగునా? అని జను లెల్లరు చంద్రుని రాకను

శ్లో॥ నిశాః శశాంకక్షతనీలరాజయః
క్వచి ద్విచిత్రం జలయంత్రమందిరమ్।
మణిప్రకారాః సరసం చ చందనం
శుచౌ ప్రియే యాన్తి జనస్యసేవ్యతామ్॥ 2

శ్లో॥ సువాసితం హర్మ్యతలం మనోహరం
ప్రియా ముఖోచ్ఛ్వాస[1]వికంపితం మధు।
సుతంత్రిగీతం మదనస్య దీపనం
శుచౌ నిశీథే ఽనుభవన్తి కామినః॥ 3

1 వికల్పితం

కోరు చుందురని భావము.) ఎల్లప్పుడు జను లెల్లరు (తాపమును భరింపలేక), నీటిలో దిగి, (స్నానాదు లాచరించుటవలన నీటి మట్టము తగ్గినదియును, సాయంసమయములయందు తాపము తగ్గి, రమ్యముగా ఉండునదియు "వసంతమున కామోద్వేగము ద్విగుణితముగా ఉండు" నను వాక్యమువలన వసంతాస్తమయ ముచే కామోద్రేక ముపశమింపజేయునదియును అగు గ్రీష్మ కాలము సమీపించినది. 1

ఓ ప్రియురాలా! ఒక చోట చంద్రుని ప్రకాశముచే చీకటిగుంపులు దూరముచేయబడిన రాత్రులును, మరియొక చోట నీటిని వెదజల్లు జలయంత్రములతో విచిత్రములైన ఇళ్లను, ఇంకొకచోట చంద్రకాంతాదిమణివిశేషములును, వేఱొక చోట సరసమును (తడిగాఉన్న), దట్టమును అయిన చందనమును (లేపనములును) జనులకు వేసవికాలమునందు ఉపభోగక్షమములుగా ఉన్నవి. 2

కాముకులు (భోగపరాయణులు) వేసవికాలపు అర్ధరాత్రుల యందు 1. సుగంధజలములను చల్లుటవలన బాగుగా పరిమళించు, సుందరములైన మేడలపైభాగములను, 2. ప్రియురాలి నోటినుండి వచ్చు గాలితో బాగుగా కదులుచున్న మధువును (మద్యమును), 3. మంచి వీణ తీగలపై బాగుగా మ్రోగింపబడిన, మదనోద్దీపకమైన గానమును, అనుభవించుచు న్నారు. (కాముకులకు గ్రీష్మకాలము మనోహరమైనది అని ఈ శ్లోకమునందు కూడ ప్రతిపాదింపబడినది.) 3

శ్లో॥ నితంబబింబైః [1]సదుకూలమేఖలైః
స్తనైః సహారాభరణైః సచందనైః ।
శిరోరుహైః స్నానకషాయవాసితైః
స్త్రియో నిదాఘం శమయన్తి కామినామ్॥ 4

శ్లో॥ నితాంత లాక్షారసరాగ[2]రంజితైః
నితంబినీనాం చరణైః సనూపురైః॥
పదే పదే హంసరుతానుకారిభిః
జనస్య చిత్తం క్రియతే సమన్మథమ్॥ 5

శ్లో॥ పయోధరా శ్చందనపంకచర్చితాః
తుషారగౌరార్పిత హారశేఖరాః॥
నితంబబింబా[3]శ్చలహేమమేఖలాః
ప్రకుర్వతే కస్య మనో న సోత్సుకమ్॥ 6

1 సుదుకూల 2 లోహితైః 3 దేశాశ్చ సహేమ

(విలాసవతులైన) స్త్రీలు, మొలతాళ్ళతోను, వస్త్రములతోను కూడిన పిరుదులచేతను, హారములు, ఆభరణములు, చందనములతో కూడిన స్తనములచేతను, శిరఃస్నానసమయములయందు పూసికొనిన వివిధసుగంధద్రవ్యముల కారణముగా సుగంధ పరిమళముతో గుబాళించు కేశపాశముల చేతను, కాముకులకు కలిగిన గ్రీష్మతాపమును వారు ఉపశమింపజేసికొనుచున్నారు. 4

1. ఎక్కువగా పారాణి ద్రవమును (లత్తుక) పూసికొనుటచేత మిక్కిలి ఎర్రనైన, 2. అడుగడుగునందు హంసల కూతను అనుకరించుచు శబ్దించు నూపురములు కలిగిన ఘనజఘనల (ఎత్తైన పిరుదులుగల స్త్రీల) చరణములచేత జనులందరియొక్క అంతఃకరణము (చిత్తము) ప్రేమవికారముకలదిగా చేయబడుచున్నది. 5

1. చందనద్రవముతో అనులేపనము చేయబడినవియును, 2. మంచువలె తెల్లనై, నిర్మలములైన, శ్రేష్ఠములైన ముత్యముల హారములను ధరించినవియును అగు స్తనములును, కదులుచు (మ్రోగుచున్న) బంగారుమొలనూలుకల పిరుదులును, ఎవని మనస్సును సోత్కంఠములు (మదన ప్రేరితములుగ) చేయవు? (అందరు కామపరవశు లగుదురని భావము.) 6

శ్లో॥ [1]సముద్గతస్వేదచితాంగసంధయో
విముచ్య వాసాంసి గురూణి సాంప్రతమ్।
స్తనేషు తన్వంశుక మున్నతస్తనా
నివేశయంతి ప్రమదాః సయౌవనాః॥ 7

శ్లో॥ సచందనామ్బువ్యజనోద్భవానిలైః
సహారయష్టిస్తనమణ్డ[2]లార్పణైః।
నవల్లకీకాకలిగీతనిస్వనైః
[3]ప్రబుధ్యతే సుప్త ఇవాద్య మన్మథః॥ 8

శ్లో॥ సితేషు హర్మ్యేషు నిశాసు యోషితాం
సుఖప్రసుప్తాని ముఖాని చన్ద్రమాః।
విలోక్య[4]నూనం భృశ ముత్సుక శ్చిరం
నిశాక్షయే యాతి హ్రియేవ పాండుతామ్ 9

1. సముద్యత, 2. అర్పితైః, 3. విబోధ్యతే, 4. నిర్యంత్రణం.

1 బాహుమూలములనుండి చెమట పైకి వచ్చుచున్నవారును, 2. యౌవనమును, ఉన్నతమైన స్తనములను కలవారును అగు ప్రమదలు (స్త్రీలు) ప్రస్తుతము (ఈ వేసవిలో) ముతక వస్త్రములను విడిచి, స్తనములమీద పల్చని వస్త్రములను (రవికలు మొదలగు వానిని) తొడుగుకొనుచున్నారు. 7

1. చందన జలముచే తడుపబడిన విసనకర్రలనుండి వచ్చు గాలులచేతను, 2. (ముత్యములదండలు) పూలదండలతో కూడిన స్తనములను సమర్పించుటచేతను, 3. వీణలనుండి వెలువడు కాకలి సూక్ష్మమైన, అవ్యక్తమధురమైన, గీతముల శబ్దముచేతను నిద్రించిన మన్మధుడు మేల్కొలుపబడుచున్నాడో అన్నట్లున్నది. 8

చంద్రుడు రాత్రివేళలయందు తెల్లని మేడల పైభాగములయందు సుఖముగా నిద్రించియున్న స్త్రీలయొక్క ముఖపద్మములను చిరకాలము (రాత్రియంతయు) చూచిచూచి, (అవి వికసింపనందుకు) మిక్కిలి దుఃఖితుడై, (ఉత్కంఠితుడై) రాత్రియొక్క చివరి భాగమునందు (తెల్లవారుఝామున) సిగ్గుతో నిజముగా పాలిపోయినాడేమో అనునట్లుగా వెలతెలపోవుచు చంద్రుడు అస్తమించుచున్నాడు. 9

శ్లో॥ అసహ్యా[1]వాతోద్ధత రేణుమండలా
ప్రచణ్డ సూర్యాతపతాపితా మహీ।
న శక్యతే ద్రష్టు మపి ప్రవాసిభిః
ప్రియావియోగానల దగ్ధమానసైః॥ 10

శ్లో॥ మృగాఃప్రచణ్డాతప తాపితాభృశం
తృషామహత్యా పరిశుష్కతాలవః।
వనాన్తరే తోయ మితి ప్రధావితా
నిరీక్ష్య భిన్నాంజనసన్నిభం నభః॥ 11

శ్లో॥ సవిభ్రమైః సస్మిత జిహ్మవీక్షితైః
విలాసవత్యో మనసి ప్రవాసినామ్।
అనంగ సందీపన మాశు కుర్వతే
యథా ప్రదోషాః శశిచారుభూషణాః॥ 12

---

1 వాతోద్గత

ప్రియురాంద్రతోడి వియోగము అను అగ్నిచే దహింపబడిన మనస్సులుకల, విదేశములయందున్న (ప్రియురాంద్రకు దూరముగా నున్న) జనులకు అసహ్యామైన (భరింపరాని తీవ్రమైన) వాయువుచే ప్రేరితమై 1. రేగిన రజోమండలము కలదియును, 2. ప్రచండమైన ఎండతో బాగుగా వేడెక్కింపబడి నదియును అగు భూమి, చూచుటకు కూడ అశక్యముగా ఉన్నది. (అన్నచో ఇక ఆ భూమిపైకి చేరుట అశక్యము అను విషయమును వేరుగా చెప్పనేల? అని భావము.) **10**

తీవ్రతరమైన ఎండచే మిక్కిలి పరితపింపజేయబడిన లేళ్ళు, ఎక్కువ దాహము వేయుటచే పెదిమలు దవడలు (నోరు) ఎండిపోయి, భిన్నాంజనసన్నిభమైన (బాగుగా నూరబడిన కాటుకవలె నల్లగా ఉన్న) ఆకాశమును చూచి, అది నీరే ఏమో అను అనుమానముతో వనమునుండి మరియొక వనములోనికి (మిక్కిలి దూరము) పరుగెత్తినవి. **11**

చంద్రుడే సుందరమైన ఆభరణముగా గల సాయం సంధ్యా సమయములు, ప్రవాసమునందున్నవారియొక్క (ప్రియురాంద్రకు దూరదేశమునందున్న వారియొక్క) మనస్సులయందు కామోద్దీపనమును కలిగించుచున్నవి. అట్లే చంద్రునివలె సుందర ములైన భూషణములను ధరించిన విలాసవతులు విభ్రమముతో కూడిన, హాస్యమిళితములైన, కుటిలములైన తమ చూపులతో ప్రవాసులయొక్క మనస్సులయందు వెంటనే కామోద్దీపనమును కలిగించుచున్నారు. **12**

శ్లో॥ రవే ర్మయూఖై రభితాపితో భృశం
విదహ్యమానః పథి తప్తపాంసుభిః।
అవాఙ్ముఖో జిహ్మగతిః శ్వస న్ముహుః
ఫణీ మయూరస్య తలే నిషీదతి॥ 13

శ్లో॥ తృషా మహత్యా హతవిక్రమోద్యమః
శ్వస న్ముహు [1]ర్దూరవిదారితాననః।
న హంత త్యదూరేపి [2]గజా [3]న్మృగేశ్వరో
విలోలజిహ్వా[4]శ్చలితాగ్రకేసరః॥ 14

శ్లో॥ విశుష్క[5]కణ్ఠాహృత సీకరామ్భసో
గభస్తిభి ర్భానుమతోఽభితాపితాః।
ప్రవృద్ధ తృష్ణోపహతా జలార్థినో
న దంతినః కేసరిణోఽపి బిభ్యతి॥ 15

శ్లో॥ హుతాగ్నికల్పైః సవితు ర్గభస్తిభిః
కలాపినః క్లాన్తశరీర, చేతసః।
న భోగినం ఘ్నన్తి సమీపవర్తినం
కలాపచక్రేషు నివేశితాననమ్॥ 16

1. భూరి 2. మృగం 3. మృగాధిపః 4. చలితస్వకేసరః 5. కంఠాహత, కంఠోద్గత

సూర్యునియొక్క కిరణములచేత మిక్కిలి తపింపజేయబడినదై, మార్గమధ్యముననున్న వెచ్చని ఇసుకరేణువులచే ఒడలంతయు మండింపజేయబడినదై, తలవంచి, వంకరగా ప్రయాణము చేయుచు, మాటిమాటికి బుసకొట్టుచున్న పాము, నెమలియొక్క నీడక్రింద విశ్రమించుచున్నది. 13

ఎక్కువ దాహమువేయుటవలన తనలోని పరాక్రమము అడుగంటిపోగా, మాటిమాటికి రోజుచు, ఎక్కువగా నోటిని తెరిచి చాచి, (ఆవులించుచు) నాలుక నల్లలార్చుచు కేసరములకొసలను కదల్చుచు, సింహము, తన సమీపముననే ఉన్నను ఏనుగులను చంపుటలేదు. (తనకే ఆపద వచ్చినప్పుడు ఇతరులను చంపు ప్రవృత్తి ఉండదని భావము.) 14

గొంతెండిపోవుటచే తొండమునుండి వెడలు జలకణములు లేక, సూర్యకిరణములవేడిచే పరితపింపజేయబడినవై, మిక్కిలి యగుచున్న దాహముచే పీడితములై, నీటిని త్రావగోరుచు ఏనుగులు (దారిలోనున్న) సింహములవలన కూడ భయపడుట మానినవి. 15

16. సూర్యునియొక్క అగ్నితుల్యములగు కిరణములచే (ప్రచండ కిరణములచే) వాడిపోయిన శరీరము కల, అలిసిన మనస్సుకల నెమళ్ళు, తమ, పింఛములో తలను దూర్చిన, దగ్గరనే ఉన్న, పామును కూడ చంపుట లేదు. 16

శ్లో॥ [1]సభద్రముస్తం పరిశుష్కకర్దమం
సరః ఖ నన్నాయత[2]పోతమండలైః।
[3]ప్రదీప్తభాసా రవిణా భితాపితో
వరాహయూథో విశతీవ భూతలమ్॥ 17

శ్లో॥ వివస్వతా [4]తీక్ష్ణతరాంశుమాలినా
సపంకతోయా స్సరసో ఽ భితాపితః।
ఉత్ప్లుత్య భేక స్తృషితస్య భోగినః
ఫణాతపత్రస్య తలే నిషీదతి॥ 18

శ్లో॥ సముద్ధృతాశేష[5]మృణాలజాలకం
విపన్నమీనం ద్రుతభీతసారసమ్।
పరస్పరోత్పీడన సంహతై ర్గజైః
కృతం సరః సాన్ద్రవిమర్దకర్దమమ్॥ 19

శ్లో॥ రవిప్రభోద్భిన్న శిరోమణిప్రభో
విలోలజిహ్వాద్వయలీఢమారుతః।
విషాగ్ని సూర్యాతపతాపితః ఫణీ
న హన్తి మండూకకులం తృషాకులః॥ 20

---

1. సుభద్రముస్తం, 2.పోత్త్ర, 3. రవేః ర్మయూఖై రభితాపితో భృశం, 4.తీవ్రతర, 5.మృణాళ

'భద్రముస్త' అనుపేరుగల తుంగ గడ్డలుకల, ఎండిన బురదగల చెరువును గుండ్రముగాఉన్న తన మూతితో (ముట్టెతో) త్రవ్వు చున్న పందులగుంపు, సూర్యుని కిరణములచే మిక్కిలి తపింప జేయబడి, భూగర్భములోనికి ప్రవేశించుచున్నదా! అన్నట్లున్నది. 17

తీక్ష్ణతరములైన కిరణములతో 'మాలి' - శోభించునట్టి సూర్యుని చేత పరితపింపజేయబడిన కప్ప, బురదతో కూడిన (కొద్దిపాటి) నీరుకల చెరువునుండి ఎగిరి, దాహముగొన్న పాముయొక్క పడగగొడుగు నీడన కూర్చొనినది. 18

1. తామరతూండ్లన్నియు పూర్తిగా పీకబడినదియును, 2. చచ్చిన చేపలు కలదియును, 3. సారసపక్షులు భయపడి వేగముగా పారిపోయినదియును అగు సరోవరమును పరస్పరము భీకరముగా కలహించుటకు సిద్ధమైన మదగజములు దట్టమైన బురద కలదిగా చేయుచున్నవి. 19

సూర్యకాంతిచేత పడగపైనుండు నాగమణియొక్క కిరణములు మెరియుచుండగా, చంచలములైన రెండు నాలుకలతో వాయువును నాకుచు, (గాలిలో కదిలించుచు) 1. తనలోని విషముచేతను, 2. అడవిలోని దావాగ్నిచేతను, 3. వేసవి ఎండలచేతను బాగుగా పరితపింపజేయబడిన పాము, దప్పిగొన్నదై, కప్పలగుంపును చంపకున్నది. 20

శ్లో॥ సఫేన[1]లాలావృతవక్త్రసంపుటం
[2]వినిర్గ [3]తాలోహిత జిహ్వా మున్ముఖమ్।
తృషాకులం నిఃసృత మద్రి[4]గహ్వరా
[5]దవేక్ష్యమాణం మహిషీకులం జలమ్॥ 21

శ్లో॥ పటుతర[6]దవదాహో త్ప్లుష్ట[7]సస్యప్రరోహాః
పరుషపవన [8]వేగోత్క్షిప్త సంశుష్కపర్ణాః।
దినకర[9]పరితాపక్షీణతోయాః సమంతా
ద్విదధతి భయ ముచ్చై ర్వీక్ష్యమాణా వనాన్తాః॥ 22

శ్లో॥ శ్వసితి విహగవర్గః శీర్ణపర్ణద్రుమస్థః
కపికుల ముపయాతి క్లాంత మద్రే [10]ర్నికుంజమ్।
భ్రమతి గవయయూథః సర్వత స్తోయ మిచ్ఛ≡
శరభకుల మజిహ్మం ప్రోద్ధర త్యమ్బు కూపాత్॥ 23

1. లోలాయత, 2. వినిస్సృతా, 3. ఉత్సుకం, 4. కందరాత్, 5. గవేషమాణం,
6. దవదాహోచ్ఛుష్క, 7. శష్ప, 8. వేగాత్, 9. పరితాపాత్, 10. నికుంజే

నురగతో కూడిన, ఉమ్మితో నిండిన, గుండ్రని నోరు కలదియును, ఎఱ్ఱని నాల్కను బయటకు చాచి అల్లలార్చునదియును, ముఖమును పైకెత్తినదియును (మోరనుపైకెత్తినది) దాహముతో పీడింపబడినదియును అగు గేదెల మంద, చూచుచుండగనే కొండ గుహనుండి నీటిని త్రావగోరినదై బయల్వెడలుచున్నది. 21

ప్రచండమైన దావాగ్నియొక్క వేడిచే పంటల మొలకలన్నియు ఎండిపోయినవి. తీవ్రతరమైన వాయువేగముచేత చెట్ల ఆకు లన్నియు ఎండి పైకెగజిమ్మబడుచున్నవి. అన్నివైపులనుండి ప్రసరించుచున్న ఎండవేడిమిచే నీళ్ళన్నియు ఎండిపోయినవి. ఇట్టి దృశ్యములను ఎత్తైన ప్రదేశమునుండి చూచినపుడు ఆ వనాంతములు (ప్రాంతములు) అన్నియు భయమును కలిగించు చున్నవి. (ఇచ్చటినుండి శ్లోకములు మాలినీవృత్తమునందు కూర్పబడినవి.) 22

పక్షుల సమూహము ఎండిన ఆకులుగల చెట్లపైనుండి ఎగ రోజుచున్నది. అలిసిపోయిన వానరసమూహము కొండపైనున్న పొదరింటిలోనికి చేరుచున్నది. గోవువంటి ఆకారముగల గవయ మృగముల గుంపు నీటిని త్రావగోరి వనమంతట ఇటునటు తిరుగుచున్నది. అకుటిలమైన శరభములకులము బావినుండి నీటిని పైకి తెచ్చుచున్నది. (శరభము ఎనిమిది కాళ్లతో రెక్కలు కలిగి, ఏనుగువంటి తొండముతో సింహమును చంపజాలిన మృగ మనియు ఇది శివుని అవతారములలో ఒకటనియు చాల మంది చెప్పగా, మణిరాముడను వ్యాఖ్యాత ఇది ఎనిమిది కాళ్ళ

శ్లో॥ వికచనవకుసుమ్భస్వచ్ఛసిందూరభాసా
ప్రబల[1]పవనవేగోద్భూతవేగేన తూర్ణమ్।
తటవిటపలతాగ్రాలింగనవ్యాకులేన
దిశిదిశి పరిదగ్ధా భూమయః పావకేన॥ 24

శ్లో॥ [2]ధ్వనతి [3]పవనవృద్ధః [4]పర్వతానాం దరీషు
స్ఫుటతి [5]పటునినాదః శుష్కవంశస్థలీషు ।
ప్రసరతి తృణమధ్యే లబ్ధవృద్ధిః క్షణేన
[6]గ్లపయతి [7]మృగవర్గం ప్రాంతలగ్నో దవాగ్నిః॥ 25

శ్లో॥ బహుతర ఇవ జాతః శాల్మలీనాం వనేషు
స్ఫురతి కనకగౌరః కోటరేషు ద్రుమాణామ్।
[8]పరిణతదలశాఖా నుత్పతన్ ప్రాంశువృక్షాన్
భ్రమతి పవనధూతః సర్వతోఽగ్ని ర్వనాన్తే॥ 26

---

1. పరుష, 2. జ్వలతి, 3. విద్ధ, 4. పర్వతాంతర్ధరీషు, 5. పటునినాదైః,6. క్షపయతి,
7. మృగయూథం, 8. పరిణవదలశాఖా దుత్పతత్యాశు వృక్షాత్.

పక్షి విశేషమని చెప్పినాడు. ఇది మాగ్రండ మెకమని కొన్ని నిఘంటువులు చెప్పినవి.) 23

క్రొత్తగా వికసించిన కుంకుమపువ్వువలె నిర్మలమైన సిందూరపు కాంతిగలదియును, ఝంఝూమారుతపు వేగముచే వెంటనే వేగమును పుంజుకొనినదియును, ఒడ్డున (అందుబాటులో ఉన్న) చెట్లకొమ్మలను, తీగలను ఆలింగనము చేసికొనవలెనను తొందరగలదియును అగు దావాగ్నిచేత అన్ని దిక్కుల యందలి భూములును కాల్చివేయబడినవి. 24

గాలిచేత అభివృద్ధిచెందిన దావానలము, పర్వతగుహలలో ధ్వనించుచున్నది. ఎండిన వెదురుగడలుగల ప్రదేశములయందు గడలను చీల్చుచు పేలుచున్నది. గడ్డికల ప్రదేశములమధ్య క్షణకాలములోనే అభివృద్ధి చెంది, వేగముగా ప్రసరించుచున్నది. ఒక ప్రాంతము నందంటుకొన్నదై దావాగ్ని, లేడిగుంపులను వ్యాకులపరచుచున్నది. 25

బూరుగుచెట్ల వనములలో ఎక్కువగా పుట్టినట్లు దావాగ్ని కనబడుచున్నది. చెట్ల తొర్రలలో కాంచన గౌరముగా (బంగారము-తెలుపు కలిసిన రంగుగా) కనబడుచున్నది. వాయువుచేత వీచబడినదై పండుటాకులును, కొమ్మలును గల ఎత్తైన వృక్షముల మీదికి ఎగురుచు అరణ్యప్రాంతములయం దన్నివైపుల సంచరించుచున్నది. 26

శ్లో॥ గజగవయమృగేన్ద్రా వహ్నిసన్తప్తదేహాః
సుహృదఇవ [1]సమేతా ద్వన్ద్వభావం విహాయ।
హుతవహపరిఖేదా దాశు నిర్గత్య కక్షా
ద్విపులపులినదేశా న్నిమ్నగా మాశ్రయన్తే॥ 27

శ్లో॥ కమలవనచితామ్బుః పాటలామోదరమ్యః
[2]సుఖసలిలనిషేకః సేవ్యచంద్రాంశు[3]హారః।
వ్రజతు తవ నిదాఘః కామినీభిః సమేతో
నిశి [4]సులలితగీతే హర్మ్యపృష్ఠే [5]సుఖేన॥ 28

ఇతి మహాకవి శ్రీకాళిదాసవిరచిత ఋతుసంహారకావ్యే
"గ్రీష్మవర్ణనం" నామ ప్రథమః సర్గః



1వ శ్లోకము

1. సమంతాత్, 2. సుఖసలిల, 3. జాలః, 4. సులలితగీతైః, 5. సుఖేన

దావాగ్నివ్యాప్తిచేత ఒళ్ళు మండిపోవుచుండుటవలన తమ మధ్య గల శత్రుభావమును విడిచివైచి, ఏనుగులు, గవయములు, సింహములు దావాగ్నితాపము కలిగిన కొండగుహలనుండి వేగముగా వెడలివచ్చి, స్నేహితులేమో అన్నట్లు కలిసిమెలిసి మెలగుచు విశాలమైన ఇసుకతిన్నెలుకల నదిని ఆశ్రయించుచున్నవి. 27

మనోహరమైన పాటను పాడుచున్న దానా! 1. కమలవనము చేత వ్యాపించిన నీళ్ళు కలిగినదియును, 2. పాటలపుష్పముల (కలిగొట్టపువ్వు) సుగంధముతో మనోహరమైనదియును, 3. సుఖమును కలిగించు స్నానము కలదియును, 4. సేవింపదగిన చంద్రకిరణములును 5. హారములును, పూలదండలును కలదియును, 6. కామినులతో కూడినదియును అగు ఈ వేసవికాలము రాత్రి వేళలయందు, మేడపైభాగము నందు నీకు సుఖమునిచ్చుచు గడుచుగాక. 28

ఇది మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము
నందు 'గ్రీష్మవర్ణనము' అను పేరుగల మొదటి సర్గమునకు
"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న" బిరుదాంచితుడైన
బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్యశర్మ
వెలయించిన ఆంధ్రానువాదము.

-o0o-



# ఋతుసంహారము

## "ప్రావృడ్వర్ణనము" (వర్షాకాలము) అను
## రెండవ సర్గము

# ఋతుసంహారమ్

## "ప్రావృడ్వర్ణనం"నామ
## ద్వితీయః సర్గః

అవతారిక : అథ క్రమప్రాప్తం వర్షాకాలం వర్ణయతి

శ్లో॥ సశీకరామ్భోధరమత్త[1]కుంజర
స్తటిత్పతాకో ఽ శనిశబ్దమర్దలః।
సమాగతో రాజవ [2]దుద్వహద్ద్యుతిః
ఘనాగమః కామిజనప్రియః ప్రియే॥ 1

శ్లో॥ నితాన్తనీలోత్పలపత్రకాన్తిభిః
క్వచి త్ప్రభిన్నాంజనరాశిసన్నిభైః।
క్వచి త్సగర్భప్రమదాస్తనప్రభైః
సమాచితం వ్యోమ ఘనైః సమన్తతః॥ 2

1. వారణః, 2. ఉన్నతధ్వనిః, ఉద్ధతద్యుతిః

# ఋతుసంహారము

## "ప్రావృడ్వర్ణనము" (వర్షాకాలము) అను రెండవ సర్గము

**అవతారిక:** తరువాత వరుసలో వచ్చు వర్షాకాలమును వర్ణించుచున్నాడు.

ఈ శ్లోకమునందు వర్షాకాలమును రాజుతో పోల్చి ఇరువురకుగల సమాన లక్షణములను చూపుచున్నాడు.

> ఓ ప్రియురాలా! నీటి తుంపురులుగల మేఘమే మత్తగజము (రాజు పక్షమున నీటితుంపురుల నెగజిమ్ము మేఘమువంటి భద్రగజము కలవాడు.) వర్షకాలమునకు మేఘమే పతాకము. (రాజు మెరుపువంటి పతాకము కలవాడు.) ఈ కాలమునకు పిడుగు శబ్దమే మద్దెలమోత. (రాజు సంగీత విషయమున పిడుగువంటి మద్దెల మోత కలవాడు.) కామిజనప్రియమైన ఇట్టి వర్షాకాలము రాజువలె వచ్చినది. **1**

> ఒకచోట మిక్కిలి నీలములైన నల్లకలువలరేకుల వంటి కాంతి కలవియును, మరియొకచోట కాటుకయొక్క రాశిని నూరినట్లు నిగనిగలాడుచున్నవియును, ఇంకొకచోట గర్భవతులైన స్త్రీల యొక్క స్తనముల కాంతివంటి కాంతి కలవియును అగు

శ్లో॥ తృషాకులై శ్చాతకపక్షిణాం కులైః
ప్రయాచితా స్తోయభరావలమ్బినః।
ప్రయాన్తి మన్దం [1]బహు[2]వారివర్షిణో
వలాహకాః శ్రోత్రమనోహరస్వనాః॥ 3

శ్లో॥ బలాహకా శ్చాశనిశబ్ద[3]మర్దలాః
సురేంద్రచాపం దధత స్తటిద్గుణమ్।
[4]సుతీవ్రధారాపతనోగ్ర[5]సాయకై
స్తుదన్తి చేతః [6]ప్రసభం ప్రవాసినామ్॥ 4

శ్లో॥ ప్రభిన్నవైదూర్యనిభై స్తృణాంకురైః
సమాచితా ప్రోత్థితకన్దలీదళైః।
విభాతి శుక్లేతరరత్నభూషితా
వరాంగనేవ క్షితి రింద్రగోపకైః॥ 5

---

1. నవ, 2. ధార, 3. భీషణాః, 4. సుతీక్ష్ణ, 5. సాయకాః, 6. ధ్వనిభిః

మేఘములచే ఆకాశము అన్నివైపులయందును వ్యాపింపబడి యున్నది. (ఆకాశమునందంతట మేఘములు వ్యాపించినవని భావము.) 2

దాహముగొన్న చాతకపక్షులసమూహముచేత నీటికై ప్రార్థింపబడినవై, 1. నీటి బరువుతో క్రిందికి దిగియున్నవియును, 2. బహుజలధారలను వర్షింపజాలినవియును, 3. ఆహ్లాదకరమైన శబ్దము కలవియును అగు మేఘములు ఆకాశమునందు నెమ్మది నెమ్మదిగా పయనించుచున్నవి. 3

1. పిడుగుపాటుశబ్దమే మృదంగశబ్దముగా కలవియును, 2. మెరుపే వింటినారిగా కలవియును, 3. ఇంద్రధనుస్సునే ధనుస్సుగా ధరించినవియును అగు మేఘములు, తమ వేగవంతములైన జలధారలనే తీక్ష్ణబాణపరంపరగాచేసి, ప్రవాసమునందున్న కాముకులయొక్క అంతఃకరణమును మిక్కిలి బాధించుచున్నవి. 4

1. మధ్యకు పగులగొట్టబడిన ఇంద్రనీలమణివంటి గడ్డిమొలకలతోను (నీలవర్ణము), 2. అంకురించిన కందళీ (ఏడాకుల అరటి చెట్టు) ఆకులతోను(లేతఆకుపచ్చరంగు), 3. ఇంద్రగోపకీటములతోను (ఆరుద్రపురుగులు) (ఎర్రరంగుతోను) భూమి వ్యాప్తమై నీలమరకత పద్మరాగాదిమణులతో అలంకరింపబడి, వెలుగొందు ఉత్తమ నాయికవలె ప్రకాశించుచున్నది. 5

శ్లో॥ సదా[1]మనోజ్ఞం స్వనదుత్సవోత్సుకం
[2]వికీర్ణవిస్తీర్ణకలాపశోభితమ్।
[3]ససమ్భ్రమాలింగన చుమ్బనాకులం
ప్రవృత్తనృత్యం కుల మద్య బర్హిణామ్॥ 6

శ్లో॥ [4]నిపాతయన్త్యః పరిత స్తటద్రుమా
ప్రవృద్ధవేగైః సలిలై రనిర్మలైః।
స్త్రియః [5]ప్రహృష్టాఇవ జాతవిభ్రమాః
ప్రయాన్తి నద్య స్త్వరితం పయోనిధిమ్॥ 7

శ్లో॥ [6]తృణోత్కరై రుద్గతకోమలాంకురైః
విచిత్ర[7]నీలై ర్హరిణీముఖక్షతైః।
వనాని [8]వైన్ధ్యాని హరన్తి మానసం
విభూషితా న్యుద్గత [9]పల్లవై ర్ద్రుమైః॥ 8

---

1. మనోజ్ఞ స్తనితోత్సుఖోత్సుకం, మనోజ్ఞాంబుదనాదసోత్సుకం, 2. విభాతి, 3. సవిభ్రమా
4. విపాటయన్త్యః 5. ప్రకామాః, సుదుష్టా, 6. తృణోద్గమైః, 7. లేఖైః, 8. రమ్యాణి,
9. పల్లవద్రుమైః.

ఈకాలమునందు నెమళ్ళగుంపు ఎల్లప్పుడును మనోహరమై, కేకలు వేయుచు, ఉత్సాహభరితమై, పురివిప్పుటవలన సుందరమై ప్రేమోద్రేకముతో ఆలింగనమును చేసికొనుచు, ముద్దులు పెట్టు కొనుచు, కంగారుతో నాట్యము చేయనారంభించినది. 6

(ఈ శ్లోకమునందు నదులను నాయికలతో పోల్చి, ఇరువురకును సామ్యమును చెప్పుచున్నాడు). నదీప్రవాహము బురదనీటితో వేగమును పుంజుకొనినది. (భర్తను కలియుటకై వేగముగా పరుగిడసాగిన నాయికవలెనున్నదని భావము.) నదులు తమ ప్రవాహవేగముతో ఒడ్డుననున్న చెట్లనన్నింటిని సమూలముగా కూలద్రోయుచు ముందుకు సాగుచున్నవి. (నాయిక స్వయముగా త్వరగా భర్తను కలువవలెను అను దురాశయముతో జాతి, కుల, బంధు, జనాభిమానములను కూలద్రోయుచు ప్రియుని వైపునకు ఉరకలు తీయుచున్నట్లే నదులును, విభ్రమముతో సముద్రము వైపునకు, వేగముగా పరుగెత్తుచున్నవని భావము.) 7

1.మృదువైన అంకురములు మొలిచిన, 2. విచిత్రమైన నీలవర్ణముకల 3. లేళ్ళనోళ్ళతో కొరకబడిన, గడ్డిబీడులతోను, చిగుళ్ళు మొలిచిన చెట్లతోను, వింధ్యపర్వతప్రాంతముననున్న వనములు మనోహరములై యున్నవి. 8

శ్లో॥ విలోలనేత్రోత్పలశోభితాననైః
మృగైః సమన్తా దుపజాతసాధ్వసైః।
సమాచితా [1]సైకతినీ, వనస్థలీ
సముత్సుకత్వం ప్రకరోతి చేతసః॥ 9

శ్లో॥ [2]సుతీక్ష్ణ ముచ్చై [3]ర్ధ్వనతాం [4]పయోముచాం
[5]ఘనాంధకారీకృత శర్వరీష్వపి।
తటిత్ప్రభాదర్శితమార్గభూమయః
ప్రయాన్తి రాగా దభిసారికాః స్త్రియః॥ 10

శ్లో॥ పయోధరై ర్భీమగభీరనిఃస్వనైః
[6]ధ్వనద్భి రుద్వేజితచేతసో భృశమ్।
కృతాపరాధానపి యోషితః ప్రియా
న్పరిష్వజన్తే శయనే నిరన్తరమ్॥ 11

శ్లో॥ విలోచనేన్దీవరవారిబిన్దుభిః
నిషిక్తబిమ్బాధరచారుపల్లవాః।
నిరస్తమాల్యాభరణానులేపనాః
[7]స్థితా నిరాశాః ప్రమదాః ప్రవాసినామ్॥ 12

---

1. శైవలిని, 2. అభీక్ష్ణం, 3. ధ్వనతా, ఘనతా, 4. పయోముచా, 5. ఘనాంధకారావృత, 6. తటిద్భిః, 7. కృతాః

చంచలములై, బెదురు చూపులుకల నల్లకలువలవంటి కళ్ళతో అలంకరింపబడిన ముఖములుకల, భయపడిన లేళ్ళతో నిండిన, నదీప్రాంతము, భూప్రాంతముకూడ మనస్సు నుల్లాసపరుచు చున్నవి. 9

మాటిమాటికి బిగ్గరగా ఉరుముచున్న మేఘములచేత దట్టముగా చీకటి అలముకొన్న వర్షాకాలపు ఆ రాత్రులయందు కూడ మెరుపుకాంతులచేత దారిని చూపబడినవారై, అభిసారికలగుస్త్రీలు ప్రియుని కలువవలెనను అనురాగముతో సంకేతస్థలములకు బయలుదేరి వెళ్లుచునేఉన్నారు. 10

భయంకరముగా గంభీరముగా ఉరుమునట్టి మేఘములచేతను (మెరుపు చేతను) మిక్కిలి భయపడిన మనస్సులుకల స్త్రీలు, (ఇతర స్త్రీలనుచూచుట మొదలగు) అపరాధములను చేసిన తమ ప్రియులను పక్కపైఉండి నిరవకాశముగా (గాఢముగా) కౌగిలించుకొనుచున్నారు. 11

నల్లకలువలవంటి కనులనుండి జాలువారిన నీటిచుక్కలచే తడుపబడిన దొండపండువంటి అందమైన క్రిందిపెదవియే చిగురాకువలె నున్న, వియోగ దుఃఖతలైన, ప్రవాసులయొక్క భార్యలు, తమకు ప్రియాసమాగమమువలన సంగమసుఖము కలుగునను ఆశలేనివారై, పూలదండలను, ఆభరణములను చందనాద్యను లేపనములను అలంకరించుకొనుటను మానిరి. (బింబాధరపల్లవము అను పదమునకు బింబపదముచేత ఎర్రతనమును, పల్లవము అను పదముచేత కోమలత్వమును సూచింపబడినవి). 12

శ్లో॥ [1]విపాణ్డురం కీట,రజ,స్తృణాన్వితం
భుజంగవ ద్వక్రగతిప్రసర్పితమ్।
ససాధ్వసై ర్భేకకులై [2]ర్నిరీక్షితం
ప్రయాతి నిమ్నాభిముఖం నవోదకమ్॥ 13

శ్లో॥ [3]విపత్రపుష్పాం నలినీం [4]సముత్సుకా
విహాయ భృంగాః శ్రుతిహారినిస్వనాః।
పతన్తి మూఢాః శిఖినాం ప్రనృత్యతాం
కలాపచక్రేషు నవోత్పలాశయా॥ 14

శ్లో॥ వనద్విపానాం నవ[5]నీరదస్వనైః
మదాన్వితానాం [6]ధ్వనతాం ముహు ర్ముహుః।
కపోలదేశా విమలోత్పలప్రభాః
సభృంగయూథై ర్మదవారిభి [7]శ్చితాః॥ 15

శ్లో॥ [8]సితోత్పలాభామ్బుదచుమ్బితోపలాః
[9]సమాచితాః ప్రస్రవణైః [10]సమన్తతః।
ప్రవృత్తనృత్యైః శిఖిభిః సమాకులాః
సముత్సుకత్వం జనయన్తి భూధరాః॥ 16

---

1. విపాండవం, 2. విలోకితం, 3. ప్రపుల్లపత్రాం, విపన్నపుష్పాం, 4. సముత్సుకాం, 5. తోయద, వారిద, 6. స్వనతాం, 7. శ్రితాః, 8. నీలోత్పలాభాంబుద, సతోయనమ్రాంబుద, 9. సుభూషితాః, 10. ఆపింగలైః.

తెల్లని రంగుగల పురుగులు, దుమ్ము, గడ్డిలతోకూడినదై, పాము నడకవలె వంకరలు తిరుగుచు సాగుచున్నదై, కప్పలచే చూడబడుచున్నదై, కొత్తనీరు, పల్లము ప్రాంతమునకు ప్రవహించుచున్నది. 13

సముత్సుకములై, శ్రుతిశుభముగా నినదించు, "ఇది కమలము, ఇది కమలము కాదు" అను జ్ఞానములేని, తుమ్మెదలు, వికసించిన పద్మమును వదిలి, "అదియే పద్మ"మను భ్రమచే పురివిప్పి నాట్యముచేయుచున్న నెమలిపింఛములపై పడుచున్నవి. 14

క్రొత్తనీటిని నింపుకొన్న మేఘములయొక్క ఉరుము శబ్దములను విని, మదించిన అడవి ఏనుగులు మరియొక గజము ఘీంకరించు చున్నదను భ్రమతో, మాటిమాటికి అరుచుచుండగా, నిర్మలమైన నల్లకలువల వంటి కాంతిగల, ఆ ఏన్గుల చెక్కిళ్ళు తుమ్మెదల సమూహము చేతను, మదజలధారల చేతను నిండియున్నవి. (గజములయొక్క మదజలధారల పరిమళమునకు పద్మములను విడిచి తుమ్మెదలు ఆ గండస్థలములపై ఉండిపోయినవని భావము.) 15

(వర్షము కురియునపుడు) తెల్లకలువలవంటి కాంతిగల తెల్లని మేఘములచేత ముద్దుపెట్టుకొనబడిన రాళ్ళు కలవియును, అన్నివైపులనుండి ప్రవహించు సెలయేరులు కలవియును, నాట్యము చేయనారంభించిన నెమళ్ళచేత, సమాకులములైన పర్వతములు మనస్సునకు ఔత్సుక్యమును కలిగించుచున్నవి. 16

శ్లో॥ కదంబ సర్జార్జున[1]కేతకీవనం
[2]వికంపయం [3]స్తత్కుసుమాధివాసితః ।
సశీకరామ్భోధరసంగశీతలః
సమీరణః కం న కరోతి సోత్సుకమ్ ॥ 17

శ్లో॥ శిరోరుహైః శ్రోణితటావలంబిభిః
కృతావతంసైః కుసుమైః సుగన్ధిభిః ।
స్తనైః [4]సుపీనై ర్వదనైః ససీధుభిః
స్త్రియో రతిం సంజనయన్తి కామినామ్ ॥ 18

శ్లో॥ తటిల్లతా శక్రధనుర్విభూషితాః
పయోధరా స్తోయభరావలమ్బినః ।
స్త్రియశ్చ కాంచీమణికుండలోజ్జ్వలా
హరన్తి చేతో యుగప త్ప్రవాసినామ్ ॥ 19

---

1. నీపకేతకీః, 2. ప్రకంపయన్, 3. అధివాసినః, 4. సహారైః

1. కదంబము (కడిమి) 2. సర్జ (అశ్వకర్ణము-మద్దిచెట్టు) 3. అర్జున ఏఱు మద్దిచెట్టు 4. కేతకి - మొగలి మొదలగు చెట్లున్న తోటను కంపింపజేయుచు, ఆయా చెట్లపూలచే సుగంధభరితమై, వర్షామేఘపు సంపర్కమువలన అందలి నీటి తుంపురులవలన చల్లనైన గాలి, ఏ పురుషుని ఉత్కంఠితుని చేయదు? (అందరిని ఉత్కంఠితులను చేయునని భావము.) **17**

పిరుదులవరకు వ్రేలాడు కేశపాశముచేతను, కర్ణావతంసములుగా ఉన్న, పరిమళభరితములగు పుష్పములచేతను, పూలదండలతో కూడిన స్తనములచేతను, మద్యగంధముతో నిండిన నోళ్ళచేతను, స్త్రీలు విలాసపురుషులకు రతియందు ప్రీతిని కలిగించుచున్నారు. **18**

ఇంద్రధనుస్సుచేత అలంకరింపబడిన మెరుపుతీగలును, నీటి బరువుచేత క్రిందికి దిగియున్న మేఘములును, మొలనూలు, వడ్డాణము, మణికుండలములు మొదలగు వివిధాభరణములతో చెన్నొందు సుందరీమణులగు స్త్రీలును, దేశాంతరములయందున్న జనుల మనస్సులను ఒక్కసారియే (హఠాత్తుగా) అపహరించు చున్నారు. (ప్రవాసిజనులకు తమతమ నాయికలు దగ్గరలేనందు వలన, ఇచ్చట ఆకర్షించినవారు పరకీయలే అని గ్రహింపవలెను). **19**

శ్లో॥ మాలాః కదంబనవకేసరకేతకీభి
రాయోజితాః శిరసి బిభ్రతియోషితో ఉ_ద్య।
కర్ణాన్తరేషు కకుభద్రుమ[1]మంజరీభి
[2]రిచ్ఛానుకూలరచితా నవతంసకాంశ్చ ॥ 20

శ్లో॥ కాలాగురుప్రచురచన్దనచర్చితాంగాః
పుష్పావతంససురభీకృతకేశపాశాః ।
శ్రుత్వా ధ్వనిం జలముచాం త్వరితం ప్రదోషే
శయ్యాగృహం గురుగృహా త్ప్రవిశన్తి నార్యః ॥ 21

శ్లో॥ కువలయదలనీలై రున్నతై స్తోయనమ్రైః
మృదుపవనవిధూతై ర్మన్దమన్దం చలద్భిః ।
అపహృత మివ చేత స్తోయదైః సేన్ద్రచాపైః
పథికజనవధూనాం [3]తద్వియోగక్షతానామ్ ॥ 22

1. మంజరీణాం, 2. శ్రోత్రానుకూల, 3. తద్వియోగాకులానామ్

ఈ వర్షాకాలమునందు కదంబపుష్పములను, నవకేసర పుష్పములను, క్రొత్త పొగడపూలను, మొగలిపూలను, మాలలు కట్టి, స్త్రీలు తలపై నలంకరించుకొనుచున్నారు. అట్లే కర్ణావతంసములుగా కకుభ-ఏఱుమద్ది, పూగుత్తులను యథేచ్ఛముగా చెవులలో ధరించుచున్నారు (ఇచ్చటినుండి శ్లోకములు వసంతతిలకావృత్తమునందు కూర్పబడినవి.) **20**

కాలాగురు (అగురు) అను సుగంధద్రవ్యముచేతను దట్టమైన చందనపు పూలచేతను ఒడలంతయు నిండినవారును, పూవులను అవతంసముగా చెవులలో పెట్టుకొనుటవలన తమకేశ పాశమును సురభిళముగా చేసికొన్నవారును అగు స్త్రీలు మేఘగర్జనమును విని, సాయంసంధ్యాసమయములయందు (రాత్రి ప్రారంభ కాలమున) అత్తమామల ఇంటిని విడిచి, శయ్యాగృహములోనికి ప్రవేశించుచున్నారు. **21**

నల్లకలువరేకువలె నల్లనివియును, ఆకాశమున ఎత్తుగా ఉన్నవియును, తమయందలి నీటిబరువువలన కొంచెము క్రిందికి దిగినవియును, పిల్లగాలులచేత నెమ్మదినెమ్మదిగా కదల్చ బడినవియును, ఇంద్రధనుస్సుతో కలిసియున్నవియును అగు మేఘములు ప్రియవియోగముచే విరహబాధనొందుచున్న బాటసారుల భార్యలయొక్క మనస్సులను అపహరించుచున్నవో అన్నట్లున్నది. (ఇచ్చటి నుండి శ్లోకములు మాలినీవృత్తమునందు కూర్పబడినవి.) **22**

శ్లో॥ ముదిత ఇవ కదమ్బై[1]ర్జాతపుష్పైః సమన్తా
త్పవనచలితశాఖైః శాఖిభి ర్నృత్యతీవ ।
హసితమివ విధత్తే సూచిభిః కేతకీనాం
నవసలిలనిషేకా[2]చ్ఛాన్తతాపో వనాన్తః ॥ 23

శ్లో॥ శిరసి వకులమాలాం మాలతీభిః సమేతాం
[3]వికసితనవపుష్పైర్యూథికాకుట్మలైశ్చ ।
వికచనవకదమ్బై కర్ణపూరం వధూనాం
రచయతి జలదౌఘః కాన్తవ త్కాల ఏషః ॥ 24

శ్లో॥ దధతి [4]వరకుచాగ్రై రున్నతై ర్హారయష్టిం
ప్రతనుసితదుకూలా న్యాయతైః శ్రోణిబిమ్బైః ।
నవజలకణసేకా దుద్గతాం రోమ[5]రాజీం
[6]లలితవలివిభంగైః మధ్యదేశై[7]శ్చ నార్యః ॥ 25

---

1. జాతి, 2.ఛిన్న తాపః, 3. కుసుమితనవపుష్పైః, 4. కుచయుగాగ్రైః, పృధుకుచాగ్రైః,
5. రాజిం, 6. త్రివలివలి విభంగైః, 7. దేశైస్తు

క్రొత్తనీరు వర్షరూపమున చిలకరింపబడుటవలన, వేసవివేడి తగ్గిన అరణ్యప్రాంతము, పూసిన కడిమిచెట్లచే ఆనందించు చున్నదో అన్నట్లును, గాలికి ఇటునటు ఊగు కొమ్మలుకల చెట్ల చేత నాట్యము చేయుచున్నదో అన్నట్లును, మొగలిపూవుల ముళ్ళతో నవ్వుచున్నదో అన్నట్లును, కనబడుచున్నది. 23

మేఘపంక్తులుకల ఈ వర్షాకాలము, జాజిపూవులతోకూడిన పొగడదండలతోను, వికసించిన క్రొత్త పూలతోకూడిన యూథికా (అడవిమొల్ల) పుష్పముల దండలతోను ప్రియునివలె, స్త్రీలయొక్క తలలపై అలంకరించుచున్నది. వికసించిన క్రొత్త కదంబ పుష్పములతో కర్ణావతంసమును ఏర్పరచుచున్నది. 24

25. స్త్రీలు, ఉన్నతములును, వర్తులములును (గుండ్రని) అగు కుచముల అగ్రభాగమునందు ముత్యముల హారములను, విశాలములైన పిరుదులపై సన్నని, తెల్లని పట్టుబట్టలను, సుందరములైన వళులుకల (పొట్టమీద ఉండు ముడతలు) నడుములపై, కొత్త నీటిజల్లువలన మొలిచిన రోమరాజిని ధరించుచున్నారు. 25

A.C. No. 40326

శ్లో॥ నవజలకణ[1]సంగా చ్ఛీతతా మాదధానః
కుసుమభరనతానాం [2]లాసకః పాదపానామ్ ।
జనిత[3]రుచిరగన్ధః కేతకీనాం రజోభిః
[4]పరిహరతి నభస్వా న్ప్రోషితానాం మనాంసి ॥ 26

శ్లో॥ [5]జలధరవినతానా మాశ్రయో౽ స్మాక ముచ్చై
రయ మితి జలసేకై స్తోయదా స్తోయనమ్రాః ।
అతిశయపరుషాభి ర్గ్రీష్మవహ్నేః శిఖాభిః
సముపజనితతాపం హ్లాదయన్తీవ విన్ధ్యమ్ ॥ 27

శ్లో॥ బహుగుణ రమణీయః [6]కామినీచిత్తహారీ
తరువిటపలతానాం బాంధవో నిర్వికారః ।
జలదసమయ [7]ఏష [8]ప్రాణినాం ప్రాణభూతో
దిశతు తవ హితాని ప్రాయశో వాంఛితాని ॥ 28

ఇతి మహాకవి శ్రీకాళిదాసవిరచితే ఋతుసంహారకావ్యే
"ప్రావృడ్వర్ణనం"నామ. ద్వితీయః సర్గః

---

1. సేకాత్, 2. లాలసః, నాశకః, 3. సురభి, 4. వ్యవహరతి, ఉపహరతి,
5. జలభరనమితానాం, 6. యోషితాం, 7. ఏషాం, 8. ప్రాణినః

క్రొత్తనీటికణములను తనలో కలుపుకొని చల్లనిదై, పుష్పభారముచే వంగిన చెట్లతో చెలిమిచేసి, మందగతియై, మొగలిపూలపుప్పొడి చేత మనోహరమైన సుగంధముకల వాయువు, దూరదేశముల యందున్న బాటసారులమనస్సులను పరిహరించుచున్నది. **26**

"ఉన్నతుడైన ఈ వింధ్యాద్రి, నీటి బరువుతో క్రిందికివంగిన మాకు (ఆశ్రయుడు) ఆధారభూతుడు అగుచుటన్నాడు" అను కారణము వలన, వేసవికాలపు దావాగ్నిజ్వాలచే పరితపింపజేయబడిన ఈ వింధ్యాద్రిని, జలభారముతో వంగిన మేఘములు, తమ జలధారలతో తడిపి, అతని అధికగ్రీష్మ తాపమును ఉపశమింప జేయుచున్నవో అన్నట్లు, దానిపై వర్షించుచున్నవి. (ఉపకారమును పొందినవాడు, తన కుపకారము చేసినవాడు ఆపదలోనున్నపుడు ప్రత్యుపకారముచేయుట సహజమే కదా!) **27**

1. అనేకములైన (తాపోపశమన) గుణములచేత సుందరమును 2. స్త్రీలయొక్క మనస్సులను హరించునదియును, 3. చెట్ల కొమ్మలు, తీగలు మొదలగువానిని (చిగురింపజేయు) బంధువును 4. ఎట్టి వికారమును లేనిదియును, 5. జీవులకు ప్రాణభూత మును అగు వర్షాకాలము నీకు అధికముగా కోర్కెలను తీర్చి మేలును కలిగించు గాక. **28**

ఇది మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము
నందు "ప్రావృడ్వనర్ణనము(వర్షాకాలము)" అను పేరుగల రెండవ
సర్గమునకు "ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"
బిరుదాంచితుడైన బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి
సుబ్రహ్మణ్యశర్మ వెలయించిన ఆంధ్రానువాదము.



# ఋతుసంహారము

## "శరద్వర్ణనము" అను

## మూడవ సర్గము

# ఋతుసంహారమ్

## "శరద్వర్ణనం"నామ
## తృతీయః సర్గః

అవతారిక :  అథ క్రమప్రాప్తం శరత్కాలం వర్ణయతి.

శ్లో॥ కాశాంశుకా వికచపద్మమనోజ్ఞవక్త్రా
సోన్మాదహంసరవనూపురనాదరమ్యా ।
ఆపక్వశాలి [1]రుచిరా [2]తనుగాత్రయష్టిః
ప్రాప్తా శర న్నవధూ రివ [3]హారిరూపా ॥ 1

---

1. లలితా, 2. నత, 3. రమ్యరూపా

# ఋతుసంహారము

## "శరద్వర్ణనము" అను
## మూడవ సర్గము

అవతారిక : తరువాత వరుసగా వచ్చు శరత్కాలమును వర్ణించుచున్నాడు.

(ఈ ఋతువును నాయికతో పోల్చి, ఇరువురకును సామ్యమును చెప్పుచున్నాడు.)

కాశపుష్పమునే (రెల్లుపూవు) వస్త్రముగాకలదియును (నాయిక రెల్లుపూవువంటి వస్త్రమును ధరించినది), వికసించిన పద్మమే ముఖముగా కలదియును (నాయికాపక్షమున వికసించిన పద్మమువంటి సుందరమైన ముఖముకలది), మదమరాళముల కూతయే మనోహరమైన అందెలశబ్దముగా కలదియును (నాయికాపక్షమున మదమరాళముల కూతవలెమోగు అందెల రవళిచే అందమైనదై) అన్ని దిశలయందును బాగుగా పండిన శాలిధాన్య (వరి) కాండమే అందమైన సన్నని శరీరముగా కలదియును (నాయికా పక్షమున బాగుగా పండిన వరికాడవంటి

శ్లో॥ కాశై ర్మహీ, శిశిరదీధితినా రజన్యో,
హంసై ర్జలాని సరితాం, కుముదైః సరాంసి ।
సప్తచ్ఛదైః కుసుమభారనతై ర్వనాన్తాః,
శుక్లీకృతా న్యుపవనాని చ మాలతీభిః ॥ 2

శ్లో॥ చ[1]ంచన్మనోజ్ఞశఫరీరశనాకలాపాః
పర్యన్తసంస్థిత సితాణ్డజ[2]పంక్తిహారాః ।
నద్యో విశాల[3]పులినాన్తనితమ్బబిమ్బాః
మన్దం ప్రయాన్తి సమదాః ప్రమదా ఇవాద్య॥ 3

1. వనా, 2. భక్తి, 3. పులినోరు

సన్నని శరీరముకలది) అగు సుందరశరీరముకల శరత్కాలము క్రొత్త వధువువలె సమీపించినది. (ఇచ్చటి నుండి శ్లోకములు వసంతతిలకావృత్తమునందు కూర్చబడినవి). 1

కాశ (రెల్లు) పుష్పములచేత భూమియును, చంద్రునిచేత రాత్రులును, హంసలచేత నదీజలములును, కలువలచేత చెరువులును, పుష్పభారముచేత వంగిన ఏడాకుల అరటిచెట్లును, మాలతీపుష్పములచేత తోటలును, ఇట్లే అరణ్యప్రాంతము లన్నియు తెల్లగా చేయబడినవి. 2

3. (శరత్కాలమునందలి నదులను మదవతులతో పోల్చి, ఇరువురకును సామ్యమును ఇందు చెప్పినాడు).
కదలాడుటవలన సుందరముగా కనిపించు చేప అను మొలనూలు కలదై, (నాయికా పక్షమున కదలుటచే అందముగా కనిపించు చేపవంటి మొలనూలు కలదై) ప్రక్కన దగ్గరగా కూర్చొనియున్న సితాండజములే (హంసలే) హారముగాకలదియై (నాయికా పక్షమున ప్రక్కనేఉన్న హంసలవంటి తెల్లనిహారము కలదై) నదులయందలి విశాలపులినములే (ఇసుకతిన్నెలే) పిరుదులుగా కలదై, (నాయికాపక్షమున పులినములవంటి విశాలమైన పిరుదులుకలది) యౌవనమదగర్వితలైన ప్రమదల (స్త్రీల) వలె నెమ్మదినెమ్మదిగా నదులు ప్రవహించుచున్నవి. (వర్షాకాలములో గట్లనొరసి, చెట్లను కూల్చు వేగముతో ప్రవహించిన నదులు నేడు నీటిమట్టము, ప్రవాహవేగము తగ్గి, ప్రశాంతముగా ప్రవహించుచున్నవని భావము). 3

శ్లో॥ వ్యోమ క్వచి ద్రజతశంఖమృణాలగౌరైః
[1]పీతామ్బుభి ర్లఘుతయా శతశః ప్రయాతైః ।
[2]సంలక్ష్యతే పవనవేగచలైః పయోదైః
రాజేవ [3]చామరవరై [4]రుపవీజ్యమానః ॥ 4

శ్లో॥ భిన్నాంజనప్రచయకాన్తి నభో మనోజ్ఞం
బంధూకపుష్ప[5]నికరై రుచిరా చ భూమిః ।
వప్రాశ్చ [6]చారుకమలావృతభూమిభాగాః
[7]ప్రోత్కణ్ఠయన్తి న మనో భువి కస్య యూనః? ॥ 5

శ్లో॥ మన్దానిలాకులిత[8]చారుమనోజ్ఞశాఖః
పుష్పోద్గమప్రచయకోమలపల్లవాగ్రః ।
మత్తద్విరేఫపరిపీతమధుప్రసేక
శ్చిత్తం విదారయతి కస్య న కోవిదారః ॥ 6

---

1. వ్యక్తాంబుభిః, త్యక్తాంబుభిః, 2. ఉత్ప్రేక్ష్యతే, 3. చామరశతైః, 4. అపివీజ్యమానః,
5. రజసారుణితా, రుచితారుణతా, 6. పక్వకలమా, కలమావృత, 7. ఉత్కంఠయన్తి,
8. చారువిశాల, చారుతరాగ్ర.

తమలోని నీటిని వర్షాకాలమునందు వర్షించి, విడుచుటవలన వెండి, శంఖము, తెల్లతామరతూడులవలె తెల్లనై, శరీరపు తేలికతనముతో గాలితాకిడికి వందలకొలది ముక్కలుగా విడిపోయి, మేఘములు ఆకాశమునం దొక భాగమున నుండుట వలన ఆ మేఘముల ఉనికిచే, శ్రేష్ఠములైన చామరములచే వీచబడుచున్న రాజువలె ఒకచోట ఆకాశము కనబడుచున్నది. 4

కాటుక నూరబడిన ప్రదేశమువలె నల్లగా నిగనిగలాడుచు కనబడుచున్న ఆకాశము అందముగా కనబడుచున్నది. బంధూక (మంకెన) పుష్పములచే ఎర్రవారిన భూమియును, సుందరములైన కమలములతో పరవబడిన ప్రాకారములును ఈ భూమియందు ఏ యువకుని మనస్సును ఉత్కంఠ పరుపవు? (అందరిని ఉత్సాహింపజేయునని భావము). 5

మెల్లనైన గాలిచే కదల్పబడిన అందమైన కొనకొమ్మకలదియును, పుష్పాధిక్యముతో కూడిన కోమలములైన పల్లవములు (చిగురాకులు) కలదియును, మదించిన తుమ్మెదలచేత బాగుగా త్రాగబడిన మకరందప్రవాహము (ప్రసేకము) కలదియును అగు కొండగోగుచెట్టు ఎవని మనస్సును (మదనతాపముతో) చీల్చివేయదు? (అందరిని మదనపీడితులను చేయునని భావము.) 6

శ్లో॥ తారాగణప్రవరభూషణ ముద్వహన్తీ
[1]మేఘావరోధపరిముక్తశశాంకవక్త్రా ।
జ్యోత్స్నాదుకూల మమలం రజనీ దధానా
వృద్ధిం ప్రయా త్యనుదినం ప్రమదేవ బాలా ॥ 7

శ్లో॥ కారణ్డవాననవిఘట్టితవీచిమాలాః
కాదంబసారస[2]కులాకుల తీరదేశాః ।
కుర్వన్తి హంసవిరుతైః పరితో జనస్య
ప్రీతిం [3]పరాం కమలరేణువృతా స్తటిన్యః ॥ 8

శ్లో॥ నేత్రోత్సవో హృదయహారి మరీచిమాలః
ప్రహ్లాదకః శిశిరశీకరవారివర్షీ ।
పత్యు ర్వియోగవిషదిగ్ధశరక్షతానాం
చన్ద్రో దహ త్య[4]నుదినం తను మంగనానామ్ ॥ 9

---

1. మేఘోపరోధ, 2. చయాకుల, 3. సరోరుహరజోఽరుణితాశ్చవద్యః, సరోరుహరజోఽరుణితా స్తటిన్యః, 4. అతితరాం

(రాత్రిని స్త్రీతో పోల్చి, ఇరువురకు సామ్యమును సాధించుచున్నాడు.) నక్షత్రగణమే ఉత్తమ భూషణముగాకలదియును (స్త్రీ పక్షమున నక్షత్రగణమువంటి ఉత్తమ భూషణమును ధరించినది), మేఘములవలన ఏర్పడిన అవరోధము (ఆటంకము) నుండి వెలువడిన చంద్రుడే ముఖముగా కలదియును (స్త్రీపక్షమున మేఘముల వంటి మేలిముసుగునుండి బయటపడిన చంద్రముఖి), నిర్మలమైన వెన్నెలయే వస్త్రముగా కలదియును, (స్త్రీపక్షమున వెన్నెలవంటి శుభ్రమైన వస్త్రముకలది) అగు రాత్రి ప్రమద (మదవతియగు స్త్రీవలె) దినదినాభివృద్ధి నందుచున్నది. 7

కారండవము (కన్నెలేడిపక్షి) యొక్క ముక్కుతో విరుగగొట్టబడిన అలల వరుసలు కలదియును, కాదంబ (కలహంసలయొక్క) సారసపక్షులయొక్క సమూహముచేత గట్టు ప్రాంత మంతయు కోలాహలముగా ఉన్న, కమలముల పుప్పొడిచే ఎఱ్ఱబారిన నదులు, అన్నివైపులనుండి హంసల కూతలచేత లోకులకు ప్రీతిని కలిగించుచున్నవి. 8

నేత్రముల కుత్సవమును కల్గించునట్టి, మనస్సును హరించునట్టి కిరణములు కలవాడును, ప్రహ్లాదకుడును (మిక్కిలి ఆనంద ప్రదాతయును), చల్లని మంచుతుంపురులను వర్షించువాడును అగు చంద్రుడు, భర్తృవియోగము అను విషపు బాణములచే కొట్టబడిన శరీరములుకల స్త్రీలను (మదన తాపముతో) మిక్కిలి దహించుచున్నాడు. 9

శ్లో॥ ఆకమ్పయ న్ఫలభరానతశాలిజాలా
నానర్తయం [1]స్తరువరా న్కుసుమావనమ్రాన్ ।
[2]ఉత్ఫుల్లపంకజవనాం నలినీం విధున్వ
న్యూనాం మన [3]శ్చలయతి ప్రసభం నభస్వాన్॥ 10

శ్లో॥ సోన్మాదహంసమిథునై రుపశోభితాని
స్వచ్ఛాని ఫుల్లకమలోత్పలభూషితాని ।
[4]మన్దప్రభాత [5]పవనాహతవీచిమాలా
న్యుత్కణ్ఠయన్తి [6]సహసా హృదయం సరాంసి ॥ 11

శ్లో॥ నష్టం [7]ధను ర్బలభిదో జలదోదరేషు
సౌదామినీ స్ఫురతి [8]నాద్య వియత్పతాకా ।
ధున్వన్తి పక్షపవనైః న నభో బలాకాః
పశ్యన్తి నో న్నతముఖా గగనం మయూరాః ॥ 12

---

1. కురవకాన్, 2. ప్రోత్ఫుల్ల, 3. స్థలయతి, మదయతి, 4. మందంప్రభాత, మందప్రచార, 5. పవనోద్ధత, పవనోద్గత, 6. హృదయం ప్రసభం, 7. ధను ర్బలభిదో, 8. నాపి.

పంటబరువుతో వంగిన వరిమొక్కలను కంపింపజేయుచును, పుష్పభారముతో బాగుగా వంగిన పెద్దచెట్లను నర్తింపజేయుచును (దీనివలన పవనముయొక్క మాంద్యము సూచింపబడినది), తామరపూలను వికసింపజేసిన నళినిని (తామరతీగను) కుదిపి వేయుచును (దీని వలన ఆ వాయువునకు చల్లదనము, పరిమళము కలిగినవని భావము.) వాయువు, యువకులయొక్క మనస్సులను మిక్కిలి చలింపజేయుచున్నది. 10

మదమరాళదంపతులచే అలంకరింపబడినవియును, నిర్మలములై వికసించిన పద్మములచేతను, నీలోత్పలములచేతను శోభించు చున్నవియును, మెల్లని ప్రభాతపవనములచేత ఉద్భవించుచున్న అలలు కలవియును అగు సరోవరములు జనులయొక్క హృదయములను ఉత్కంఠాభరితములుగా చేయుచున్నవి. 11

నే డీశరత్కాలమునందు మేఘములలో (వర్షాకాలమునందు కనిపించిన) ఇంద్రధనుస్సు నష్టమైపోయినది (కనబడుట లేదు). ఆకాశమునకు పతాకవంటి మెఱపుతీగ ప్రస్తుతము మెఱియుటలేదు. బలాకలు (తెల్లకొక్కెర పక్షులు) తమరెక్కల గాలులతో ఆకాశమును కంపింపజేయుటలేదు. మేఘములను చూడగోరిన నెమళ్ళు ముఖమును పైకెత్తి, ఆకాశమును చూచుటలేదు. 12

శ్లో॥ నృత్యప్రయోగరహితాన్ శిఖినో విహాయ
హంసా నుపైతి మదనో మధురప్రగీతాన్।
[1]త్యక్త్వా కదమ్బకుటజార్జునసర్జనీపా
న్సప్తచ్ఛదా నుపగతా కుసుమోద్గమశ్రీః ॥ 13

శ్లో॥ శేఫాలికాకుసుమ [2]గంధమనోహరాణి
స్వస్థస్థితాణ్డజ[3]కులప్రతినాదితాని ।
పర్యన్తసంస్థితమృగీనయనోత్పలాని
ప్రోత్కణ్ఠయ న్త్యుపవనాని మనాంసి పుంసామ్ ॥ 14

శ్లో॥ కహ్లార పద్మ[4]కుముదాని [5]ముహు ర్విధున్వన్
తత్సంగమా దధికశీతలతా [6]ముపేతః ।
[7]సోత్కాం కరోతి వనితాం పవనః ప్రభాతే
పత్రాన్తలగ్న[8]తుహినాంబువిధూయమానః ॥ 15

---

1. ముక్త్వా, 2. రాగ, 3. గణ, 4. కుసుమాని, 5. ముదా, 6. ఉపేత్య,
7. ఉత్కంఠయన్త్యతితరాం, 8. తుహినాని హరం స్తరూణామ్.

మన్మథుడు నాట్యప్రయోగమును మానిన నెమళ్ళను విడిచిపెట్టి, మధరముగా గానముచేయు హంసలవద్దకు చేరినాడు. అట్లే పుష్పలక్ష్మి, కదంబము (కడపచెట్టు); కుటజము-(కొండమల్లె), అర్జునము, సర్జము (సాలవృక్షము), నీపము (కడిమిచెట్టు)లను విడిచిపెట్టి, ఏడాకుల అరటిచెట్లను చేరినది. 13

శేఫాలికా (నల్లవావిలి) పుష్పముల వాసనచే సుందరములును, వేసవికాలమునందు ఎండ, దావానలతాపము మొదలగు తాపములు లేనందువలన ప్రశాంతముగా కూర్చొనియున్న కోకిల మొదలగు పక్షులకూతలతో ప్రతిధ్వనించుననియును, ప్రక్కన ఉన్న లేళ్ళ కన్నులు అను నల్లకలువలు కలవియును అగు ఉపపవనములు జనుల మనస్సులను సోత్కంఠములుగా చేయుచున్నవి. 14

కల్హారము (ఎరుపు తెలుపు రంగులుకల సుగంధభరితమైన పద్మము) సౌగంధికము, పద్మము, తెల్లకలువ మొదలగు పుష్పములను కంపింపజేయుచు, పుష్పముల స్పర్శచేత మిక్కిలి చల్లనిదై, రేకుల అంచుకంటుకొనియున్న మంచుచుక్కలను కదిలించుచు, వాయువు, ప్రభాతసమయమునందు జనులను మిక్కిలి ఉత్కంఠితులను చేయుచున్నది. 15

శ్లో॥ సమ్పన్న శాలినిచయావృతభూతలాని
[1]స్వస్థస్థితప్రచురగోకులశోభితాని ।
హంసైః [2]ససారసకులైః ప్రతినాదితాని
సీమాన్తరాణి జనయన్తి నృణాం ప్రమోదమ్ ॥ 16

శ్లో॥ హంసై ర్జితా సలలితా గతి రంగనానా
మమ్భోరుహై ర్వికసితై ర్ముఖచన్ద్రకాన్తిః ।
నీలోత్పలై ర్మదకలాని [3]విలోకితాని
భ్రూవిభ్రమాశ్చ [4]రుచిరా స్తనుభి స్తరంగైః ॥ 17

శ్లో॥ శ్యామాలతాః కుసుమభార నతప్రవాళాః
స్త్రీణాం హరన్తి [5]ధృతభూషణబాహుకాన్తిమ్ ।
[6]దన్తావభాసవిశదస్మిత [7]చన్ద్రకాన్తిం
[8]కంకేళిపుష్ప[9]రుచిరా నవ[10]మాలతీ చ ॥ 18

శ్లో॥ కేశా న్నితాన్త ఘననీలవికుంచితాగ్రా
నాపూరయన్తి వనితా నవమాలతీభిః ।
కర్ణేషు చ [11]ప్రవరకాంచన[12]కుట్మలేషు
నీలోత్పలాని [13]వివిధాని [14]నివేశయన్తి ॥ 19

---

1. సుస్థ, 2. చ సారస, 3. విలోచనాని, 4. సరితాం, 5. భృత, 6. దంతేవిభాస, 7. వస్త్రకాన్తిం, 8. సాశోక, 9. రుచితా, 10. నవమాలికాచ, 11. ప్రచుర, ప్రచల, 12. కుండలేషు, 13. వికచాని, 14. నివేశయన్తే

బాగుగా నీరు పెట్టబడి, ఏపుగా పెరిగిన వరిపంటతో కప్పబడిన భూభాగములును, జంకుగొంకులేక స్థిరముగా కూర్చొనియున్న పెక్కు ఆలమందలతో శోభించునవియును, సారసపక్షులతోకూడి హంసబృందముల కూతలతో ప్రతిధ్వనించునవియును అగు గ్రామసీమలు మానవుల కానందము నొనగూర్చుచున్నవి. 16

ముత్తైదువలయొక్క అందమైన నడకలను హంసలు జయించినవి. స్త్రీలయొక్క ముఖచంద్రకాంతిని వికసించిన పద్మములు జయించినవి. మత్తుచే మధురములైన వారి చూపులను నల్లకలువలు జయించినవి. అందమైన వారి కనుబొమల విలాసమును అట్లే సూక్ష్మములైన చిన్న అలలు గెలిచినవి. 17

పూలబరువుచే వంగిన చిగురాకులుకల, ఆకుపచ్చని రంగుగల తీగలు, ఆభరణములను ధరించిన స్త్రీలయొక్క బాహువులయొక్క కాంతిని హరించుచున్నవి. దంతములయొక్క కాంతితో ఇంకను నిర్మలమై ప్రకాశించు నవ్వు అను చంద్రకాంతిని, అశోక పుష్పములును, నవమాలతీపుష్పములును హరించినవి. 18

దట్టమైన మేఘమువలె మిక్కిలి నీలములును, వంకరలు తిరిగినవి యును, అందువలన శ్రేష్ఠములును అయిన కేశపాశమును స్త్రీలు నవమాలతీకుసుమములతో నింపి, అలంకరించుకొనుచున్నారు. శ్రేష్ఠములైన బంగారు దుద్దులుకల చెవులమీద వివిధములైన, విచిత్రములైన నల్లకలువలు మొదలగు పుష్పములను వ్రేలాడవేయుచు, కర్ణావతంసములుగా ధరించుచున్నారు. 19

శ్లో॥ హారైః సచన్దనరసైః స్తనమణ్డలాని
శ్రోణీతటం సువిపులం రశనాకలాపైః ।
పాదామ్బుజాని [1]కలనూపురశేఖరై శ్చ
నార్యః ప్రహృష్టమనసో ఽద్య విభూషయన్తి ॥ 20

శ్లో॥ స్ఫుటకుముదచితానాం రాజహం[2]సస్థితానాం
[3]మరకతమణిభాసా వారిణా భూషితానామ్ ।
శ్రిత మతిశయరూపాం వ్యోమ తోయాశయానాం
వహతి విగతమేఘం చన్ద్రతారావకీర్ణమ్ ॥ 21

శ్లో॥ శరది [4]కుమద[5]సంగా ద్వాయవో వాన్తి శీతా
[6]విగతజలదబృందా దిగ్విభాగా మనోజ్ఞాః ।
విగతకలుషమమ్బు [7]శ్యానపంకా ధరిత్రీ
విమ౽కిరణచన్ద్రం వ్యోమ తారావిచిత్రమ్ ॥ 22

---

1. వర, 2. సాశ్రితానామ్, 3. మరకతమణిభాసాం వారిణాం భూషితాని,
4. కుసుమ, 5. తోయాత్, 6. విశద, 7. శ్యామపంకా.

హర్షపరవశలైన స్త్రీలు, నే డీశరత్కాలమునందు తమ స్తన మండలములను చందనద్రవముతోను, హారములతోను, విశాలమైన తమ పిరుదుభాగమును (బంగారు) మొలనూళ్ళతోను, చరణ కమలములను అవ్యక్తమధురముగా ధ్వనించు ఉత్తమములైన మంజీరములతోను (అందెలతో) అలంకరించుకొనుచున్నారు. 20

మేఘములులేని, చంద్రుడు, తారాగణములతో వ్యాప్తమైన ఆకాశము, వికసించిన తెల్లకలువలును, రాజహంసలును కలదియును, మరకతమణివంటి కాంతిగల నీటితో శోభిల్లునదియును అగు చెరువుయొక్క సౌందర్యమును వహించుచున్నది. (ఇచ్చటి నుండి శ్లోకములు మాలినీవృత్తమునందు కూర్చబడినవి.) 21

శరత్కాలమునందు కలువల సంపర్కముచే వాయువులు చల్లగా వీచుచున్నవి. మేఘముల అవరోధము లేకుండుటచేత దిక్కుల ప్రాంతము లన్నియును సుందరముగా (స్పష్టముగా) కనబడుచున్నవి. నీరు తేటబడి, నిర్మలముగా ఉన్నది. బురద ఎండుటవలన భూమి సుగమముగా ఉన్నది. ఆకాశముకూడ నిర్మలములైన కిరణములుగల చంద్రునిచేతను, తారాగణము చేతను విచిత్రముగా ఉన్నది. 22

శ్లో॥ దివసకరమయూఖై ర్బోధ్యమానం ప్రభాతే
వరయువతిముఖాభం పంకజం జృమ్భతే ఽద్య ।
కుముదమపి గతేఽస్తం [1]లీయతే చన్ద్రబిమ్బే
హసిత మివ వధూనాం ప్రోషితేషు ప్రియేషు ॥ 23

శ్లో॥ అసితనయనలక్ష్మీం లక్షయి త్వోత్పలేషు
క్వణితకనకకాంచీం మత్తహంసస్వనేషు ।
అధరరుచిరశోభాం బన్ధుజీవే ప్రియాణాం
పథికజన ఇదానీం రోదితి భ్రాన్తచిత్తః ॥ 24

శ్లో॥ స్త్రీణాం [2]విహాయ వదనేషు శశాంక[3]లక్ష్మీం
[4]కామం చ హంసవచనం మణినూపురేషు ।
బంధూ క [5]కాన్తి మధరేషు మనోహరేషు
క్వాపి ప్రయాతి సుభగా శరదాగమశ్రీః ॥ 25

1. మ్లాయతే లీలయా చంద్రబింబే, 2. నినాయ, 3. లక్ష్మీః, 4. హాస్యే విశుద్ధవదనే కుముదాకర శ్రీం, హాస్యేవిశుద్ధవదనే కుముదాకరశ్రీః, 5. కాంతిః.

ప్రాతఃకాలమునందు ఉత్తమస్త్రీయొక్క ముఖమువంటి కాంతికల పద్మము సూర్యకిరణములచే వికసించుచున్నది. చంద్రబింబమస్త మింపగానే కలువపూవుకూడ భర్తలు దూరదేశములయందుగల స్త్రీల నవ్వువలె లీనమై (ముకుళించుకొని) పోవుచున్నది. 23

తమ ప్రేయసుల కాటుకకళ్ళలోఉన్న నల్లని సౌందర్యశోభను నీలోత్పలముల (నల్లకలువ) యందును, మ్రోగుచున్న బంగారు మొలతాటి శబ్దమును మదమరాళముల కూతలయందును, అధరములయొక్క (క్రింది పెదవియొక్క) సౌందర్యమును బంధూక పుష్పములయందును (మంకెనపూలయందును) చూచి, శరత్కాలమునందు ప్రియురాండ్రకు దూరమైన బాటసారులు, భ్రాంతచిత్తులై రోదించుచున్నారు. 24

శరత్కాలపురాక అను శ్రీ (లక్ష్మి లేక శోభ) చంద్రునియొక్క శోభను స్త్రీలముఖములందును, మిక్కిలి రమణీయమైన హంసల మాటను(కూతను)-మణులు పొదిగిన నూపురముల (అందెల) యందును, మంకెనపూల కాంతిని-సుందరములైన క్రింది పెదవులయందును విడిచిపెట్టి, ఎక్కడికో వెళ్ళిపోవుచున్నది. (దీనితో హేమంతఋతువు రాబోవుచున్నదని సూచింపబడినది. ఈ శ్లోకము వసంతతిలకావృత్తమునందు కూర్పబడినది.) 25

శ్లో॥ వికచకమలవక్త్రా ఫుల్లనీలోత్పలాక్షీ
[1]వికసిత నవకాశశ్వేతవాసో వసానా ।
కుముదరుచిర[2]కాన్తిః కామినీ వోన్మదేయం
[3]ప్రతిదిశతు శర ద్వ శ్చేతసః ప్రీతి[4]మగ్ర్యామ్ ॥ 26

ఇతి మహాకవి శ్రీకాళిదాసవిరచితే ఋతుసంహారకావ్యే
“శరద్వర్ణనం”నామ తృతీయః సర్గః



11 & 21 శ్లోకములు

1. వికసితనవకాశా సంకులాలంబివస్త్రా, వికసితనవకాశా వ్యాకులాలంబివాసా,
2. వాసా, 3. పరిదిశతు, ఉపదిశతు, 4. మగ్ర్యమ్.

శరత్కాలమును స్త్రీతో పోల్చి, ఇరువురకు సామ్యమును చూపుచున్నాడు. వికసించిన కమలమే ముఖముగా కలదై (స్త్రీ పక్షమున విచ్చిన కమలములవంటి ముఖముకలదై), విరిసిన నల్ల కలువలే కనులుగా కలదై (విచ్చిన కల్లకలువలవంటి కన్నులు కలదై), విరిసిన క్రొత్త రెల్లుపూవే తెల్లని వస్త్రముగా కలదై, (స్త్రీగా వికసించిన రెల్లుపూవువంటి తెల్లని వస్త్రమును ధరించినదై) కుముదముతో (కలువతో) సమానమైన సుందరకాంతికలదై (స్త్రీ పక్షమున కుముదమువలె అందమైన కాంతికలదై), శరత్కాలము ప్రేమోన్మత్తురాలగు ప్రేయసివలె మీ అందరియొక్క మనస్సులకు ఉత్తమమైన ప్రీతిని కలిగించుగాక. (ఈ శ్లోకము మాలినీ వృత్తమునందు కూర్పబడినది). **26**

ఇద్ధి మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము నందు "శరద్వర్ణనము" అను పేరుగల మూడవ సర్గమునకు "ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న" బిరుదాంచితుడైన బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్యశర్మ వెలయించిన ఆంధ్రానువాదము.



1 & 23 శ్లోకములు

# ఋతుసంహారము

## "హేమంత వర్ణనము" అను

## నాల్గవ సర్గము

# ఋతుసంహారమ్

## "హేమన్తవర్ణనం"నామ

## చతుర్థః సర్గః

అవతారిక : అథ క్రమప్రాప్తం హేమన్తకాలం వర్ణయతి.

శ్లో॥ నవప్రవాళోద్గమ[1]సస్యరమ్యః,
ప్రఫుల్లలోధ్రః, పరిపక్వశాలిః ।
విలీనపద్మః, ప్రపతత్తుషారో,
హేమన్తకాలః సముపాగ[2]తః ప్రియే! ॥ 1

శ్లో॥ మనోహరైః [3]కుంకుమరాగపింజరైః
తుషారకున్దేన్దునిభైశ్చ హారైః ।
విలాసినీనాం స్తనశాలినీనాం
నాలంక్రియన్తే స్తనమణ్డలాని ॥ 2

---

1. పుష్ప, 2. తోఽ_యమ్, 3. చందనరాగగౌరైః, కుంకుమరాగరక్తైః

# ఋతుసంహారము

## "హేమంత వర్ణనము" అను
## నాల్గవ సర్గము

**అవతారిక** : తరువాత వరుసలో వచ్చు హేమంతఋతువును వర్ణించుచున్నాడు.

ఓ ప్రియురాలా! క్రొత్త చివుళ్ళు తొడిగిన (పంటలతో) రమణీయమై, వికసించిన లోధ్ర (లొద్దుగ) పుష్పములు కలదియై, పండిన వరిధాన్యము కలదియై, విలీన (వాడిన) కమలములు కలదియై, మంచు కురియుచున్నదై, ఈ హేమంతకాలము సమీపించినది (ఇచ్చటి నుండి శ్లోకములు ఉపేంద్రవజ్రా వృత్తములో కూర్పబడినవి.) 1

స్తనములచే ప్రకాశించు విలాసవతుల స్తనమండలములు, రమణీయమైన, (కాశ్మీర దేశమునందుద్భవించిన) ఎర్రని కుంకుమ ద్రవపు పూతతోను, మంచు, మల్లెపువ్వు, చంద్రుల వలె తెల్లనైన హారములతోను అలంకరింపబడుచున్నవి. 2

శ్లో॥ న బాహుయుగ్మేషు విలాసినీనాం
ప్రయాన్తి సంగం వలయాంగదాని ।
నితమ్బబిమ్బేషు నవం దుకూలం
తన్వంశుకం పీనపయోధరేషు ॥ 3

శ్లో॥ కాంచీగుణైః కాంచన [1]రత్నచిత్రై
ర్నో భూషయన్తి ప్రమదా[2]నితమ్బమ్ ।
న నూపురై ర్హంసరుతం భజద్భిః
పాదామ్బుజా న్యమ్బుజకాన్తి[3]భాంజి ॥ 4

శ్లో॥ గాత్రాణి కాలీయకచర్చితాని
సపత్రలేఖాని [4]ముఖామ్బుజాని ।
శిరాంసి కాలాగురుధూపితాని
కుర్వన్తి నార్యః సురతోత్సవాయ ॥ 5

శ్లో॥ [5]రతిశ్రమక్షామవిపాణ్డువక్త్రాః
[6]సమ్ప్రాప్తహర్షాభ్యుదయా స్తరుణ్యః ।
హసన్తి నోచ్చై ర్దశనాగ్రభిన్నా
[7]న్ప్రపీడ్యమానా నధరా నవేక్ష్య ॥ 6

---

1. రక్త, 2. నితంబాౝ, 3. భాన్తి, 4. నఖాంబుజాని, 5. రాత్రిశ్రమ,
6. ప్రాప్తేఽపిహర్షాభ్యుదయే, 7. ప్రసన్నరాగాౝ.

(ఈ ఋతువునందు చలి ఎక్కువగా ఉండుటవలన), తమ చేతులయందు గాజులను, బాహుపురులను (అంగదలు) విలాసవతులు తగిలింపకున్నారు. అట్లే పిరుదులపై క్రొత్త, (సన్నని) పట్టుబట్టలను, చీరెలను కట్టకున్నారు. లావైన చన్గవపై సన్నని వస్త్రములను ధరింపక, ముతకయైన రవికలను ధరించుచున్నారు. 3

ఈ శరత్కాలమునందు (చలి కారణముగా) తమ పిరుదులను, బంగారముతోను, రత్నములతోను, విచిత్రమైన కాంతిని ప్రసరింపజేయు బంగారు మొలతాళ్ళతోను, ప్రమదాజనము అలంకరించు కొనకున్నారు. పద్మసౌందర్యముగల తమ పాదములను, హంసలకూతను అనుకరించు అందెలతో అలంకరించు కొనకున్నారు. (ఇచ్చటినుండి శ్లోకములు ఇంద్రవజ్రావృత్తములో కూర్పబడినవి.) 4

సురతోత్సవమునకై (రతి క్రీడకై) తమ శరీరములను పచ్చి పసుపు పూసిన వానిగను, ముఖములను మకరికాపత్ర రచనలు కలవానిగాను, తలలను అగరు ధూపములతో ఎండించి సుగంధ భరితములుగాను స్త్రీలు, చేయుచున్నారు. 5

రతిశ్రమమువలన చిక్కి, పాలిపోయిన ముఖములుకల ఆనందమును, అభ్యుదయమును, పొందిన తరుణులు, తమ ప్రియులచే చుంబనక్రియయందు ఏర్పడిన గాట్లచే బద్ధలై, చలికి బాధపెట్టుచున్న తమ క్రిందిపెదవులను గమనించుకొని, బిగ్గరగా

శ్లో॥ పీనస్త[1]నోరుస్థలభాగశోభా
మాసాద్య తత్పీడనజాతఖేదః ।
తృణాగ్ర[2]లగ్నై స్తుహినైః పతద్భి
రాక్రన్దతీ వోషసి శీతకాలః ॥ 7

శ్లో॥ [3]ప్రభూతశాలి ప్రసవై శ్చితాని
మృగాంగనాయూధవిభూషితాని ।
మనోహరక్రౌంచనినాదితాని
సీమాన్తరా ణ్యుత్సుకయన్తి చేతః ॥ 8

శ్లో॥ ప్రఫుల్లనీలోత్పలశోభితాని
[4]సోన్మాదకాదమ్బవిభూషితాని ।
ప్రసన్నతోయాని [5]సుశీతలాని
[6]సరాంసి చేతాంసి హరన్తి పుంసామ్ ॥ 9

1. నోరః, 2. లంబైః, 3. ప్రసూత, 4. సరాంసికాదంబవిఘట్టితాని, సహంసకాదంబ విఘట్టితాని, 5. సశైవలాని, 6. మహాంతి.

నవ్వకున్నారు. (నవ్వినచో ఆ పెదవి పైనున్న గాట్లు ఇంకను విచ్చి, బాధించునని వారు భయపడుచున్నారని భావము.) 6

చలిగాలి, జవరాంధ్ర గుబ్బచన్నుల మధ్యభాగమునకు ప్రవేశించి శోభించుచుండగా, ఇంతలో రతిక్రీడకై వచ్చిన ప్రియులు ఆ చన్గవను ఆలింగనాదులతో గట్టిగా పీడింపగా, అచ్చట చిక్కుకొని పోయిన చలిగాలి, ఆ బాధ నోర్చుకొనలేక దుఃఖముతో గడ్డిపోచల చివరినుండి జాలువారు మంచుచుక్కలు అను మిషతో శీతకాలపు ప్రాతర్వేళల ఆ హేమంతఋతువు ఏడ్చుచున్నదా అన్నట్లున్నది. 7

ఎక్కువగా వరిధాన్యములు పండిన భూములతో వ్యాపించి నవియును, ఆడులేళ్ళ గుంపులతో అలంకరింపబడినవియును, అందమైన క్రౌంచపక్షుల కూతలతో ప్రతిధ్వనించునవియును, అగు (గ్రామముల) సరిహద్దుప్రాంతములు మనోహరములుగా నున్నవి. 8

విరిసిన నల్లకలువలతో శోభిల్లునవియును, మదించిన కాదంబములచే (ముక్కు, కాళ్ళు, రెక్కలు పొగరంగులో ఉండు హంసలు) అలంకరింపబడినవియును, చల్లని తేటనీరు కలవియును అగు చెరువులు జనుల చిత్తములను హరించు చున్నవి. 9

శ్లో॥ పాకం వ్రజన్తీ హిమ[1]జాతశీతై
రాధూయమానా సతతం మరుద్భిః ।
ప్రియే! ప్రియంగుః ప్రియవిప్రయుక్తా
విపాణ్డుతాం యాతి విలాసినీవ ॥ 10

శ్లో॥ పుష్పాస[2]వామోది సుగన్ధివక్త్రో
నిఃశ్వాసవాతైః సురభీకృతాంగః ।
పరస్పరాంగ[3]వ్యతిరిక్తశాయీ
శేతే జనః కామ[4]రసానువిద్ధః ॥ 11

శ్లో॥ దన్తచ్ఛదైః [5]సవ్రణదన్తచిహ్నైః
స్తనైశ్చ పాణ్యగ్రకృతాభిలేఖైః ।
సంసూచ్యతే నిర్దయ మంగనానాం
[6]రతోపయోగో నవయౌవనానామ్ ॥ 12

శ్లో॥ కాచి ద్విభూషయతి దర్పణసక్తహస్తా
[7]బాలా విలోలచికురం వదనారవిన్దమ్ ।
దన్తచ్ఛదం ప్రియతమేన నిపీతసారం
దన్తాగ్రభిన్న [8]మవకృష్య నిరీక్షతే చ॥ 13

---

1. సంగశీతైః, 2. ఆమోద, 3. వ్యతిషిక్త, వ్యతిసక్త, వ్యతిసంగ, 4. శరానువిద్ధః,
5. దంతవిఘాతచిహ్నైః, 6. రతోపభోగో, 7. బాలాతపేషు వనితావదనారవిందం,
8. అపకృష్య.

ఓ ప్రియురాలా! మంచువలన ఏర్పడిన చలిచేత, పరిపక్వదశకు చేరినదియును, వాయువుచే ఎల్లప్పుడు కదల్పబడుచున్నదియును, అగు ప్రియంగులత (పిప్పలి లేక ప్రేంకణలత) ప్రియుని ఎడబాసిన కామినివలె పాలిపోవుచున్నది. **10**

పువ్వులనుండి తీయబడిన ఆసనము (కల్లు) వాసనతో గుబాళించు నోరుగల, నిట్టూర్పు గాలులచేత పరిమళభరితమైన శరీరము కల, జనులు ఒకరినొకరు గాఢముగా ఆలింగనము చేసికొని, జనసమూహము ప్రేమపరవశమై పరుండియున్నది. (జన సమూహము ఒకరి నొకరు గాఢముగా ఆలింగనముచేసికొని ప్రేమపరవశులై పరుండియున్నారు అని భావము.) **11**

నవయౌవనములోనున్న, దంతవ్రణములుకల, పెదిమలచేతను, గోటి గాట్లతోకూడిన స్తనములచేతను దయలేని (గాఢమైన) స్త్రీలయొక్క సంభోగప్రాప్తి తెలుపబడుచున్నది. **12**

ఒక స్త్రీ అద్దమును చేతబట్టుకొని, లేత ఎండలో నిలిచి, ముఖారవిందమును అలంకరించుకొనుచున్నది. మఱియు, ప్రియునిచే పానముచేయబడిన, ఆతని కొనదంతములతో కొరకబడిన పెదవిని ముందుకు లాగుకొని, చూచుకొనుచున్నది. ఇచ్చటినుండి శ్లోకములు వసంతతిలకావృత్తమునందు కూర్పబడినవి. **13**

శ్లో॥ [1]అన్యా ప్రకామసురతశ్రమఖిన్నదేహా
[2]రాత్రిప్రజాగరవిపాటలనేత్ర[3]పద్మా
[4]శయ్యాన్తదేశలులితాకులకేశపాశా
నిద్రాం ప్రయాతి మృదుసూర్య[5]కరాభితప్తా ॥ 14

శ్లో॥ నిర్మాల్యదామపరిముక్త మనోజ్ఞగంధం
మూర్ధ్నోఽ_పనీయ ఘననీలశిరోరుహాన్తాః ।
పీనోన్నతస్తనభరానతగాత్రయష్ట్యః
కుర్వన్తి కేశరచనా[6]మపరా స్తరుణ్యః ॥ 15

శ్లో॥ అన్యా ప్రియేణ పరిభుక్త మ[7]వేక్ష్య గాత్రం
హర్షాన్వితా విరచితాధర[8]చారుశోభా ।
[9]కూర్పాసకం పరిదధాతి [10]నఖక్షతాంగీ
[11]వ్యాలమ్బినీలలలితాలక [12]కుంచితాక్షీ ॥ 16

శ్లో॥ అన్యా శ్చిరం సురతకేళిపరిశ్రమేణ
[13]ఖేదంగతాః, ప్రశిథిలీకృతగాత్రయష్ట్యః ।
[14]సంహృష్యమాణ [15]పులకోరు[16]పయోధరార్తా
[17]అభ్యంజనం విదధతి ప్రమదాః [18]సుశోభాః ॥ 17

---

1. అన్యాః, 2. నక్త, నక్తం, 3. పద్మాః, 4. ప్రస్తాంస, 5. అభితప్తాః, 6. అబలాః, 7. అపేక్ష్య, 8. రాగశోభా, గండశోభా, 9. రక్తాంశుకం, 10. నవం నతాంగీ, 11. వ్యాలంబితాంగులిలతా, 12. కుంచితాక్షి, 13. స్వేదం, 14. సంఘృష్యమాణ, సంపీడ్యమాన, 15. విపులోరు, 16. పయోధరాన్తా, 17. ప్రత్యంజనమ్, నేత్రాంజనమ్, 18. సుశోభమ్

మఱియొకతె, అత్యంతమైన రతిఖేదముతో బడలిన శరీరము కలదై, రాత్రి అంతయు మేల్కొనియుండుటవలన ఎఱ్ఱబారిన కనులుకలదై భుజములనుండి క్రిందికి, జారుచున్న, చెదరిన కేశపాశము కలదియై, ఉదయసూర్యుని మృదుకిరణములు తనను తాకుచుండగా నిద్రపోవుట కుద్యమించుచున్నది. 14

దట్టమైన, నల్లని, శిరోజములుకల, లావైన, ఎత్తైన, స్తనముల భారముచే వంగిన, తీగవంటి సన్నని శరీరముకల, మరికొందరు స్త్రీలు, నిన్న ధరించిన పూలను తీసివేసినను పరిమళవంతముగానే ఉన్న జుట్టును దువ్వుకొని, అలంకరించుకొనుచున్నారు. 15

పంటిగాటుతో ప్రియు డొనర్చిన నఖక్షతముల (గోటిగాట్లతో కూడిన), అందమైన క్రిందిపెదవికల, వ్రేలాడుచున్న నల్లని ముంగురులతో మూసికొనియున్న కన్నులుకల, ప్రియు డనుభవించిన తన శరీరమును చూచుకొని, ఒక స్త్రీ, ఆనందించి, రవికను తొడుగుకొనుచున్నది. 16

చిరకాలము రతిక్రీడ చేయుటవలన, అలసటచే దుఃఖితలై, ఒంటి పట్లు సడలిన వారై, సంతోషముచే పులకరించిన పెద్ద స్తనభారముచే ఆర్తలై, మరికొందరు ప్రమదలు, తలంటి పోసుకొనుచున్నారు. 17

శ్లో॥ బహుగుణరమణీయో యోషితాం చిత్తహారీ
పరిణతబహుశాలివ్యాకులగ్రామసీమా[1] ।
[2]సతతమతిమనోజ్ఞ క్రౌంచమాలాపరీత
ప్రదిశతు హిమయుక్త [3]కాల ఏష [4]సుఖం వ ॥ 18

ఇతి మహాకవి శ్రీకాళిదాసవిరచితే ఋతుసంహారకావ్యే
హేమనవరనం నామ చతుర్థ సర



1 & 8వ శ్లోకము

1 సీమ వినిపతితతుషార 2 క్రౌంచనాదో గీత 3 శ్శ్వేషకా 4 ప్రియం

అనేకములైన గుణములతో (1 సద్గుణ లకణములతోను 2 దృశ్యములతోను) రమణీయమైనదియును స్త్రీల మనస్సుల నాకర్షించి వారించునదియును పరిపక్వములైన వివిధ ధాన్యములచే సందడిగానున్న గ్రామపు సీమలు (పొలిమేరలు) కలదియును ఎల్లప్పుడును అతిసుందరమైనదియును క్రౌంచ పకుల బారులచే చుటబడినదియును మంచుతో కూడినదియును అగు ఈ హేమంతకాలము మీకు సుఖమును ప్రసాదించుగాక 18

ఇది మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము
నందు హేమంతవరనము అను పేరుగల నాలవ సర్గమునకు
ప్రవచనప్రభాకర ఉపన్యాసకేసరి భాగవతరత్న
బిరుదాంచితుడైన బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి
సుబ్రహ్మణ్యశర్మ వెలయించిన ఆంధ్రానువాదము



8వ శ్లోకము



# ఋతుసంహారము

## శిశిరవర్ణనము" అను

## అయిదవ సర్గము

# ఋతుసంహారమ్

## శిశిరవర్ణనం నామ

## పంచమ సర్గ

అవ  అధ క్రమప్రాప్తం శిశిరం వర్ణయతి

శ్లో॥ [1]ప్రరూఢశాలీకుచయో ర్మనోహారం
[2]క్వచిత్స్థిత క్రౌంచనినాద[3]రాజితమ్ ।
ప్రకామ [4]కామం ప్రమదాజనప్రియం
వరోరు! కాలం శిశిరాహ్వయం శృణు ॥ 1

శ్లో॥ నిరుద్ధవాతాయనమన్దిరోదరం
హుతాశనో భానుమతో గభస్తయ ।
గురూణి వాసాం స్యబలా స్సయౌవనా
ప్రయాని కా[5]లేఽత్ర జనస్య సేవ్యతామ్ ॥ 2

---

1 ప్ర రూఢశా ల్య శుచయోర్మనోహర  2 క్వచిత్ త  3 శోభితం 4 కామ
5 ద్య

# ఋతుసంహారము

## శిశిరవర్ణనము అను
## అయిదవ సర్గము

**అవతారిక** తరువాత వరుసలో వచ్చిన శిశిరఋతువును వర్ణించుచున్నాడు

ఓ వరోరూ! (శ్లేషములైన సుందరములైన తొడలు కలదానా!) ఎవ్వగా ఎదిగిన వరిధాన్యము చెఱకు మొదలగు ఎంటలతో నిండిన భూములతో మనోహరమైనదియును మరియొక చోట (చెట్ల కొమ్మల పై) కూర్చొనియున్న క్రౌంచపక్షులయొక్క (మధురమైన) నినాదములతో విరాజిల్లుచున్నదియును మిక్కిలి కామోద్దీపకమును స్త్రీ జనముల కిష్టమైనదియును శిశిరము అను సమయమును గూర్చి చెప్పుచున్నాను వినుము (ఇచ్చటి నుండి శ్లోకములు వంశస్థవృత్తములో కూర్పబడినవి 1

ఈ శిశిరకాలమునందు కిటికీలు మూయబడిన గృహముల మధ్యభాగములును అగ్నియును సూర్యుని కిరణములును ముతకవస్త్రములును యౌవనవతులును జనులకు సేవింపబడ దగినవి (ఆశ్రయింపదగినవి) అగుచున్నవి 2

శో॥ న చననం చన్ద్రమరీచిశీతలం
న హర్మ్యపృష్ఠం శరదినునిర్మలమ్ ।
న వాయవ సాన్ద్రతుషారశీతలా
జనస్య చితం రమయని సామ్ప్రతమ్ ॥ 3

శో॥ తుషారసంఘాతనిపాత[1]శీతలా
శశాంకభాభి [2]శిశిరీకృతా పున ।
విపాణుతారాగణ[3]జిహ్మభూషితా
జనస్య సేవ్యా న భవని రాత్రయ ॥ 4

శో॥ గృహీతతామ్బూలవిలేపనస్రజ
[4]సురాసవామోదితవక్త్రపంకజా ।
ప్రకామకాలాగురుధూప[5]వాసితం
విశని [6]శయ్యాగృహ [7]ముత్సుకా స్త్రియ ॥ 5

శో॥ కృతాపరాధా న్బహుశో౽_ప [8]తరితా
సవేపధూన్ సాధ్వస [9]లుప్తచేతస ।
నిరీక్ష్య భర్తౄ న్సురతాభిలాషిణ
స్త్రియో ౽_పరాధా న్సమదా [10]విసస్మరు ॥ 6

---

1 శీతలా 2 శిశిరీకృతా 3 చారుభూషణా 4 ఖా వా పుష్పా వా 5 వాసితాం
6 శయ్యాం 7 ఉత్సుకస్త్రియ 8 అభితర్జితా 9 మంద 10 న స్మరు

శో॥ న చననం చన్ద్రమరీచిశీతలం
న హర్మ్యపృష్ఠం శరదినునిర్మలమ్ ।
న వాయవ సాన్ద్రతుషారశీతలా
జనస్య చితం రమయని సామ్ప్రతమ్ ॥ 3

శో॥ తుషారసంఘాతనిపాత[1]శీతలా
శశాంకభాభి [2]శిశిరీకృతా వున ।
విపాణ్డుతారాగణ[3]జిహ్మభూషితా
జనస్య సేవ్యా న భవని రాత్రయ ॥ 4

శో॥ గృహీతతామ్బూలవిలేపనస్రజ
[4]సురాసవామోదితవక్త్రపంకజా ।
ప్రకామకాలాగురుధూప[5]వాసితం
విశని [6]శయ్యాగృహ [7]ముత్సుకా స్త్రియ ॥ 5

శో॥ కృతాపరాధా న్బహుశో౽ప [8]తరితా౽
సవేపథూన్ సాధ్వస [9]లుపచేతస ।
నిరీక్ష్య భర్తౄ న్సురతాభిలాషిణ
స్త్రియో ౽పరాధా న్సమదా [10]విసస్మరు ॥ 6

1 శీతలా 2. శిశిరీకృతా 3 చారుభూషణా 4 ఖా వా పుష్పా వా 5 వాసితాం
6 శయ్యాం 7 ఉత్సుకస్త్రియ 8 అభితరితా౽ 9 మ ద 10 న స మ్మరు

ప్రస్తుతము (ఈ కాలమునందు) చంద్రుని కిరణములవలె చల్లనైన గంధము జనుల చిత్తమునకు నచ్చదు శరత్కాలపు చంద్రునిచే నిర్మలముగా ఉన్నట్టుండు మేడల పై భాగములు జనుల చిత్తమున కానందము నీయవు దట్టమైన మంచుతో చల్లనైన వాయువులు జనుల మనస్సు నాహ్లాదపరుపవు 3

దట్టమైన మంచు పడుటచేత చల్లనైనవియును చంద్రుని కిరణములచేత మరల ఇంకను చల్లబరుపబడినవియును వెలవెల పోవుచున్న నక్షత్రసమూహాముచే అడదిడముగా అలంకరింప బడినవియును అగు రాత్రులు ఈ కాలమునందు జనులకు సేవ్యములు (ఆశ్రయింపదగినవి) కాకున్నవి 4

తాంబూలమును నములుచు కస్తూరి మొదలగు సుగంధ ద్రవ్యములను పూలదండలను ధరించినవారును ఆనందమునిచ్చు పూలకలును సేవించుటవలన పరిమళించుచున్న ముఖ పద్మములు కలవారును అగు స్త్రీలు తమ తమ ప్రియులను కలిసకొనుటయం దుత్సాహముకలవారె దట్టమైన నల్ల అగురు ధూపములతో సుగంధభరితములైన తమ తమ పడకటింట లోనికి ప్రవేశించుచున్నారు 5

పరస్త్రీ దర్శన భాషణాద్యపచారములను చేయుటవలన పలుమారు బెదిరింపబడుటవలన భయముతో వణుకుచున్న వారును అపచారము చేసి భార్యలకు దొరికిపోవుటవలన కలిగిన భయమువలన మతితప్పినవారును అగు మదవతులైన స్త్రీలు తమ భర్తలు ప్రియాసంభోగమును కోరుకొనుచుండగా వారిని

శ్లో॥ ప్రకామకామై [1]ర్యువభిః సనిర్దయం
నిశాసు [2]దీర్ఘా స్వభిరామితా శ్చిరమ్ ।
[3]భ్రమన్తి [4]మన్దం శ్రమ[5]ఖేదితోరసః
క్షపావసానే నవయౌవనాః స్త్రియః ॥ 7

శ్లో॥ మనోజ్ఞ [6]కూర్పాసకపీడితస్తనాః
సరాగ[7]కౌశేయకభూషితోరసః ।
[8]నివేశితాన్తఃకుసుమైః శిరోరుహైః
విభూషయన్తీవ హిమాగమం స్త్రియః ॥ 8

శ్లో॥ పయోధరైః కుంకుమరాగపింజరైః
సుఖోపసేవ్యై [9]ర్నవయౌవనోష్మభిః ।
[10]విలాసినీభిః పరిపీడి[11]తోరసః
స్వపన్తి శీతం పరిభూయ కామినః ॥ 9

---

1. సురతేతినిర్దయం, యువభిఃసు నిర్దయం, 2.దీర్ఘాస్వభిభావితా భృశం, గాఢందయితైశ్చిరం దృఢం, 3. భవన్తి, ధమన్తి, 4. మంద, 5. స్వాదితోరవః, మోదితోరసః, స్వేదితోరవః, 6.కూర్పాసనిపీడిత, 7. కౌశేయవిభూషితోరసః, 8. వివేశితాన్తః, 9. యౌవనోత్సవాః, యౌవనోత్సవః, 10. విలాసినీనాం, 11. భృశం.

చూచి, వారింతకుపూర్వము చేసిన అపరాధములను విస్మరించిరి. (పూర్వాపరాధములను తలిచి, వారితో అప్రియభాషణములను చేయలేదని భావము.) 6

కామాతురులైన యువకులచేత దీర్ఘములైన రాత్రులయందు చాలకాలము జాలిపడకుండ రమింపబడిన నవయువతులు, రతిశ్రమచే నొప్పిచెందిన వక్షఃస్థలముకలవారై, రాత్రియొక్క చివరిభాగమునందు (తెల్లవారుఝామున లేక ప్రభాతకాలమున) నెమ్మది నెమ్మదిగా నడుచుచున్నారు. 7

మనోహరములైన స్తనములను ముతకరవికలతో బిగియ గట్టుకొని, ఎఱ్ఱని పట్టువస్త్రముతో హృదయభాగమును అలంకరించుకొని, పూలను లోన తురుముకొనిన కేశములతో స్త్రీలు, శీతకాలమును అలంకరించుచున్నారో అన్నట్లున్నది. 8

కుంకుమరాగపు పూతచేత పింజరములైన, (పసుపుపచ్చ రంగుగల) నవయౌవనపు వేడివలన సుఖముగా అనుభవింపదగిన, కుచములుకల స్త్రీలచేత కౌగిలింపబడి, నొప్పిపెట్టుచున్న వక్షఃస్థలముకల కాముకులు, చలిని లెక్కపెట్టక సుఖముగా నిద్రించుచున్నారు. 9

శ్లో॥ సుగన్ధినిఃశ్వాసవికమ్పితోత్పలం
మనోహరం కామరతి [1]ప్రబోధకమ్ ।
నిశాసు హృష్టాః సహకామిభిః స్త్రియః
పిబన్తి మద్యం మదనీయ ముత్తమమ్ ॥ 10

శ్లో॥ అపగతమదరాగా యోషి [2]దేకా ప్రభాతే
[3]కృతనిబిడకుచాగ్రా పత్యు రాలింగనేన ।
ప్రియతమ పరిభుక్తం వీక్షమాణా స్వదేహం
వ్రజతి శయనవాసా ద్వాస [4]మన్య ద్దసన్తీ ॥ 11

శ్లో॥ అగురుసురభిధూపామోదితం కేశపాశం
గలితకుసుమమాలం [5]ధున్వతీ కుంచితాగ్రమ్ ।
త్యజతి గురునితమ్బా [6]నిమ్న మధ్యావసానా
ఉషసి శయన మన్యా [7]కామినీ [8]చారుశోభమ్ ॥ 12

---

1. ప్రబోధనం, 2. ఏన, 3. కృతవినతకుచాగ్రా, కుచనిబడకుచాయా, 4. అన్యం హసన్తీ, అన్యద్వ్రజన్తీ, 5. తన్వతీ, 6. నిమ్ననాభిః సుమధ్యా, 7. శయనవాసం, శయనమధ్యా, 8. కామశోభా, కామశోభాం, చారుశోభా.

తమ సుగంధభరితమైన నిట్టూర్పుతో ఉత్పలపుష్పమును కంపింపజేయుచున్న, మనోహరమైన, కామమును, రతిని ప్రేరేపించునట్టి, మత్తెక్కించునట్టి, ఉత్తమజాతీయమైన మద్యమును రాత్రులయందు కాముకులతో కలిసి హర్షపరవశలైన యువతులు త్రాగుచున్నారు. 10

ప్రేమోద్రేకము తగ్గినతరువాత భర్తయొక్క ఆలింగనముచేత నిగిడిన (నిక్కబొడుచుకొనియున్న) తన స్తనాగ్రమును, భర్త అనుభవించిన తన శరీరమును, చూచుకొని నవ్వుకొనుచు ఒక స్త్రీ, ప్రభాతవేళయందు పడకఇంటి గదినుండి మఱియొక ఇంటికి (గదికి) పోవుచున్నది. (ఇచ్చటినుండి శ్లోకములు మాలినీ వృత్తమునందు కూర్చబడినవి.) 11

రాత్రి (వెచ్చదనము కొరకై) వేసుకొనిన అగురు ధూపమువలన సుగంధభరితమైన, (వాడిన) పూలమాలలను తీసివేసిన జుట్టును ముడి వైచుకొని, పెద్ద పిరుదులును, సన్నని నడుము ప్రాంతమును కలిగిన, సుందరాంగియగు ఒక కామిని, ప్రాతఃకాలమునందు అందముగా ప్రకాశించు ప్రక్కను విడిచి, లేచుచున్నది. 12

శ్లో॥ కనకకమలకాన్తైః [1]సద్య ఏవామ్బుధౌతైః
[2]శ్రవణతటనిషక్తైః పాటలోపాన్తనేత్రైః ।
ఉషసి వదనబిమ్బై రంస[3]సంసక్తకేశైః
శ్రియ ఇవ గృహమధ్యే [4]సంస్థితా యోషితో ఒద్య॥ 13

శ్లో॥ పృథుజఘనభరార్తాః కించి దానమ్ర[5]మధ్యాః
[6]స్తనభరపరిఖేదా న్మన్దమన్దం [7]వ్రజన్త్యః ।
[8]సురతసమయవేషో నైశ [9]మాశు ప్రహాయ
దధతి దివసయోగ్యం వేష [10]మన్యా స్తరుణ్యః ॥ 14

శ్లో॥ [11]నఖపదచితభాగా న్వీక్షమాణాః [12]స్తనాగ్రాన్
అధరకిసలయాగ్రం దన్తభిన్నం స్పృశన్త్యః ।
అభి[13]మతరస మేతం నన్దయన్త్య స్తరుణ్యః
సవితు రుదయకాలే భూషయం న్త్యాననాని ॥ 15

1. చారుబింబాధరోష్ఠైః, 2. శ్రవణతట నిషిక్తైః, స్మరదమృతనిషిక్తైః, 3. సంయుక్త, 4. సస్మితా, 5.మధ్యా, 6. స్తనయుగ, 7. వ్రజన్త్యాః, 8. సురతసమయఖేదం, సురతశయనవేషం, 9. అంకే, అన్యత్, 10.ఏషాః, 11. నఖపదకృతభంగాన్, 12. స్తనాంతాన్, 13. రతవేశం.

అప్పుడే నీటితో కడుగుకొనుటవలన (అందువలననే) బంగారు పద్మములవలె సుందరములైన, ముఖములచేతను; చెవుల ప్రాంతములవరకు వ్యాపించిన ఎరజీర, కొలకులయందుగల నేత్రములచేతను; భుజములవరకు వ్రేలాడుచున్న కేశముల చేతను; ఈ శిశిరఋతువునందలి ప్రభాతవేళలలో స్త్రీలు గృహమధ్యభాగములయందు లక్ష్మీదేవులవలె కూర్చొని ఉన్నారు. 13

స్థూలమైన జఘనపు (నడుమునకు ముందు భాగము) బరువు వలన పీడనందుచు కొంచెము వంగిన నడుముకలవారై, స్తనభారములవలన కలిగిన శ్రమతో నెమ్మది నెమ్మదిగా నడుచు చున్నవారై, ఇంకొందరు యువతులు రతిక్రీడా సమయమునకు తగిన రాత్రివేషమును వేగముగా వదిలి, పగటి సమయమునకు తగిన వేషమును ధరించుచున్నారు. 14

గోటిగాట్లతో నిండిన స్తనాగ్రములను, చూచుచును, పంటిగాట్లకు చిట్లిన చిగురాకు వంటి క్రిందిపెదవులను తాకుచును, తమకిష్టమైన ఈ గుర్తులను అభినందించుచు, యువతులు ప్రాతః కాలమునందు తమ తమ ముఖములను అలంకరించు కొనుచున్నారు. 15

A.C. No........

శ్లో॥ ప్రచురగుడవికారః స్వాదుశాలీక్షురమ్యః
[1]ప్రబలసురతకేళి[2]ర్జాతకన్దర్పదర్పః ।
ప్రియజనరహితానాం చిత్తసన్తాపహేతుః
శిశిర సమయ [3]ఏష శ్రేయసే [4]వో౽స్తు నిత్యమ్ ॥ 16

ఇతి మహాకవి శ్రీకాళిదాస విరచితే ఋతుసంహారకావ్యే
"శిశిరవర్ణనం"నామ పంచమః సర్గః
-o0o-



16వ శ్లోకము

1. ప్రస్మృత, 2. శాంత, 3. ఏషః, 4. తే౽స్తు.

బెల్లము, పటిక బెల్లము మొదలగు మధుర పదార్థములతో చేయబడిన పిండివంటలు అధికముగా కలదియును, అందమైన వరి ధాన్యము, చెరుకు గడలు మొదలగు పంటలతో రమ్యమైన దియును, ఎక్కువగా కామక్రీడలు కలదియును, మన్మథోద్రేకపు దర్పము కలదియును, ప్రియులు దూరముగా ఉన్న విరహిణులగు కామినుల మనసుల దుఃఖమునకు కారణమైనదియును, అగు శిశిరసమయము (శీతకాలము) సదా మీ కల్యాణమునకు సమర్థమగుగాక. **16**

ఇది మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము
నందు "శిశిరవర్ణనము" అను పేరుగల ఐదవ సర్గమునకు
"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"
బిరుదాంచితుడైన బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి
సుబ్రహ్మణ్యశర్మ వెలయించిన ఆంధ్రానువాదము.

-o0o-



**1 & 18వ శ్లోకము**



# ఋతుసంహారము

## "వసంతవర్ణనము" అను

## ఆరవసర్గము

# ఋతుసంహారమ్

## "వసన్తవర్ణనం"నామ

## షష్ఠః సర్గః

శ్లో॥ ప్రఫుల్లచూతాఙ్కురతీక్ష్ణసాయకో
ద్విరేఫమాలావిలసద్ధనుర్గుణః ।
మనాంసి [1]వేద్ధుం [2]సురతోత్సుకానాం
వసన్త[3]యోద్ధా సముపాగతః ప్రియే ॥ 1

శ్లో॥ ద్రుమాః సపుష్పాః, సలిలం సపద్మం,
స్త్రియః సకామాః, పవన స్సుగన్ధిః ।
సుఖాః ప్రదోషాః, దివసాశ్చ రమ్యాః,
సర్వం ప్రియే! చారుతరం వసన్తే ॥ 2

---

1. భత్తుం, 2. సురతప్రసంగినాం, 3. యోధః,

# ఋతుసంహారము

## "వసంతవర్ణనము" అను ఆరవసర్గము

అవతారిక : తరువాత వరుసలో వచ్చు వసంతకాలమును వర్ణించుచున్నాడు.

ఓ ప్రియురాలా! మామిడిచిగుళ్ళే వాడిబాణములుగా కలిగి, తుమ్మెదల వరుసయే, వింటినారిగా కలిగి, వసంతఋతువు అను యోధుడు కాముకుల మనస్సులను చీల్చుటకొరకు వచ్చినాడు. (ఇచ్చటినుండి శ్లోకములు వంశస్థవృత్తమునందు కూర్పబడినవి) 1

ఓ ప్రియురాలా! ఈ వసంతఋతువునందు చెట్లు చక్కని పూలు పూసి యుండును. చెరువులలోని నీరు పద్మములతో కూడియుండును. స్త్రీలు కామముతో కూడియుందురు. వాయువు సుగంధభరితమై యుండును. సాయం సంధ్యలు సుఖకరములైనవి. పగళ్ళు రమణీయమైనవి. ఈ విధముగా వసంత కాలమునందు సర్వమును సుందరతరమై యుండును. 2

శ్లో॥ వాపీజలానాం మణిమేఖలానాం
శశాఙ్కభాసాం ప్రమదాజనానామ్ ।
చూతద్రుమాణాం కుసుమా ద్వ్రజానాం
దదాతి సౌభాగ్య మయం వసన్తః ॥ 3

శ్లో॥ కుసుమ్భరాగారుణితై ర్దుకూలైః
నితమ్బబిమ్బాని విలాసినీనామ్ ।
[1]రక్తాంశుకైః కుంకుమరాగ[2]పింజరై
రలంక్రియన్తే స్తనమణ్డలాని ॥ 4

శ్లో॥ కర్ణేషు యోగ్యం నవకర్ణికారం
[3]చలేషు నీలే ష్వలకే [4]ష్వశోకమ్ ।
[5]శిఖాసు ఫుల్లా [6]నవమల్లికాశ్చ
[7]ప్రయాతి కాన్తిం [8]ప్రమదాజనానామ్ ॥ 5

---

1. తన్వంశుకైః, 2. గౌరైః, 3. స్తనేషుహారాః, 4. అశోకః, 5. పుష్పంచపుల్లం, శిఖాసుమాలాః
6. నవమాలికాశ్చ, నవమల్లికాయాః, 7. ప్రయాంతిశోభాం, ప్రయాంతి కాన్తిం,
8. ప్రమదాజనస్య.

జలక్రీడలవలన దిగుడుబావుల నీళ్ళకును, సుందరీమణులు తమ కటిప్రదేశమునందు ధరించుటవలన-మణులుపొదగబడిన మొలతాళ్ళకును, రాత్రులందు అనుభవ యోగ్యములగుటవలన చంద్రకాంతులకును, అనుభవయోగ్య లగుటవలన యువతులకును, స్త్రీలు కర్ణావతంసములుగా చేసికొనుటవలన పూచిన మామిడిచెట్లుకును, పక్షుకులకును సౌభాగ్యమును (సౌందర్యమును) కలిగించుచు క్రొత్తశోభను ఈ వసంతకాలము చేకూర్చుచున్నది. 3

కుంకుమపువ్వుస్పర్శతో ఎర్రబాఱిన పట్టుబట్టలతో విలాసవతుల యొక్క నితంబబింబములు (గుండ్రని పిరుదులు) అలంకరింప బడుచున్నవి. కేసరపుష్పముల ఎర్రదనముతోకూడి ఎరుపు, పసుపు, రంగుగా మారిన ఎర్రనివస్త్రములతో యువతులు తమ కుచమండలములను అలంకరించుకొనుచున్నారు. 4

స్త్రీజనముయొక్క కర్ణములపై (కర్ణావతంసములుగా) క్రొత్త కొండగోగుపూవును, గాలికి రెపరెపలాడు నల్లనిముంగురుల యందు అశోకపుష్పమును, శిఖలయందు నవమల్లికా పుష్పములును, సొబగులీనుచున్నవి. 5

శ్లో॥ స్తనేషుహారాః సితచన్ద[1]నార్ద్రా
భుజేషు [2]సంగం వలయాంగదాని ।
[3]ప్రయాన్తి [4]నిశ్శంక మనంగసౌఖ్యం
నితమ్బినీనాం జఘనేషుకాంచ్యః ॥ 6

శ్లో॥ సపత్రలేఖేషు విలాసినీనాం
వక్త్రేషు హేమామ్బురుహోపమేషు ।
[5]రత్నాన్తరే మౌక్తిక[6]సంగరమ్యః
[7]స్వేదాగమో విస్తరతా ముపైతి ॥ 7

శ్లో॥ ఉచ్ఛ్వాసయన్త్యః శ్లథబంధనాని
గాత్రాణి కన్దర్పసమాకులాని ।
సమీపవర్తి [8]ష్వధునా ప్రియేషు
సముత్సుకా ఏవ భవన్తి నార్యః ॥ 8

---

1. నార్ద్రాః, 2. కంబువలయాంగదాని, 3. ప్రయాంత్యనంగాతుర, మానసానాం,
4. నిఃసంగమనంగ సౌఖ్యం, 5. స్తనాంతరే, 6. సంగజాతః, 7. స్వేదోద్గమః,
8. అపికార్ముకేషు

మదన పీడితలైన మదవతులయొక్క స్తనములమీద తెల్లగంధపు రసముతో తడిసిన ముత్యములహారములును, బాహువులమీద గాజులును, అంగదములును (బాహుపురులు లేక కేయూరములు), జఘనములమీద (నడుమునకుముందుభాగములు) మొలనూళ్ళును, స్థానమును పొంది, నిస్సందేహముగా మన్మథానందమును కలిగించుచున్నవి. (ఆయా ప్రదేశముల యందు ఆయా ఆభరణములను ధరించుచున్నారని భావము.)6

బంగరు పద్మములతో పోల్చదగిన, విలాసవతులగు, స్త్రీలయొక్క కస్తూరి మొదలగు సుగంధద్రవ్యరసముతో గీయబడిన పత్రరేఖలుగల, (అలంకారరేఖలు) ముఖములమీద, ఆ పత్రలేఖలమధ్య పట్టిన చెమటబొట్లు, రత్నములమధ్య ముత్యములో అన్నట్లు అందమై విస్తరిల్లుచున్నవి. (నల్లని కస్తూరి బొట్ల రేఖలు ఇంద్రనీలమణులతోను, తెల్లని చెమటబొట్లు ముత్యములతోను పోల్పబడినవి. చెమట పట్టుటకు కారణము వేసవికాలపు ఎండ కాదు. వసంతప్రేరితమైన రతిక్రీడవలన కలిగిన శ్రమయే చెమటకు కారణము. రతిశ్రమమువలన చెమట పట్టుటయును, చెమటబొట్లకు ముత్యములతో పోలిక చెప్పుటయును ప్రసిద్ధము.) 7

రవికముడులను వదులుచేసికొనుచు, మదనబాధచే వ్యాకులములైన శరీరములతో నిట్టూర్చుచు, దగ్గరనే ఉన్న ప్రియులసంగమము నందు స్త్రీలు ఈ వసంతకాలమునందు ఉత్కంఠితలగుచున్నారు.

శ్లో॥ తనూని పాణ్డూని [1]సమన్థరాణి
ముహు ర్ముహు ర్జృమ్భణతత్పరాణి ।
అంగా న్యనంగః ప్రమదాజనస్య
కరోతి లావణ్య [2]ససమ్భ్రమాణి ॥ 9

శ్లో॥ నేత్రేషు [3]లోలో [4]మదిరాలసేషు,
గణ్డేషు పాణ్డుః, [5]కఠినః స్తనేషు ।
మధ్యేషు [6]నిమ్నో, జఘనేషు పీనః,
స్త్రీణా మనంగో బహుధా స్థితో ఽ_ద్య ॥ 10

శ్లో॥ అంగాని నిద్రాలస[7]విభ్రమాణి,
వాక్యాని కించి [8]న్మదలాలసాని ।
భ్రూక్షేపజిహ్మాని చ వీక్షితాని,
చకార కామః [9]ప్రమదాజనానామ్ ॥ 11

శ్లో॥ ప్రియంగుకాలీయక [10]కుంకుమాక్తం
[11]స్తనేషు గౌరేషు విలాసినీభిః ।
ఆలిప్యతే చన్దన మంగనాభి
ర్మదాలసాభి ర్మృగనాభియుక్తమ్ ॥ 12

---

1. మదాలసాని, 2. రసోత్సుకాని, 3. లోలం, ఆలోలః, 4. మదిరారసేషు, 5. కఠిన స్తనేషు, 6. న్నమః, 7. విహ్వలాని, 8. మదిరాలసాని, మదలాలసాని, 9. ప్రమదోత్తమానామ్, 10. కుంకుమాని, 11. స్తనాంగరాగేషు విసర్జితాని, స్తనాంగ రాగేషు విచర్చితాని.

8

మన్మధుడు మదవతులయొక్క శరీరములను, చిక్కినవిగాను, తెల్లనివిగను, (పాలిపోయినవిగను) అలసములుగను (జడములు), మాటిమాటికి ఆవులించు అలవాటుకలవిగను, లావణ్యముచేత వేగిరపాటుకలవిగను చేయుచున్నాడు. 9

యువతులయొక్క మత్తుతో మూతలుపడుచున్న కనులయందు లోలుడు (చలించువాడు) గను, చెక్కిళ్ళ భాగమునందు తెల్లగా పాలిపోయినవాడుగను, స్తనములయందు కఠినుడుగను, నడుములయందు నిమ్నుడుగను (లోతైనవాడుగను - సన్ననివాడుగను) జఘనభాగములయందు పీనుడుగను (లావెక్కినవాడుగను) ఇ ట్లనేక ప్రకారములుగా స్త్రీలయందు మన్మథు డున్నాడు. 10

ప్రమదాజనముయొక్క శరీరములను, నిద్రచే మందగించిన శృంగారవేషములు, చేష్టలు కలవిగను, మాటలను-కొంచెము మదముచే ప్రీతికరములుగను, చూపులను-కనుబొమల నెగుర వేయుటతో కుటిలములుగను, కాముడు చేయుచున్నాడు. 11

విలాసవతులైన, మదవతులైన యువతులు (విరహ తాపోపశమనార్థము) తమ గౌర = పసుపుపచ్చనిస్తనముల మీద ప్రియంగు - ప్రేంకణము, కాలీయక = పచ్చిపసుపు, కుంకుమపువ్వు కస్తూరి అను పరిమళద్రవ్యములతో కలిపిన చందనమును పూసికొనుచున్నారు. 12

శ్లో॥ గురూణి వాసాంసి విహాయ తూర్ణం,
తనూని లాక్షారసరంజితాని ।
[1]సుగన్ధి కాలాగురుధూపితాని,
ధత్తే జనః [2]కామమదాలసాంగః ॥ 13

శ్లో॥ పుంస్కోకిల [3]శ్చూతరసాసవేన
మత్తః ప్రియాం చుమ్బతి రాగహృష్టః ।
[4]కూజద్ద్విరేఫో [5]ఽప్యయ మమ్బుజస్థః
[6]ప్రియం ప్రియాయాః ప్రకరోతి [7]చాటు॥ 14

శ్లో॥ [8]తామ్రప్రవాళస్తబకావనమ్రా
శ్చూతద్రుమాః పుష్పితచారుశాఖాః ।
కుర్వన్తి [9]కామం [10]పవనావధూతాః
[11]పర్యుత్సుకం మానస మంగనానామ్ ॥ 15

శ్లో॥ ఆమూలతో విద్రుమరాగతామ్రం
[12]సపల్లవాః పుష్పచయం దధానాః ।
కుర్వం త్యశోకా హృదయం సశోకం
నిరీక్ష్యమాణా నవయౌవనానామ్ ॥ 16

---

1. శిరాంసి, 2. కామశరానువిద్ధః, 3. చూతరసేనమత్తః ప్రియాముఖంచుంబతి సాదరోఽయం, 4. గుంజన్, 5. అధికప్రమత్తః, 6. క్షిప్రం, 7. చాటుమ్, 8. ప్రవాలనమ్రా స్తబకావతంసా, 9. కాంతే, 10. పవనాభిభూతాః, 11. సముత్సుకం, 12. సపల్లవం.

ప్రేమోన్మత్తులైన జనులు ముతకవస్త్రములను వెంటనే విడిచి, లత్తుకద్రవములో తడిపి ఆరబెట్టుటవలన ఎర్రనైనవియును, పరిమళభరితమైన నల్లఅగురుధూపముతో పరిమళవంత మైనవియును అగు పలుచని వస్త్రములను ధరించుచున్నారు. 13

ప్రేమభావమున ఆనందించుచున్నదియును, మావిచిగురు రసమును త్రావి మదించినదియును, అగు గండుకోయిల తన ప్రియురాలిని ముద్దాడుచున్నది. తామరపూవునందుండి మధురముగా ఝుంకారము చేయు, ఈ తుమ్మెద కూడ తన ప్రేయసి కిష్టమైన నర్మకృత్యములను (ప్రేమ చేష్టలను) చేయుచున్నది. (ప్రకృతి యంతయు, ప్రేమపరవశమైనదని భావము.) 14

రాగి రంగులోఉండు చిగురాకులబరువుచే వంగినవియును, విరబూసిన పూలచే అందమైన కొమ్మలు కలవియును, గాలికి మిక్కిలిగా కదలుచున్నవియును (నాట్యము చేయుచున్నట్లున్నవి) అగు మామిడిచెట్లు స్త్రీలయొక్క మనస్సులను పర్యుత్సుకములుగా చేయుచున్నవి. 15

మొదలు మొదలుకొని వృక్షాగ్రమువరకు పగడమువలె ఎర్రనైన పుష్పసముదాయమును దాల్చినవియును, చిగురాకులు కలవియును, కనులార చూడదగినవియును అగు అశోక వృక్షములు ప్రియావియోగ దుఃఖితులగు యువతీయువకులకు శోకమును కలిగించుచున్నవి. 16

శ్లో॥ మత్తద్విరేఫపరిచుమ్బిత[1]చారుపుష్పా
మన్దానిలాకులిత[2]నమ్రమృదుప్రవాళాః ।
కుర్వన్తి కామిమనసాం సహ సోత్సుకత్వం
[3]చూతాభిరామకలికాః సమవేక్ష్యమాణాః ॥ 17

శ్లో॥ [4]కాన్తాముఖద్యుతిజుషామపి చోద్గతానాం
శోభాం పరాం కురవకద్రుమమంజరీణామ్ ।
దృష్ట్వా ప్రియే! [5]సహృదయస్య భవే న్న కస్య
కన్దర్పబాణపతనవ్యథితం హి చేతః ॥ 18

శ్లో॥ ఆదీప్తవహ్నిసదృశై ర్మరుతావధూతైః
సర్వత్ర కింశుకవనైః కుసుమావనమ్రైః ।
సద్యోవసన్తసమయే[7]న సమాగ తేయం
రక్తాంశుకా నవవధూ రివ భాతి భూమిః ॥ 19

1. చారుపుష్పాః, 2. చారు, 3. చూతావిముక్తకలికాః, బాలాతిముక్తలతికాః,
4. కాంతాముఖద్యుతిమనోహర ముద్గతానాం, కాంతాననద్యుతిమురుచిరోద్గతానాం, నానాముఖద్యుతిజుషామపిచోద్గతానాం, 5. హిపథిస్య, 6. నికరైర్వ్యధితం, పతనవ్యధనం,
7. హి సమాచితేయం, సముపాగతేహి.

మదించినతుమ్మెదలచే ముద్దాడబడిన పూగుత్తులు కలవియును, పిల్లగాలిచేత బాగుగా కదల్చబడిన, వంగిన, మృదువైన చిగురాకులు కలవియును అగు అందమైన మావి పూగుత్తుల మొగ్గలు దర్శింపబడినవై కాముకులయొక్క మనస్సులను ఉత్కంఠపరచుచున్నవి. (ఇచ్చటినుండి శ్లోకములు వసంతతిలకా వృత్తమునందు కూర్చబడినవి.) 17

ఓ ప్రియురాలా! ప్రియురాలి ముఖముయొక్క కాంతిని పొందినను, ఆవిర్భవించిన కురవకమంజరులయొక్క (ఎఱ్ఱపూవుల పెద్దగోరింట) అధికశోభను చూచి, ఏ సహృదయుని మనస్సు మన్మధబాణములచే పీడింపబడదు? (అందరు ప్రేమపరవశులగుదు రని భావము.) 18

అన్నిచోట్ల ఇటునటు బాగుగా ప్రజ్వలింపజేయబడిన అగ్నివలె ఎఱ్ఱనివియును, వాయువుచే బాగుగా కంపింపజేయబడిన వియును, పూలబరువుతో వంగినవియును అగు మోదుగ వనములచేత నిండిన భూమి, ఈ వసంతకాలమునందు ఎఱ్ఱని వస్త్రమును ధరించిన క్రొత్త పెళ్ళికూతురువలె నిశ్చయముగా విరాజిల్లుచున్నది. 19

శ్లో॥ కిం కింశుకైః శుకముఖచ్ఛవిభి ర్న [1]భిన్నం
కిం కర్ణికారకుసుమై ర్న [2]కృతం నుదగ్ధమ్ ।
[3]య త్కోకిలః [4]పున రయం మధురై ర్వచోభి
ర్యూనాం మనః[5]సువదనానిహితం నిహన్తి ॥ 20

శ్లో॥ పుంస్కోకిలైః [6]కలవచోభి రుపాత్తహర్షైః
కూజద్భి రున్మదకలాని [7]వచాంసి భృంగైః ।
లజ్జాన్వితం సవినయం హృదయం క్షణేన
పర్యాకులం కులగృహేఽపి కృతం వధూనామ్ ॥ 21

శ్లో॥ ఆకంపయ న్కుసుమితాః సహకార[8]శాఖా
విస్తారయ న్పరభృతస్య వచాంసి దిక్షు।
వాయు ర్వివాతి హృదయాని హర [9]న్నరాణాం
నీహారపాతవిగమా [10]ద్విమలో వసన్తే ॥ 22

---

1. దగ్ధం, 2. కృతంమనోజ్ఞం, హతంమనోజ్ఞైః, 3. కోకిలాః, 4. పురురవైః, పున రమీ, 5. సువదనే నియతం హరన్తి, 6. ఫలరసైః సముపాత్తహర్షైః, 7, విలోచనాని, వచాంసిధీరం, 8. శాఖాః, 9. వధూనాం, 10. సుభగః.

ప్రియురాండ్రపై లగ్నమైన నవయువకుల చిత్తమును చిలుక ముక్కువంటి ఎర్రదనముగల మోదుగపూలు చీల్చుట లేదా? (చీల్చుచున్నవని భావము.) పూచిన కొండగోగుపూలు కూడ ఆ యువకుల మనస్సును కాల్చుట లేదా? (కాల్చుచునే ఉన్నవని భావము.) అట్టిచో ఇప్పుడే కోకిలయొక్క మధురగానము కూడ ఆ యువకుల మనస్సును చంపివేయుచున్నది. (పుష్పోద్గమము, కోకిలాలాపము విరహోద్దీపకములని భావము.) 20

అవ్యక్తమధురమైన మాటలు కలవియును, హర్షోత్కర్షమున నున్నవియును అగు గండుకోయిలలచేతను, అవ్యక్త మధురముగా పాటలనుపాడుచున్న మదించిన తుమ్మెదలచేతను, సిగ్గుతోను, వినయముతోను కూడిన స్త్రీలయొక్క హృదయము అత్తవారింట ఉన్నప్పుడు కూడ క్షణకాలములోనే కలవరపెట్టబడుచున్నది. (భర్త దగ్గర నున్నప్పుడు స్త్రీలకు కలత చెందునవసర ముండదు. కాని ఈ కోకిలల కూతలు, తుమ్మెదల ఝంకారము మదనోద్దీపకము లగుటవలన అత్తవారింట కూడ యువతుల మనస్సును బాధించుచున్నవని భావము.) 21

తియ్యమామిడిచెట్టుయొక్క కొమ్మలను కుదుపుచును, అన్ని దిక్కులయందు కోకిలకూతల శబ్దమును వ్యాపింపజేయుచును, మానవుల హృదయముల నపహరించుచు (ఆకర్షించుచును) వసంతకాలమునందు, మంచు పడకపోవుటవలన మనోహరమైన వాయువు ప్రసరించుచున్నది. 22

శ్లో॥ కున్దైః సవిభ్రమవధూహసితావదాతై
రుద్యోతితా న్యుపవనాని మనోహరాణి ।
చిత్తం మునే రపి హరన్తి నివృత్తరాగం
[1]ప్రాగేవ రాగమిలితాని మనాంసి [2]యూనామ్ ॥ 23

శ్లో॥ [3]ఆలమ్బిహేమరశనాః స్తనసక్తహారాః
కన్దర్పదర్పశిథిలీకృతగాత్రయష్ట్యః ।
మాసే మధౌ మధురకోకిల భృంగ[4]నాదైః
[5]నార్యో హరన్తి హృదయం ప్రసభం నరాణామ్ ॥ 24

శ్లో॥ నానామనోజ్ఞకుసుమద్రుమ[6]భూషితాన్తాన్
హృష్టాన్యపుష్టనినదాకుల[7]సానుదేశాన్ ।
శైలేయజాలపరిణద్ధశిలా[8]తలౌఘాన్
దృష్ట్వా జనః క్షితిభృతో [9]ముద మేతి సర్వః ॥ 25

---

1. ప్రాయేణరాగ చలితాని, ప్రాగేవ రాగమఖిలాని, ప్రాగేవరాగ మలినాని, 2. పుంసాం, 3. ప్రాలంబి, 4. రావైః, 5. రామాః, 6. భూషితాగ్రాన్, భూషితాంగాన్, 7. సంధిదేశాన్, 8. లతాంతాన్, గుహాన్తాన్, 9. సముపైతి సర్వాన్.

విలాసవతులయొక్క నవ్వువలె సుందరములును, తెల్లనివియు నగు మల్లెపూలతో ప్రకాశించు మల్లెతోటలు, ప్రేమస్పర్శయే లేని జితేంద్రియులైన, మునులయొక్క మనస్సులను కూడ హరించినవి అన్నచో ఇక ప్రేమచే మలినమైన యువకుల మనస్సులను అంతకు పూర్వమే హరించియుండును కదా! 23

పిరుదులపైనుండి బంగరుమొలనూలు వ్రేలాడుచున్నవారును, స్తనములపై హారములను ధరించినవారును, మదన తాపాధిక్యముచే చిక్కిన, సన్నని శరీరముకలవారును, అగు స్త్రీలు, మధుమాసమునందు (వసంత ఋతువునందు) కోకిలల మధురమైన కూతలచేతను, తుమ్మెదల యొక్క కమ్మని ఝుంకారములచేతను మానవుల హృదయమును మిక్కిలి హరించుచున్నారు. 24

వివిధములైన, సుందరములైన, విరగబూసిన పూలచెట్లతో అలంకరింపబడిన అరణ్యప్రాంతభాగములను, ఆనందముగా నున్న కోకిలల కూతలతో వ్యాకులములైన సానుదేశములను (చరియలను), శైలేయపు (శిలాజిత్తు అను) కుప్పలతో నిండి, వ్యాపించిన గండశిలల సముదాయమును, చూచి (లోకము నందలి) జనులందఱు సంతసించుచున్నారు. 25

శ్లో॥ నేత్రే [1]నిమీలయతి, రోదితి, [2]యాతి శోకం,
[3]ఘ్రాణం కరేణ విరుణద్ధి, విరౌతి చోచ్చైః।
కాన్తావియోగ పరిఖేదితచిత్తవృత్తిః
దృష్ట్వా ఽ[4]ధ్వగః కుసుమితా న్సహకారావృక్షా౯ ॥ 26

శ్లో॥ సమదమధుభరాణాం కోకిలానాం చ నాదైః
కుసుమితసహకారైః కర్ణికారైశ్చ రమ్యైః।
ఇషుభి రివ సుతీక్ష్ణై ర్మానసం మానినీనాం।
తుదతి [5]కుసుమమాసో మన్మథోద్వేజనాయ ॥ 27

1. నిమీలతి, విరోదితి, 2. యాతిమోహం, జాతమోహా౯, 3. ప్రాణా౯, 4. నరః,
5. కుసుమబాణో మన్మథోద్దీపనాయ.

పూలగుత్తులతో నిండియున్న తీయమామిడిచెట్లను చూచి, దానిని దర్శించినచో మదనతాప మెక్కువ యగునను ఉద్దేశ్యముతో ప్రియా వియోగముచే పరితపించు ఒక బాటసారి, కన్నులు మూసుకొను చున్నాడు. (దాని సమీపమున నున్నను తన ప్రేయసి లభించుట ప్రస్తుతము దుర్లభ మను ఉద్దేశ్యముతో) బిగ్గరగా ఏడ్చుచున్నాడు. (ఆ చెట్టుయొక్క పరిమళము తనను బాధించు నను నుద్దేశ్యముతో) ముక్కును చేతితో మూసుకొనుచున్నాడు. 'ఓ నా ప్రియురాలా!' అని బిగ్గరగా అరుచుచున్నాడు. 26

1. మత్తకోకిలల, మత్తభ్రమరముల మధురనాదములచేతను, 2. పూసిన తీయమామిళ్ళచేతను, 3. పూచిన కొండగోగులచేతను, వాడియైన బాణముల చేతవలె ప్రేమ నుద్దీపింపజేయుచు, రమణీయమైన ఈ వసంతకాలము మానవతుల మనస్సులను బాధించుచున్నది. (ఈ శ్లోకము మాలినీవృత్తమునందు కూర్పబడినది.) 27

(కొన్ని ప్రతులలో ఈ క్రింది ప్రక్షిప్త శ్లోకములు చేర్పబడినవి.)

# ప్రక్షిప్తశ్లోకాః

శ్లో॥ రుచిరకనకకాన్తీ న్ముంచతః పుష్పరాశీ౯
మృదుపవనవిధూతా న్పుష్పితాం శ్చూతవృక్షా౯ ।
అభిముఖ మభివీక్ష్య క్షామదేహోఽపి మార్గే
మదనశరనిదాఘైః మోహ మేతి ప్రవాసీ ॥ ప్రక్షిప్త శ్లో.1

శ్లో॥ పరభృతకలగీతైః హ్లాదిభిః సద్వచాంసి
స్మితదశనమయూఖా న్కున్దపుష్పప్రభాభిః ।
కరకిసలయకాన్తిం పల్లవై ర్విద్రుమాభై
రుపహసతి వసన్తః కామినీనా మిదానీమ్ ॥ ప్రక్షిప్త శ్లో.2

# ప్రక్షిప్తశ్లోకములు

అందమైన బంగారుకాంతికలవియును, పుష్పరాశులను రాల్చుచున్నవియును, పిల్లగాలికి కదపబడుచున్నవియును, విరబూసినవియును అగు తీయ మామిడి చెట్లను, ఎదురుగా మార్గమధ్యమున చూచిన, ప్రియురాలికి దూరముగా ప్రవాసమునం దున్నవాడై అసలే చిక్కిన శరీరముకల, బాటసారి మన్మధుని బాణపుదెబ్బలచే మూర్ఛిల్లుచున్నాడు. (ఈ ప్రక్షిప్త శ్లోకము లన్నియును కూడ మాలినీవృత్తములోనే కూర్పబడినవి.)
ప్రక్షిప్త శ్లో. 1

కామినులయొక్క మృదుమధురములైన మాటలను - కోకిలల పాటలచేతను, నవ్వినపుడు పైకి కనిపించు తెల్లని దంతముల కాంతిని - మల్లెపూల వెలుగులచేతను, పల్లవములవంటి చేతులకాంతిని పగడములవలె ఎర్రనైన చిగురాకులచేతను ఈ కాలములో వసంతుడు ఉపహసించుచున్నాడు. (వారి అవయవముల కాంతికంటె తన లక్షణములే మిన్న యని వేళాకోళము చేయుచున్నాడని భావము). ప్రక్షిప్త శ్లో. 2

శ్లో॥ కనకకమలకాన్తై రాననైః పాణ్డుగణ్డై
రుపరినిహితహారైః చన్దనార్ద్రైః స్తనాన్తైః ।
మదజనితవిలాసైః దృష్టిపాతై ర్మునీన్ద్రాన్
స్తనభరనతనార్యః కామయన్తి ప్రశాన్తాన్ ॥ ప్రక్షిప్త శ్లో.3

శ్లో॥ మధుసురభిముఖాబ్జం లోచనే లోధ్రతామ్రే
నవకురవకపూర్ణః కేశపాశోమనోజ్ఞః ।
గురుతరకుచయుగ్మం శ్రోణిబిమ్బం తథైవ
న భవతి కి మిదానీం యోషితాం మన్మథాయ?॥ ప్రక్షిప్త శ్లో.4

శ్లో॥ ఆకమ్పితాని హృదయాని మనస్వినీనాం
వాతైః ప్రఫుల్ల సహకారకృతాధివాసైః ।
సమ్బాధితం పరభృతస్య మదాకులస్య
శ్రోత్రప్రియై ర్మధుకరస్య చ గీతనాదైః ॥ ప్రక్షిప్త శ్లో.5

తమ బంగరు తామరలవలె సుందరములైన, తెల్లని చెక్కిళ్ళు గల ముఖములచేతను; పైన హారములుగల, అప్పుడే పూసిన గంధపుపూతతో తడిగాఉన్న, స్తనప్రాంతములచేతను; కామోద్రేకముచే విలాసవంతములైన చూపులచేతను, వసంతఋతువులో స్తనభారముచే వంగియున్న యువతులు జితేంద్రియులగుటవలన ప్రశాంతచిత్తులైన మునీంద్రులను కామ పరవశులను చేయుచున్నారు. ప్రక్షిప్త శ్లో. 3

మద్యపానముచే పరిమళించు వదనకమలమును, లొద్దుగ పూవువలె ఎఱ్ఱనైన కనులజంటయును, సుందరమైన క్రొత్త ఎఱ్ఱగోరింటపూలతో నిండిన కేశపాశమును, మిక్కిలి పెద్దవగు స్తనములజంటయును, అట్లే గుండ్రని పిరుదులును ఈ వసంతకాలమునందు యువతులకు మన్మథోద్రేకమును కలిగింపవా? (కలిగించి తీరునని భావము.) ప్రక్షిప్త శ్లో. 4

బాగుగా పూచిన తీయమామిడి చెట్లపైనుండి వీచు గాలులచేత మానవతుల హృదయములు కంపింపజేయబడినవి. అట్లే మత్తకోకిలములయొక్కయు, తుమ్మెదలయొక్కయు శ్రవణ మనోహరములైన గీతముల శబ్దముచేత బాధింపబడినవి.
ప్రక్షిప్త శ్లో. 5

శ్లో॥ రమ్యః ప్రదోషసమయః స్ఫుటచంద్రభాసః
పుంస్కోకిలస్య విరుతం పవనః సుగన్ధిః ।
మత్తాళియూథవిరుతం నిశి శీధుపానం
సర్వం రసాయన మిదం కుసుమాయుధస్య ॥ ప్రక్షిప్త శ్లో.6

శ్లో॥ ఛాయాం జనః సమభివాంఛతి పాదపానాం
నక్తం తథేచ్ఛతి పునః కిరణం సుధాంశోః ।
హర్మ్యం ప్రయాతి శయితుం సుఖశీతలం చ
కాన్తాం చ గాఢ ముపగూహతి శీతలత్వాత్ ॥ ప్రక్షిప్త శ్లో.7

శ్లో॥ మలయపవనవిద్ధః కోకిలే నాభిరమ్యః
సురభిమధునిషేకా ల్లబ్ధగన్ధప్రబన్ధః ।
వివిధ మధుమయూఖై ర్వేష్ట్యమానః సమన్తా
ద్భవతు తవ వసన్తః శ్రేష్ఠకాలః సుఖాయ ॥ ప్రక్షిప్త శ్లో.8

6. ఈ వసంతకాలమునందు ప్రత్యేకముగా కనిపించు స్పష్టమైన చంద్రకాంతులుకల, అందమైన ప్రదోషసమయమును, (సాయం సంధ్యా సమయము) గండుకోకిలల కూతయును, కమ్మని పరిమళభరితమైన వాయువును, మదించిన తుమ్మెదల రొదయును, రాత్రిపూట మద్యపానమును అను ఇవన్నియును మన్మధునకు బలమును ఇచ్చు రసాయనములు, ఔషధములు. (మన్మథోద్దీపకములని భావము.) ప్రక్షిప్త శ్లో. 6

ఈ కాలమునందు మానవుడు (పగటిపూట) చెట్లయొక్క నీడ కావలెనని కోరుకొనును. అట్లే రాత్రిపూట సుధాంశుని (చంద్రుని) కిరణములను కోరుకొనును. సుఖప్రదమును, చల్లనిదియును అగు మేడమీదికి నిద్రించుటకై వెళ్లును. చల్లగా ఉండుటవలన తన ప్రియురాలిని గాఢముగా కౌగిలించుకొని పరుండును.
ప్రక్షిప్త శ్లో. 7

చల్లని మలయపవనముతో వీచబడినదియును, కోకిలల కూతలతో రమ్యమైనదియును, పరిమళభరితమైన పూదేనెలు కురియుటవలన పరిమళము నందినదియును, వివిధములైన తుమ్మెదల గుంపులతో అన్నివైపుల చుట్టబడినదియును అగు ఈ వసంతమను శ్రేష్ఠకాలము మీకు సర్వసుఖముల నిచ్చుటకు సమర్ధమైన దగుగాక.

ప్రక్షిప్త శ్లో. 8

శ్లో॥ ఆమ్రీమంజులమంజరీవరశరః, సత్కింశుకం య ద్ధను,
ర్జ్యా య స్యాలికులం, కలంకరహితం ఛత్రం సితాంశుః సితమ్।
మత్తేభో మలయానిలః, పరభృతో య ద్వన్దినో, లోకజి
త్సోఽయం వో వితరీతరీతు వితను ర్భద్రం వసన్తాన్వితః॥
28

ఇతి మహాకవి శ్రీకాళిదాసవిరచితే ఋతుసంహారకావ్యే
"వసన్తవర్ణనం"నామ షష్ఠః సర్గః

-o0o-



14వ శ్లోకం

ఎవనికి శ్రేష్ఠమైన మావిపూలగుత్తియే శ్రేష్ఠమైన బాణమో, పలాశపుష్పమే ధనుస్సో, తమ్మెదల బారులే నారియో, మచ్చలేని చంద్రుడే తెల్లగొడుగో, మలయానిలమే మత్తగజమో, (ఊరేగింపునకు తగిన భద్రగజమో), కోకిలలే వందిమాగధులో వసంతుడే సహచరుడో అట్టి వసంతాన్వితుడైన లోకముల నన్నిటిని గెలువ జాలిన, వితనుడు (శరీరము లేని మన్మధుడు) మీ కెల్లరకు కల్యాణమును కలిగించు గాక! ఈ శ్లోకము శార్దూల విక్రీడితవృత్తమునందు కూర్పబడినది. 28

ఇది మహాకవి శ్రీకాళిదాసు రచించిన ఋతుసంహారకావ్యము
నందు "వసంతవర్ణనము" అను పేరుగల ఆరవసర్గమునకు
"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"
బిరుదాంచితుడైన బ్రహ్మశ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి
సుబ్రహ్మణ్యశర్మ వెలయించిన ఆంధ్రానువాదము.

-o0o



15 నుండి 20 శ్లోకములు

# అకారాదిశ్లోకానుక్రమణిక


| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| అ | | |
| అగురు సురభి ధూపామోదితం | శిశిరం 12 | 39 |
| అన్యా ప్రకామసురతశ్రమ | హేమంత 14 | 34 |
| అన్యా ప్రియేణ పరిభుక్తం | హేమంత 16 | 34 |
| అన్యా శ్చిరం సురతకేళి | హేమంత 17 | 34 |
| అపగతమదరాగా యోషిత్ | శిశిర 11 | 39 |
| అసహ్యా వాతోద్ధత | గ్రీష్మ-10 | 5 |
| అసితనయనలక్ష్మీం లక్షయిత్వా | శరత్ 24 | 28 |
| అంగాని నిద్రాలస | వసంత-11 | 45 |
| ఆ | | |
| ఆకంపయ న్ఫలభరానత | శరత్ 10 | 24 |
| ఆకంపయ న్కుసుమితా | వసంత 22 | 48 |
| ఆకంపితాని హృదయాని | వసంత ప్రక్షిప్తం-5 | 52 |
| ఆదీప్తవహ్ని సదృశైః | వసంత 19 | 47 |
| ఆమ్రీమంజులమంజరీ | వసంత 28 | 54 |
| ఆమూలతో విద్రుమరాగ | వసంత 16 | 46 |
| ఆలంబి హేమరశనాః | వసంత 24 | 49 |
| ఉ | | |
| ఉచ్ఛ్వాసయన్త్యః | వసంత 8 | 44 |
| కదంబ సర్జార్జున | ప్రావృట్ 17 | 16 |
| కనకకమలకాంతైః | వసంత ప్రక్షిప్త 3 | 52 |
| కనకకమలకాంతైః సద్యఏవా | శిశిర-13 | 40 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| కమలవనచితాంబుః | గ్రీష్మ 28 | 10 |
| కర్ణేషు యోగ్యం | వసంత-5 | 43 |
| కహ్లార పద్మకుముదాని | శరత్-15 | 25 |
| కాచి ద్విభూషయతి | హేమంత-13 | 33 |
| కారండవాననవిఘట్టిత | శరత్-8 | 23 |
| కాలాగురుప్రచుర | ప్రావృట్-21 | 17 |
| కాశాంశుకావికచ | శరత్ 1 | 20 |
| కాశై ర్మహీ శిశిరదీధితినా | శరత్-2 | 21 |
| కాంచీగుణైః కాంచన | హేమంత-4 | 31 |
| కాంతాముఖద్యుతిషామ్ | వసంత-18 | 47 |
| కిం కిం శుకైః శుకముఖ | వసంత-20 | 48 |
| కువలయదలనీలైః | ప్రావృట్-22 | 17 |
| కుసుంభరాగారుణితైః | వసంత 4 | 43 |
| కుందైః సవిభ్రమవధూ | వసంత-23 | 49 |
| కృతాపారాధా న్బహుశో౽పి | శిశిర-6 | 37 |
| కేశాన్నితాంతఘననీల | శరత్-19 | 26 |
| **గ** | | |
| గజగవయ మృగేంద్రా | గ్రీష్మ-27 | 10 |
| గాత్రాని కాలీయక | హేమంత-5 | 31 |
| గురూణి వాసాంసి విహాయ | వసంత 13 | 46 |
| గృహీత తాంబూల విలేపన | శిశిర-5 | 37 |
| **చ** | | |
| చంచన్మనోజ్ఞ శఫరీ | శరత్ 3 | 21 |
| ఛాయాం జనః సమభివాంఛతి | వసంతప్రక్షిప్త 7 | 53 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| **జ** | | |
| జలధర వినతానాం | ప్రావృట్ 27 | 19 |
| **త** | | |
| తటిల్లతా శక్రధనుః | ప్రావృట్-19 | 16 |
| తనూని పాండూని | వసంత-9 | 45 |
| తామ్రప్రవాలస్తబకా | వసంత-15 | 46 |
| తారాగణప్రవరభూషణ | శరత్ 7 | 23 |
| తుషారసంఘాతనిపాత | శిశిర 4 | 37 |
| తృణోత్కరై రుద్గత | ప్రావృట్-8 | 13 |
| తృషాకులై శ్చాతక | ప్రావృట్ 3 | 12 |
| తృషా మహత్యా | గ్రీష్మ-14 | 6 |
| **ద** | | |
| దధతి వరకుచాగ్రైః | ప్రావృట్-25 | 18 |
| దంతచ్ఛదైః సవ్రణ | హేమంత 12 | 33 |
| దివసకరమయూఖై ర్బోధ్యమానం | శరత్ 23 | 28 |
| ద్రుమాః స పుష్పాం | వసంత 2 | 42 |
| ధ్వనతి పవనవృద్ధః | గ్రీష్మ 25 | 9 |
| **న** | | |
| నఖపదచితభాగా న్వీక్షమాణా | శిశిర 15 | 40 |
| నవజలకణ సంగాత్ | ప్రావృట్ 26 | 19 |
| నవప్రవాళోద్గమ సస్య | హేమంత-1 | 30 |
| నష్టం ధను ర్బలభిదో | శరత్-12 | 24 |
| నానామనోజ్ఞకుసుమద్రుమ | వసంత-25 | 49 |

| శ్లోకము | సర్గః-శ్లోకః | పుట |
|---|---|---|
| నితాంత నీలోత్పల | ప్రావృట్-2 | 11 |
| నితంబబింబైః | గ్రీష్మ-4 | 3 |
| నితాంత లాక్షారస | గ్రీష్మ-5 | 3 |
| నిపాతయన్త్యః పరితః | ప్రావృట్-7 | 13 |
| నిరుద్ధవాతాయన మందిర | శిశిర-2 | 36 |
| నిర్మాల్యదామ పరిముక్త | హేమంత-15 | 34 |
| నిశాః శశాంకక్షత | గ్రీష్మ-2 | 2 |
| నృత్యప్రయోగ రహితాన్ | శరత్ 13 | 25 |
| నేత్రే నిమీలయతి | వసంత 26 | 50 |
| నేత్రేషు లోలః | వసంత 10 | 45 |
| నేత్రోత్సవో హృదయహారి | శరత్-9 | 23 |
| **ప** | | |
| పటుదవదాహో త్ప్లుష్ట | గ్రీష్మ-22 | 8 |
| పయోధరాశ్చందన | గ్రీష్మ-6 | 3 |
| పయోధరైః కుంకుమరాగ | శిశిర-9 | 38 |
| పయోధరైర్భీమగభీర | ప్రావృట్-11 | 14 |
| పరభృత కలగీతైః | వసంత ప్రక్షిప్త-2 | 51 |
| పాకంవ్రజన్తీ హిమ | హేమంత-10 | 33 |
| ప్రియంగు కాలీయక | వసంత-12 | 45 |
| పీనస్తనోరుస్థలభాగ | హేమంత-7 | 32 |
| పుష్పాసవామోది సుగంధ | హేమంత-11 | 33 |
| పుంస్కోకిలైః కలవచోభిః | వసంత 21 | 48 |
| పుంస్కోకిల శ్చూతరస | వసంత 14 | 46 |
| పృథజఘనభరార్తాః కించిత్ | శిశిర-14 | 40 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| ప్రకామ కామ్మై ర్యువభిః | శిశిర 7 | 38 |
| ప్రచండ సూర్యః | గ్రీష్మ 1 | 1 |
| ప్రచురుగుడ వికారః స్వాదు | శిశిర-16 | 41 |
| ప్రఫుల్ల చూతాంకుర | వసంత-1 | 42 |
| ప్రఫుల్లనీలోత్పల | హేమంత 9 | 32 |
| ప్రభిన్న వైదూర్య నిభైః | ప్రావృట్ 5 | 12 |
| ప్రభూత శాలి ప్రసవైః | హేమంత 8 | 32 |
| ప్రరూఢ శాలీక్షుచయై | శిశిర-1 | 36 |
| **బ** | | |
| బలాహకా శ్చాశనిశబ్ద | ప్రావృట్ 4 | 12 |
| బహుగుణ రమణీయః | ప్రావృట్ 28 | 19 |
| బహుగుణ రమణీయో యోషితాం | హేమంత 18 | 35 |
| బహుతర ఇవ జాతః | గ్రీష్మ-26 | 9 |
| భిన్నాంజనప్రచయకాన్తి | శరత్-5 | 22 |
| **మ** | | |
| మత్తద్విరేఫ పరిచుంబిత | వసంత 17 | 47 |
| మధు సురభిముఖాబ్జం | వసంత ప్రక్షిప్త 4 | 52 |
| మనోజ్ఞకూర్పాసకపీడిత | శిశిర-8 | 38 |
| మనోహరైః కుంకుమరాగ | హేమంత 2 | 30 |
| మలయపవన విద్ధః | వసంత ప్రక్షిప్త 8 | 53 |
| మందానిలాకులిత | శరత్ 6 | 22 |
| మాలాః కదంబనవ | ప్రావృట్ 20 | 17 |
| ముదిత ఇవ కదంబైః | ప్రావృట్ 23 | 18 |
| మృగాః ప్రచణ్డాతప | గ్రీష్మ 11 | 5 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| **ర** | | |
| రతిశ్రమక్షామవిపాండు | హేమంత-6 | 31 |
| రమ్యః ప్రదోషసమయః | వసంత ప్రక్షిప్త 6 | 53 |
| రవి ప్రభోద్భిన్న | గ్రీష్మ 20 | 7 |
| రవే ర్మయూఖైః | గ్రీష్మ 13 | 6 |
| రుచిరకనకకాన్తీన్ | వసంతప్రక్షిప్త-1 | 51 |
| **వ** | | |
| వనద్విపానాం నవనీరద | ప్రావృట్ 15 | 15 |
| వాపీజలానాం | వసంత 3 | 43 |
| వికచకమలవక్త్రా | శరత్-26 | 29 |
| వికచనవకుసుంభ | గ్రీష్మ-24 | 9 |
| విపత్రపుష్పాం నలినీం | ప్రావృట్ 14 | 15 |
| విపాండురం కీటరజః | ప్రావృట్ 13 | 15 |
| విలోచనేందీవరవారి | ప్రావృట్-12 | 14 |
| విలోలనేత్రోత్పల | ప్రావృట్ 9 | 14 |
| వివస్వతా తీక్ష్ణతరాంశు | గ్రీష్మ-18 | 7 |
| విశుష్కకంఠాహృత | గ్రీష్మ-15 | 6 |
| వ్యోమ క్వచి ద్రజత | శరత్-4 | 22 |
| **శ** | | |
| శరది కుమదసంగాత్ | శరత్-22 | 27 |
| శిరసి వకులమాలాం | ప్రావృట్ 24 | 18 |
| శిరోరుహైః శ్రోణితట | ప్రావృట్ 18 | 16 |
| శేఫాలికాకుసుమగంధ | శరత్-14 | 25 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| శ్వసితివిహగవర్గః | గ్రీష్మ-23 | 8 |
| శ్యామాలతాః కుసుమభర | శరత్-18 | 26 |
| **స** | | |
| స చందనం చంద్రరీచి | శిశిర 3 | 37 |
| సచందనాంబువ్యజన | గ్రీష్మ 8 | 4 |
| సదా మనోజ్ఞం | ప్రావృట్ 6 | 13 |
| సపత్రలేఖేషు | వసంత 7 | 44 |
| సఫేనలాలావృతవక్త్ర | గ్రీష్మ 21 | 8 |
| సభద్రముస్తం | గ్రీష్మ-17 | 7 |
| సమదమధుభరాణాం | వసంత-27 | 50 |
| సముద్గతస్వేద | గ్రీష్మ 7 | 4 |
| సముద్ధృతాశేషమృణాల | గ్రీష్మ 19 | 7 |
| సవిభ్రమైః సస్మిత | గ్రీష్మ 12 | 5 |
| సశీకరాంభోధర | ప్రావృట్ 1 | 11 |
| సితేషు హర్మ్యేషు | గ్రీష్మ-9 | 4 |
| సితోత్పలాభాంబుద | ప్రావృట్-16 | 15 |
| సుగంధనిఃశ్వాసవికంపిత | శిశిర-10 | 39 |
| సుతీక్ష్ణ ముచ్చై ర్ధ్వనతాం | ప్రావృట్ 10 | 14 |
| సువాసితం హర్మ్యతలం | గ్రీష్మ 3 | 2 |
| సోన్మాద హంసమిధునైః | శరత్ 11 | 24 |
| సంపన్నశాలినిచయావృత | శరత్-16 | 26 |
| స్తనేషు హారాః | వసంత-6 | 44 |
| స్త్రీణాం విహాయ వదనేషు | శరత్-25 | 28 |
| స్ఫుట కుముద చితానాం | శరత్-21 | 27 |

| శ్లోకము | సర్గః శ్లోకః | పుట |
|---|---|---|
| **హ** | | |
| హారైః సచందన రసైః | శరత్ 20 | 27 |
| హంసైర్జితా సలలితా గతిః | శరత్-17 | 26 |
| హుతాగ్ని కల్పైః | గ్రీష్మ 16 | 6 |


o0o-



A C No. 4036
500 044.

# రచయితను గూర్చి...

పేరు : **గోళ్ళమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్య శర్మ**, ఎం.ఏ.

స్వస్థలము : నూజివీడు, కృష్ణాజిల్లా

పుట్టిన తేది : 5-2-1940, ప్రమాది సం॥ పుష్య బహుళ ద్వాదశి

విద్యాభ్యాసం : ఎం.ఏ. సంస్కృతము, ఉస్మానియా విశ్వవిద్యాలయము

తల్లిదండ్రులు : శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీమతి సులోచనమ్మ దంపతులు
తండ్రిగారు ఆశ్రమస్వీకారానంతరం శ్రీశ్రీశ్రీ ప.ప
ఈశ్వరానంద భారతీస్వామి వారైనారు.

వృత్తి : వైస్ ప్రిన్సిపాల్, రీడరు మరియు సంస్కృతశాఖాధ్యక్షుడు
(రిటైర్డ్), మిసెస్ ఏ.వి.యన్. కళాశాల, విశాఖపట్టణము

బిరుదులు . "ఉపన్యాసకేసరి, ప్రవచనప్రభాకర, భాగవతరత్న"

## ప్రవృత్తి :

1. వివిధదేవాలయములు, ఆశ్రమములు, సంస్థలలో ఆధ్యాత్మికకార్యక్రమములలో పాల్గొనిప్రసంగించుట

2. రామాయణ, భాగవత, గీతా, దేవీభాగవత, శివపురాణములను వర్ణ చిత్రముల రూపమున ప్రదర్శించి, అందలి ఆధ్యాత్మిక విలువలను వివరించుట.

3. వివిధ ఆధ్యాత్మిక, సాహిత్య పత్రికలయందు వ్యాసములను రచించుట.

4. రేడియోలో సాహిత్య, ఆధ్యాత్మిక ప్రసంగములను చేయుట. ప్రసిద్ధ దేవాలయములయందు కళ్యాణోత్సవవ్యాఖ్యాతగా వ్యవహరించుట.

# అభిప్రాయాలు...

బ్రహ్మశ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్య శర్మగారు విద్వాంసులు. వారికి ప్రతిభ, వ్యుత్పత్తి, సహృదయత కలిగియుండుటచే కాళిదాస కృతులను అన్యూనానతిరిక్తంగా అనువదించడం సాధ్యమైనది కాని కొన్ని విషయాలు మరొక భాషలో ఇమడవు. శ్లోక చతుష్టయంలో సామాన్య ప్రతిపత్తిపూర్వకం అనుమాటకు అన్ని అర్థాలతోటి అనువాదం చేయడం సాధ్యం కాదు. అయినా వారు రచనాకౌశల్యంచేత అనువాదం చక్కగా సాగింది. కాళిదాస కృతులన్నింటినీ వారీవిధంగానే అనువదించి లోకానికందించే ప్రయత్నం అవ్యాహతంగా సాగేలా శ్రీసీతారామచంద్రప్రభువు అనుగ్రహించుగాక!

'ప్రవచన శిరోమణి' ఉ వే.ప్ర **శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్య**, ఎం.ఏ
విశ్రాంత సంస్కృతోపన్యాసకులు, షీలానగర్, విశాఖపట్టణం 12

మిత్రప్రోత్సాహంతో కాళిదాస కావ్యద్వయానికి శ్రీ జి.వి.ఎస్. సుబ్రహ్మణ్య శర్మగారు తెలుగు అనువాదాన్ని సంతరించి కృతకృత్యులయినారు. మహాన్మోదః భాష సరళ గ్రాంధికం అయినా మధురంగాను, సుబోధంగాను ఉంది. పదగుంభనం బాగా అమరింది. సర్వమున్ను మూలవిధేయంగానే సాగింది. దీన్ని నేను పుష్కలంగానే అనుభవించి ఆనందించేను. ఈ కృతి "వీరి కృతులన్నింటికిన్నీ మూర్ధాలంకృతియే అగుగాక! ఇతోధికంగా కృతులను కూర్చుటకు భగవానుడు వీరికి శక్తియుక్తులను ప్రసాదించుగాక" అని మంగళా శాసనమును అందిస్తున్నాను.

ఆచార్య **అప్పల్ల సోమేశ్వర శర్మ**, ఎం.ఏ., పి.ఓ.ఎల్.,
సీతమ్మధార, విశాఖపట్టణం 13.

తెలుగులో అభిజ్ఞానశాకుంతలమ్ నాటకానికి ఇంతవరకు ఎన్నో అనువాదాలు వచ్చి ఒక్కొక్కటి ఒక్కొక్క విధంగా మూలనాటక సౌందర్యాన్ని చెడగొట్టాయి. ఇప్పుడు శ్రీ జి.వి.ఎస్. సుబ్రహ్మణ్య శర్మగారు తెలుగువచనంలోనికి అనువదించారు. ఈ గ్రంధానికున్న ప్రసిద్ధ సంస్కృత వ్యాఖ్యలపట్ల శ్రీ శర్మగారికి గల గౌరవం వారి తెలుగుసేతలో స్పష్టంగా కనిపిస్తుంది. వీరి అనువాద సారళ్యం ఎలా ఉందంటే తెలుగు అనువాదాన్ని శ్రద్ధగా చదివి, రెండవ సారి మూలాన్ని చదివితే దానంతటదే బోధపడుతుంది. బహుబాషలలో బహువిధాలుగా అనువదింపబడినప్పటికి వ్యాసుని హృదయం ఆవిష్కరింపబడలేదని బాధపడిన రాజరాజు నన్నయచేత భారతాన్ని సమీచీనంగా తెలుగులోనికి వ్రాయించినట్లు బ్రహ్మశ్రీ రాళ్ళభండి చంద్రశేఖర శాస్త్రి దంపతులు శ్రీ శర్మగారిచేత కాళిదాస కృతులను తెలుగులో వ్రాయించి ఒక గొప్ప యజ్ఞఫలం పొందారు. మేఘసందేశానువాదం ద్వారా తెలుగుభాషలోని మాధుర్యాన్ని ప్రవహింపజేసిన శ్రీ శర్మగారు అభినందనీయులు.

**డా॥ కాజ లక్ష్మీనరసింహారావు**,ఎం ఏ , పి హెచ్ డి., రీడర్,
తెలుగు సంస్కృతశాఖాధిపతి, నోబుల్ కాలేజీ మచిలీపట్నం.









## శ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ గారి ఇతర రచనలు :

1. శ్రీ సాయిరామమ్
2. శ్రీరామ శ్రీకృష్ణ - చారిత్రమంజరి
3. షడ్విధపూజావిధానము
4. శ్రీసరస్వతీరహస్యోపనిషత్తు
5. గాయత్రీవైభవము
6. గాయత్రి - 24 స్వరూపములు
7. A Notes on Shaddarshanas
8. శ్రీసత్యసాయిత్రికాలస్మరణ స్తోత్రము
9. శ్రీసత్యసాయిఅష్టోత్తరశత, సహస్రనామ స్తోత్రమ్
10. అభిజ్ఞానశాకుంతలము, మేఘసందేశము, విక్రమోర్వశీయమ్, మాళవికాగ్నిమిత్రమ్ ఆంధ్రవచనానువాదము

ముద్రణలో ఉన్నవి :

1. శ్రీదత్తభాగవతము
2. శ్రీ తులసీసర్వస్వము, 3. పురీ దర్శనము